రతుల్ మున్‌తహా 6వ ఆకాశంలో ఉంది. భూమి నుండి పైకి వెళ్ళే ప్రతి వస్తువు సిద్‌రతుల్ మున్‌తహా వద్దకు చేరుతుంది. అదేవిధంగా పైనుండి భూమిపై దిగే ప్రతి వస్తువు కూడా సిద్‌రతుల్ మున్‌తహా వద్దకే చేరుతుంది. ఇక్కడ దాన్ని ఆపివేయడం జరుగుతుంది. ఆ తరువాత ఇబ్నె మస్‌ఊద్ "ఇజ్ *'య'గస్సిద్‌రత మా య'గ్‌షా'* (అన్-నజ్మ్, **53:16**) అనే ఆయతు పఠించారు. ఇంకా *సిద్‌రతుల్ మున్ తహా*ను కప్పివేసింది బంగారు నగలు. ఇంకా మే'రాజ్ రాత్రి ప్రవక్త (స)కు 3 వస్తువులు ఇవ్వబడ్డాయి. 1. 5 పూటల నమా'జులు. 2. సూరహ్ బఖరహ్‌లోని చివరి ఆయతులు. 3. అల్లాహ్‌కు సాటి కల్పించని, మహా పాపాలకు పాల్పడిన వ్యక్తిని క్షమాపణ. (ముస్లిమ్)

٥٨٦٦- [٥] (صحيح) (١٦٤٠/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَقَدْ رَأَيْتُنِيْ فِي الْحِجْرِ وَقُرَيْشٌ تَسْأَلُنِيْ عَنْ مَسْرَايَ فَسَأَلَتْنِيْ عَنْ أَشْيَاءَ مِنْ بَيْتِ الْمُقْدِسِ لَمْ أُثْبِتْهَا فَكُرِبْتُ كَرَبًا مَا كُرِبْتُ مِثْلَهُ فَرَفَعَهُ اللهُ لِيْ أَنْظُرُ إِلَيْهِ مَا يَسْأَلُوْنِيْ عَنْ شَيْءٍ إِلَّا أَنْبَأْتُهُمْ وَقَدْ رَأَيْتُنِيْ فِي جَمَاعَةٍ مِنَ الْأَنْبِيَاءِ فَإِذَا مُوْسَى قَائِمٌ يُصَلِّيْ. فَإِذَا رَجُلٌ ضَرْبٌ جَعْدٌ كَأَنَّهُ أزد شَنُوْءَةَ وَإِذَا عِيْسَى قَائِمٌ يُصَلِّيْ أَقْرَبُ النَّاسِ بِهِ شَبَهًا عُرْوَةُ بْنُ مَسْعُوْدٍ الثَّقَفِيُّ فَإِذَا إِبْرَاهِيْمُ قَائِمٌ يُصَلِّيْ أَشْبَهُ النَّاسِ بِهِ صَاحِبُكُمْ - يَعْنِيْ نَفْسَهُ - فَحَانَتِ الصَّلَاةُ فَأَمَمْتُهُمْ فَلَمَّا فَرَغْتُ مِنَ الصَّلَاةِ قَالَ لِي قَائِلٌ: يَا مُحَمَّدُ هَذَا مَالِكٌ خَازِنُ النَّارِ فَسَلِّمْ عَلَيْهِ فَالْتَفَت إِلَيْهِ فَبَدَأَنِيْ بِالسَّلَامِ". رواه مسلم .

5866. (5) [3/1640-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నన్ను నేను 'హ'తీమ్‌లో నిలబడి ఉండగా చూసాను. ఖురైషులు నన్ను మే'రాజ్ గురించి అడుగుతున్నారు. వారు నన్ను బైతుల్ ముఖద్దస్‌లోని వస్తువుల గురించి, చిహ్నాల గురించి అడగటం ప్రారంభించారు. కాని అవి నాకు గుర్తు లేవు. దాని వల్ల నేను చాలా ఆందోళనకు గురయ్యాను. ఎంతఆందోళనకు గురయ్యా నంటే అంతకు ముందు నేనెప్పుడూ ఆందోళనకు గురికాలేదు. అయితే అల్లాహ్(త) *బైతుల్ ముఖద్దస్*ను నా కళ్ళ ముందుకు తెచ్చాడు. దాన్ని నేను చూస్తు న్నాను. వాళ్ళు అడుగుతున్న ప్రశ్నలకు చూచి సమాధానం ఇస్తున్నాను. ఇంకా నేను మే'రాజ్‌లో ప్రవక్తలను చూచాను. నేను మూసా (అ)ను చూచాను. అతను నిలబడి నమా'జు చదువుతున్నారు. మూసా (అ) సాధారణమైన పొడుగు కలిగి ఉన్నారు. షనూఅ' హ్ వర్గానికి చెందిన వారులా ఉన్నారు. నేను 'ఈసా (అ) ను కూడా చూచాను. ఆయన నిలబడి నమా'జు చదువుతున్నారు. అతను అచ్చం 'ఉర్‌వ బిన్ మస్ 'ఊద్ స'ఖఫీలా ఉన్నారు. ఇంకా నేను ఇబ్రాహీమ్ (అ)ను చూచాను. అతను నిలబడి నమా'జు చదువు తున్నారు. అందరికంటే అతనిలా ఉన్నవాడు మీ స్నేహితుడు అంటే నేను. ఆ తరువాత నమా'జు సమయం అయితే, నేను వారందరికి ఇమాము నయ్యాను. నమా'జు ముగిసిన తరువాత, "ఓ ము'హ మ్మద్! ఇతడు నరకఅధికారి, ఇతనికిసలామ్ చేయండి" అనే దైవవాణి వినిపించింది. నేను అతని వైపు చూచాను. అతడు ముందు సలామ్ చేసాడు. (ముస్లిమ్)

وَهَذَا الْبَابُ خَالٍ عَنِ الْفَصْلِ الثَّانِيْ

ఇందులో రెండవ విభాగం లేదు.

اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

٥٨٦٧ - [٦] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤١/٣)

عَنْ جَابِرٍ أَنَّهُ سَمِعَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "لَمَّا كَذَّبَنِيْ قُرَيْشٌ قُمْتُ فِي الْحِجْرِ فَجَلَّى اللهُ لِيْ بَيْتَ الْمَقْدِسِ فَطَفِقْتُ أُخْبِرُهُمْ عَنْ آيَاتِهِ وَأَنَا أَنْظُرُ إِلَيْهِ". مُتَّفَقٌ عَلَيْهِ.

5867. (6) [3/1641-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా అతను విన్నారు, "ఖురైషులు మే'రాజ్ గురించి నన్ను వ్యతిరేకిస్తున్నప్పుడు, నేను 'హతీమ్ లో నిలబడి ఉన్నాను. అల్లాహ్(త) *బైతుల్ ముఖద్దస్*ను నా ముందుకు తెప్పించాడు. అప్పుడు నేను దాని వైపు చూస్తూ దాని చిహ్నాలను గురించి ప్రజలకు చెబుతూ పోయాను." (బు'ఖారీ, ముస్లిమ్)

=====

٧ - بَابٌ فِي ا لْمُعْجِزَاتِ

7. ప్రవక్త (స) మహిమలు

اَلْفَصْلُ الْأَوَّلُ మొదటి విభాగం

٥٨٦٨ - [١] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٢/٣)

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ أَنَّ أَبَا بَكْرٍ الصِّدِّيْقِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَظَرْتُ إِلَى أَقْدَامِ الْمُشْرِكِيْنَ عَلَى رُؤُوْسِنَا وَنَحْنُ فِي الْغَارِ فَقُلْتُ يَا رَسُوْلَ اللهِ لَوْ أَنَّ أَحَدَهُمْ نَظَرَ إِلى قَدَمِهِ أَبْصَرَنَا فَقَالَ: "يَا أَبَا بَكْرٍ مَا ظَنُّكَ بِاثْنَيْنِ اللهُ ثَالِثُهُمَا". مُتَّفَقٌ عَلَيْهِ.

5868. (1) [3/1642-ఏకీభవితం]

అనస్ బిన్ మాలిక్ (ర) కథనం: అబూ బకర్ (ర) ఇలా తెలిపారు, "మేము గుహలో దాక్కొని ఉన్నప్పుడు, అవిశ్వాసుల కళ్ళు మాపై ఉన్నట్టు ఉన్నాయి. అప్పుడు నేను ప్రవక్త (స)తో, 'ఓ ప్రవక్తా! వీరిలో ఎవరైనా తమ కాళ్ళవైపు చూస్తే, మనల్ని చూసినట్టే' అని అన్నాను. అది విని ప్రవక్త (స), 'ఓ అబూ బకర్! మూడవ వాడు అల్లాహ్(త) అయిన ఆ ఇద్దరి గురించి నీ అభిప్రాయం ఏమిటి?' అని అన్నారు? (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٦٩ - [٢] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٢/٣)

وَعَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ عَنْ أَبِيْهِ أَنَّهُ قَالَ لِأَبِيْ بَكْرٍ: يَا أَبَا بَكْرٍ حَدِّثْنِيْ كَيْفَ صَنَعْتُمَا حِيْنَ سَرَيْتَ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: أَسْرَيْنَا لَيْلَتَنَا وَمِنَ الْغَدِ حَتّٰى قَامَ قَائِمُ الظَّهِيْرَةِ وَخَلَا الطَّرِيْقُ لَا يَمُرُّ فِيْهِ أَحَدٌ فَرُفِعَتْ لَنَا صَخْرَةٌ طَوِيْلَةٌ لَهَا ظِلٌّ لَمْ يَأْتِ عَلَيْهَا الشَّمْسُ فَنَزَلْنَا عِنْدَهَا وَسَوَّيْتُ لِلنَّبِيِّ صلى الله عليه وسلم مَكَانًا بِيَدَيَّ يَنَامُ عَلَيْهِ وَبَسَطْتُ عَلَيْهِ فَرْوَةً وَقُلْتُ نَمْ يَا رَسُوْلَ اللهِ وَأَنَا أَنْفُضُ مَا حَوْلَكَ فَنَامَ وَخَرَجْتُ أَنْفُضُ مَا حَوْلَهُ فَإِذَا أَنَا بِرَاعٍ مُقْبِلٍ قُلْتُ: أَفِيْ غَنَمِكَ لَبَنٌ؟ قَالَ: نَعَمْ. قُلْتُ: أَفَتَحْلِبُ؟ قَالَ: نَعَمْ. فَأَخَذَ شَاةً فَحَلَبَ فِيْ قَعْبٍ كُثْبَةً مِنْ لَبَنٍ وَمَعِيَ إِدَاوَةٌ حَمَلْتُهَا لِلنَّبِيِّ صلى الله عليه وسلم يَرْتَوِيْ فِيْهَا يَشْرَبُ وَيَتَوَضَّأُ فَأَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم فَكَرِهْتُ أَنْ أُوْقِظَهُ فَوَافَقْتُهُ حَتّٰى اسْتَيْقَظَ فَصَبَبْتُ مِنَ الْمَاءِ عَلَى اللَّبَنِ حَتّٰى بَرَدَ أَسْفَلُهُ فَقُلْتُ: اِشْرَبْ يَا رَسُوْلَ اللهِ فَشَرِبَ حَتّٰى رَضِيْتُ ثُمَّ قَالَ: "أَلَمْ يَأْنِ الرَّحِيْلِ؟" قُلْتُ: بَلٰى قَالَ: فَارْتَحَلْنَا بَعْدَ مَا مَالَتِ الشَّمْسُ وَاتَّبَعَنَا سُرَاقَةُ بْنُ مَالِكٍ فَقُلْتُ: أَتَيْنَا يَا رَسُوْلَ اللهِ فَقَالَ: "لَا تَحْزَنْ إِنَّ اللهَ مَعَنَا". فَدَعَا عَلَيْهِ النَّبِيّ صلى الله عليه وسلم فَارْتَطَمَتْ بِهِ فَرَسُهُ إِلٰى بَطْنِهَا فِيْ جَلَدٍ مِنَ الْأَرْضِ فَقَالَ: إِنِّيْ أَرَاكُمَا دَعَوْتُمَا عَلَيَّ فَادْعُوْا لِيْ فَاللهِ لَكُمَا أَنْ أَرُدَّ عَنْكُمَا الطَّلَبَ فَدَعَا لَهُ النَّبِيُّ صلى الله عليه وسلم فَنَجَا فَجَعَلَ لَا يَلْقٰى أَحَدًا إِلَّا قَالَ: كَفَيْتُمْ مَا هٰهُنَا فَلَا يَلْقٰى أَحَدًا إِلَّا رَدَّهُ. مُتَّفَقٌ عَلَيْهِ.

5869. (2) [3/1642-ఏకీభవితం]

బరా' బిన్ 'ఆజిబ్ తన తండ్రిద్వారా కథనం: అతడు (ర) అబూ బకర్ (ర)తో ఇలా అన్నారు, 'ఓ అబూ బకర్! ఆ రోజు మీరు ప్రవక్త (స) వెంట మక్కహ్ నుండి మదీనహ్ బయలు దేరారు కదా! అప్పుడు ఏం జరిగింది?' అని అన్నారు. దానికి అబూ బకర్ (ర) మేము రాత్రంతా నడిచాము. ఇంకా మరు సటి రోజు మధ్యాహ్నం వరకు ప్రయాణంలో గడిచింది. మిట్ట మధ్యాహ్నం కాగానే మాకు ఒక బండరాయి కనబడింది. దాని క్రింద నీడ ఉంది. అనంతరం మేము బండరాయి క్రింద దిగాము. ఇంకా నేను అక్కడ ప్రవక్త (స) విశ్రాంతి తీసు కుంటారని కొంత స్థలాన్ని సరిచేసాను, అక్కడ నేను చర్మం పరిచాను. ఆ తరువాత, 'ఓ ప్రవక్తా! విశ్రాంతి తీసుకోండి, నేను కాపలాకాస్తాను,' అని అన్నాను. ప్రవక్త (స) నిద్ర పోయారు. నేనక్కడి నుండి కాపలా కాయడానికి లేచాను. అకస్మాత్తుగా నేను ఒక పశువుల కాపరిని చూచాను. అతడు ఇటుగా వస్తున్నాడు, నేనతనితో, 'నీ మేకల్లో పాలున్నాయా?' అని అడిగాను. దానికి ఆ వ్యక్తి, 'అవును,' అని అన్నాడు. నేనతనితో, 'పాలు పితుకుతావా?' అని అడిగాను. అతడు, 'అవును' అని అన్నాడు. అనంతరం ఆ వ్యక్తి తన మేకను పట్టి చెక్క పాత్రలో కొన్ని పాలు పితికాడు. నా దగ్గర ఒక చిన్న సంచి ఉండేది. నేను ప్రవక్త (స) కోసం అందులో నీళ్ళు ఉంచాను. ప్రవక్త (స) ఆ నీటిని త్రాగేవారు, వు'దూ చేసే వారు. నేను వచ్చి చూస్తే ప్రవక్త (స) నిద్రపోతున్నారు. నేను లేపటం మంచిదికాదని భావించి, నేను కూడా నిద్ర పోయాను. చివరికి ప్రవక్త (స) తానంతట తాను మేల్కొన్నారు. ఆ తరువాత నేను పాలలో కొన్ని నీళ్ళు కలిపి చల్లారగా, 'ప్రవక్తా! సేవించండి,' అని అన్నాను. ప్రవక్త (స) ఆ పాలను త్రాగారు. నేను చాలా సంతోషించాను. ఆ తరువాత ప్రవక్త (స), 'బయలుదేరే సమయం రాలేదా,' అని అడిగారు. నేను, 'అవును వచ్చింది,' అన్నాను. సూర్యుడు వాలగానే మేము అక్కడి నుండి బయలుదేరాము. వెనుక నుండి సురాఖహ్ బిన్ మాలిక్ వచ్చాడు. నేను ప్రవక్త (స)తో, 'ప్రవక్తా! శత్రువు వచ్చి ఉన్నాడు,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'ఏమాత్రం విచారించకు, అల్లాహ్(త) మనవెంట ఉన్నాడు. ఆ తరువాత ప్రవక్త (స) సురాఖహ్‌ను శపించారు. సురాఖహ్ గుర్రం అకస్మాత్తుగా భూమిలో దిగబడిపోయింది. సురాఖహ్, 'మీరిద్దరూ నా గురించి శపించి ఉంటారు, మీరు నా గురించి దు'ఆ చేయండి, నేను అవిశ్వాసులను మిమ్మల్ని వెంటాడటం నుండి ఆపివేస్తాను,' అని అన్నాడు. ప్రవక్త (స) ప్రార్థించారు, అతడు కష్టం నుండి

బయటపడ్డాడు. ఆ తరువాత దారిలో కలిసిన ప్రతి వ్యక్తికి నేనంతా వెతికాను, ఇటు ఆ వ్యక్తి లేడు అని చెబుతూ పోయాడు. వారిని వెనక్కి పంపాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٧٠ - [٣] (صحيح) (١٦٤٣/٣)

وَعَنْ أَنَسٍ قَالَ سَمِعَ عَبْدُ اللهِ بْنِ سَلَامٍ بِمَقْدَمِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَهُوَ فِي أَرْضٍ يَخْتَرِفُ فَأَتَى النَّبِيُّ صلى الله عليه وسلم. فَقَالَ إِنِّي سَائِلُكَ عَنْ ثَلَاثٍ لَا يَعْلَمُهُنَّ إِلَّا نَبِيٌّ: فَمَا أَوَّلُ أَشْرَاطِ السَّاعَةِ وَمَا أَوَّلُ طَعَامِ أَهْلِ الْجَنَّةِ؟ وَمَا يَنْزِعُ الْوَلَدُ إِلى أَبِيْهِ أَوْ إِلى أُمِّهِ؟ قَالَ: "أَخْبَرَنِيْ بِهِنَّ جِبْرَيْلُ آنِفًا أَمَّا أَوَّلُ أَشْرَاطِ السَّاعَةِ فَنَارٌ تَحْشُرُ النَّاسَ مِنَ الْمَشْرِقِ إِلى الْمَغْرِبِ وَأَمَّا أَوَّلُ طَعَامٍ يَأْكُلُهُ أَهْلُ الْجَنَّةِ فَزِيَادَةُ كَبِدِ الْحُوْتِ وَإِذَا سَبَقَ مَاءُ الرَّجُلِ مَاءَ الْمَرْأَةِ نَزَعَ الْوَلَدُ وَإِذَا سَبَقَ مَاءُ الْمَرْأَةِ نَزَعَتْ". قَالَ: أَشْهَدُ أَنْ لَاإِلَهَ إِلَّا اللهُ وَأَنَّكَ رَسُوْلُ اللهِ يَا رَسُوْلَ اللهِ إِنَّ الْيَهُوْدَ قَوْمٌ بُهْتٌ وَإِنَّهُمْ إِنْ يَعْلَمُوْا بِإِسْلَامِيْ مِنْ قَبْلِ أَنْ تَسْأَلَهُمْ يَبْهَتُوْنِيْ فَجَاءَتِ الْيَهُوْدُ فَقَالَ: "أَيُّ رَجُلٍ عَبْدُ اللهِ فِيْكُمْ؟" قَالُوْا: خَيْرُنَا وَابْنُ خَيْرِنَا وَسَيِّدُنَا وَابْنُ سَيِّدِنَا فَقَالَ: "أَرَأَيْتُمْ إِنْ أَسْلَمَ عَبْدُ اللهِ بْنِ سَلَامٍ؟ "قَالُوْا أَعَاذَهُ اللهُ مِنْ ذَلِكَ. فَخَرَجَ عَبْدُ اللهِ. فَقَالَ أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَأَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللهِ. فَقَالُوْا: شَرُّنَا وَابْنُ شَرِّنَا فَانْتَقَصُوْهُ قَالَ: هَذَا الَّذِيْ كُنْتُ أَخَافُ يَا رَسُوْلَ الله رواهُ الْبُخَارِيُّ.

5870. (3) [3/1643-దృఢం]

అనస్ (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ ఒకచోట చెట్టు నుండి పళ్ళు తెంపుతున్నారు. ఇంతలో ప్రవక్త (స) మక్కహ్ నుండి మదీనహ్ వస్తున్నారని విన్నారు. అతను ప్రవక్త (స) వద్దకు వచ్చారు. 'నేను మిమ్మల్ని మూడు విషయాలు అడుగుదామని అనుకుంటున్నాను,' అని అన్నారు. 'అవి ప్రవక్తలకే తప్ప మరెవ్వరికీ తెలియవు. ఒకటేమి టంటే, మొట్టమొదటి ప్రళయ సూచన ఏమిటి? రెండవది స్వర్గవాసుల మొట్టమొదటి భోజనంలో ఏముంటుంది? మూడవది దేనివల్ల సంతానం తల్లిదండ్రులను పోలి ఉంటుంది.' అప్పుడు ప్రవక్త (స) జిబ్రీల్ (అ) ఇప్పుడిప్పుడే వచ్చి వీటి గురించి తెలిపారు. మొట్టమొదటి ప్రళయ సూచన ఏమిటంటే ప్రజలను తూర్పు నుండి పడమర వైపు లాక్కు పోయే అగ్ని, స్వర్గవాసుల మొట్టమొదటి భోజనం చేప పదార్థం, ఒకవేళ పురుషుని వీర్యం స్త్రీ వీర్యాన్ని అధిగ మించినా, స్త్రీ వీర్యం పురుషుని వీర్యాన్ని అధిగమించినా తల్లి లేక తండ్రిని పోలి ఉంటారు,' అని అన్నారు. అది విని 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ 'అల్లాహ్(త) తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులు కారని, తమరు దైవప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను,' అని అన్నారు. ఆ తరువాత 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ఓ ప్రవక్తా! యూదులు చాలా కల్లోల పూరిత మనుషులు. నేను ఇస్లాం స్వీకరించానని తెలిస్తే నాపై అభాండాలు కల్పిస్తారు. అందువల్ల నేను ఇస్లాం స్వీకరించా నని తెలియకముందు వారిని నా గురించి అడగండని' అన్నారు. అనంతరం యూదులు వచ్చారు. అప్పుడు 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ లోపల దాక్కున్నారు. ప్రవక్త (స) యూదులను, ' 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ ఎటువంటి వ్యక్తి?' అని అడిగారు. దానికి వారు, 'అతడు చాలా ఉత్తముడు, అతని తల్లిదండ్రులు కూడా ఉత్తములే, అతడు మా నాయకుడు, మా నాయకుని ఉత్తమ సంతానం,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'ఒకవేళ 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ ఇస్లామ్ స్వీకరిస్తే, మీరు కూడా ఇస్లామ్ స్వీక రిస్తారా?' అని అడిగారు. దానికి వారు, 'అల్లాహ్(త) అతన్ని ఇస్లామ్ నుండి కాపాడుగాక, ఇంకా తన శరణులో ఉంచు గాక!' అని అన్నారు. అది విన్న 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ వారి ముందుకు వచ్చి, అల్లాహ్(త) తప్ప ఆరాధ్యులెవరూ లేరు, ము'హమ్మద్ అల్లాహ్(త) ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను,' అని అన్నారు. అది విని యూదులు, 'ఈ వ్యక్తి మాలో అందరికంటే నీచుడు, నీచ వ్యక్తి సంతానం,' అని అనేక లోపాలు కల్పించారు. అప్పుడు 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ప్రవక్తా! ఈ విషయం గురించే నేను భయపడే వాడ్ని,' అని అన్నారు. (బు'ఖారీ)

٥٨٧١ - [٤] (صحيح) (١٦٤٤/٣)

وَعَنْهُ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم شَاوَرَ حِيْنَ بَلَغَنَا إِقْبَالُ أَبِيْ سُفْيَانَ. وَقَامَ سَعْدُ بْنُ عُبَادَةَ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَوْ أَمَرْتَنَا أَنْ نُخِيْضَهَا الْبَحْرَ لَأَخَضْنَاهَا وَلَوْ أَمَرْتَنَا أَنْ نَضْرِبَ أَكْبَادَهَا إِلى بَرْكِ الْغِمَادِ لَفَعَلْنَا. قَالَ: فَنَدَبَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم النَّاسَ فَانْطَلَقُوْا حَتّى نَزَلُوْا بَدْرًا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم:"هَذَا مَصْرَعُ فُلَانٍ".

وَيَضَعُ يَدَهُ عَلَى الْأَرْضِ هَهُنَا وَهَهُنَا قَالَ: فَمَا مَاطَ أَحَدُ هُمْ عَنْ مَوْضِعِ يَدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم.رَوَاهُ مُسْلِم.

5871. (4) [3/1644-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స)కు అబూ సుఫియాన్ సిరియా నుండి తిరిగి వస్తున్నాడని తెలియగానే, మదీనహ్ ప్రజలతో సంప్రదించారు. అప్పుడు స'అద్ బిన్ 'ఉబాదహ్ నిలబడి అన్నారు, "ప్రవక్తా! ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన(త) సాక్షి! ఒకవేళ తమరు మమ్మల్ని వాహనాలను సముద్రంలో పడవేయమని ఆదేశిస్తే, నిస్సందేహంగా మేము సముద్రంలో పడవేస్తాము. ఒకవేళ తమరు మమ్మల్ని, 'మేము మా గుర్రాల ఛాతీలపై కొడుతూ బర్కుల్ 'గమాద్ వరకు వెళ్ళమన్నా మేము సిద్ధంగా ఉన్నాం.'

" అనస్ (ర) కథనం: ఆ తరువాత ప్రవక్త (స) ప్రజలను యుద్ధం కోసం సిద్ధం చేసారు. ప్రజలు ప్రవక్త (స) వెంట బయలు దేరారు, బద్ర్ ప్రాంతానికి చేరుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) ప్రజలారా! ఇక్కడ ఫలానా వ్యక్తి మరణిస్తాడు, ఈ స్థలంలో ఫలానా వ్యక్తి హతమార్చబడతాడు. ఇలా ప్రవక్త (స) సూచిస్తూ తన చేతితో తాకుతూ వెళ్ళారు. ఇంకా ఈ చోట్ల అవిశ్వాసుల శవాలు పడతాయని చెప్పారు. అనస్ (ర) ప్రవక్త (స) చేయిపెట్టిన చోట్లలో సరిగ్గా అక్కడే అవిశ్వాసులు హతమార్చబడ్డారు. (ముస్లిమ్)

٥٨٧٢ - [٥] (صحيح) (١٦٤٤/٣)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ وَهُوَ فِيْ قُبَّةٍ يَوْمَ بَدْرٍ: "اَللّٰهُمَّ أَنْشُدُكَ عَهْدَكَ وَوَعْدَكَ اللّٰهُمَّ إِنْ تَشَأْ لَا تُعْبَدُ بَعْدَ الْيَوْمِ". فَأَخَذَ أَبُوْ بَكْرٍ بِيَدِهِ. فَقَالَ حَسْبُكَ يَا رَسُوْلَ اللهِ أَلْحَحتَ عَلَى رَبِّكَ فَخَرَجَ وَهُوَ يَثِبُ فِي الدِّرْعِ وَهُوَ يَقُوْلُ: "[سَيُهْزَمُ الْجَمْعُ وَيُوَلُّوْنَ الدُّبُر؛ ٥٤: ٤٥]". رَوَاهُ الْبُخَارِيُّ.

5872. (5) [3/1644-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) బద్ర్ నాడు టెంట్‌లో ఉన్నప్పుడు ఇలా ప్రార్థించారు, "ఓ అల్లాహ్ (త)! నేను నీ నుండి నీ రక్షణ కోరుతున్నాను. నీవు చేసిన వాగ్దానం కోరుతున్నాను. ఓ అల్లాహ్(త)! మా తరువాత నీ ఆరాధన జరగకూడదని కోరుకుంటున్నావా?" అని అన్నారు. ఇంతలో అబూ బకర్ (ర) ప్రవక్త (స) చేయిపట్టు కొని, 'ప్రవక్తా! ఇంత చాలు, తమరు ప్రార్థనలో చాలా ఆవేశంతో దు'ఆ చేసారు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) చాలా వేగంగా టెంట్ నుండి బయటకు వచ్చారు. ప్రవక్త (స) కవచం ధరించి ఉన్నారు. బిగ్గరగా ఇలా పలుకుతూ ఉన్నారు, "అవిశ్వాసుల సమూహం ఓటమి చవిచూస్తుంది. వారందరూ వెన్నుచూపి పారిపోయారు." (అల్ ఖమర్, **54:45**) (బు'ఖారీ)

٥٨٧٣ - [٦] (صحيح) (١٦٤٤/٣)

وَعَنْهُ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ يَوْمَ بَدْرٍ: "هٰذَا جِبْرَيْلُ آخِذٌ بِرَاسِ فَرَسِهِ عَلَيْهِ أَدَاةُ الْحَرْبِ". رَوَاهُ الْبُخَارِيُّ.

5873. (6) [3/1644-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: బద్ర్ నాడు ప్రవక్త (స) ప్రవచనం, "వీరు జిబ్రీల్ (అ), వీరు తమ గుర్రపు కళ్ళెం పట్టుకొని ఉన్నారు, యుద్ధసామగ్రి గుర్రంపై ఉంది." (బు'ఖారీ)

٥٨٧٤ - [٧] (صحيح) (١٦٤٤/٣)

وَعَنْهُ قَالَ: بَيْنَمَا رَجُلٌ مِنَ الْمُسْلِمِيْنَ يَوْمَئِذٍ يَشْتَدُّ فِيْ إِثْرِ رَجُلٍ مِنَ الْمُشْرِكِيْنَ أَمَامَهُ إِذْ سَمِعَ ضَرْبَةً بِالسَّوْطِ فَوْقَهُ وَصَوْتُ الْفَارِسِ يَقُوْلُ: أَقْدِمْ حَيْزُوْمُ. إِذْ نَظَرَ إِلى الْمُشْرِكِ أَمَامَهُ خَرَّ مُسْتَلْقِيًا فَنَظَرَ إِلَيْهِ فَإِذَا هُوَ قَدْ خُطِمَ أَنْفُهُ وَشُقَّ وَجْهُهُ كَضَرْبَةِ السَّوْطِ فَاخْضَرَّ ذٰلِكَ أَجْمَعُ فَجَاءَ الْأَنْصَارِيُّ فَحَدَّثَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "صَدَقْتَ ذٰلِكَ مِنْ مَدَدِ السَّمَاءِ الثَّالِثَةِ". فَقَتَلُوْا يَوْمَئِذٍ سَبْعِيْنَ وَأَسَرُوْا سَبْعِيْنَ. رَوَاهُ مُسْلِمٌ.

5874. (7) [3/1644-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: బద్ర్ యుద్ధం నాడు ఒక ముస్లిమ్ ఒక అవిశ్వాసి వెనుక పరిగెడుతున్నాడు. ఇంతలో ఆ ముస్లిమ్ అవిశ్వాసికి కొరడా తగిలినట్టు శబ్దం విన్నాడు, ఇంకా గుర్రంపై ఉన్న వ్యక్తి, 'హైజూమ్ ముందుకు పద,' అని అంటున్నాడు. ఆ తరువాత ఆ ముస్లిమ్ దృష్టి తన ముందు పారిపోతున్న అవిశ్వాసిపై పడింది. చూస్తే, వాడు నేలపై వెల్లకిలా పడి ఉన్నాడు. ఇంకా అవిశ్వాసి ముక్కు గాయపడి, ముఖం తెగి ఉంది, అంటే కొరడా దెబ్బ తగిలి గాయపడి ఉంది. అనంతరం ఆ అ'న్సారీ వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి జరిగిన సంఘటన గురించి చెప్పాడు. దానికి ప్రవక్త (స) నువ్వు నిజమే చెబుతున్నావు, వీళ్ళు దైవదూతలు, మూడవ ఆకాశం నుండి సహాయం

కోసం వచ్చారు. ఆ రోజు ముస్లిములు 70 మంది అవిశ్వాసులను చంపారు, 70 మందిని పట్టుకున్నారు.[23] (ముస్లిమ్)

٥٨٧٥ - [٨] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٥/٣)

وَعَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ قَالَ: رَأَيْتُ عَنْ يَمِيْنِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَعَنْ شِمَالِهِ يَوْمَ أُحُدٍ رَجُلَيْنِ عَلَيْهِمَا ثِيَابٌ بِيْضٌ يُقَاتِلَانِ كَأَشَدِّ الْقِتَالِ مَا رَأَيْتُهُمَا قَبْلُ وَلَا بَعْدُ يَعْنِيْ جِبْرِيْلَ وَمِيْكَائِيْلَ. مُتَّفَقٌ عَلَيْهِ.

5875. (8) [3/1645-ఏకీభవితం]

స'అద్ బిన్ అబీ వఖ్ఖా'స్ (ర) కథనం: ఉ'హుద్ యుద్ధం నాడు నేను ప్రవక్త (స)కు ఇరువైపుల ఇద్దరు వ్యక్తుల్ని చూసాను. వారిద్దరూ తెల్లని దుస్తులు ధరించి ఉన్నారు, వారిద్దరూ చాలా వీరోచితంగా పోరాడుతున్నారు. అయితే నేను వారిద్దరినీ అంతకు ముందు గానీ, ఆ తరువాత గానీ చూడలేదు. వారు దైవ దూతలు జిబ్రీల్ మరియు మీకాయీ'ల్. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٧٦ - [٩] (صحيح) (١٦٤٥/٣)

وَعَنِ الْبَرَاءِ قَالَ بَعَثَ النَّبِيُّ صلى الله عليه وسلم رَهْطًا إِلى أَبِيْ رَافِعٍ فَدَخَلَ عَلَيْهِ عَبْدُ اللهِ بْنِ عَتِيْكٍ بَيْتَهُ لَيْلًا وَهُوَ نَائِمٌ فَقَتَلَهُ فَقَالَ عَبْدُ اللهِ بْنِ عَتِيْكٍ: فَوَضَعْتُ السَّيْفَ فِيْ بَطْنِهِ حَتَّى أَخَذَ فِيْ ظَهْرِهِ فَعَرَفْتُ أَنِّيْ قَتَلْتُهُ فَجَعَلْتُ أَفْتَحُ الْأَبْوَابَ حَتّى أَنْتَهيْتُ إِلى دَرَجَةٍ فَوَضَعْتُ رِجْلِيْ فَوَقَعْتُ فِيْ لَيْلَةٍ مُقْمِرَةٍ فَانْكَسَرَتْ سَاقِيْ فَعَصَبْتُهَا بِعَمَامَةٍ فَانْطَلَقْتُ إِلى أَصْحَابِيْ فَانْتَهَيْتُ إِلى النَّبِيِّ صلى الله عليه وسلم فَحَدَّثْتُهُ. فَقَالَ: "اُبْسُطْ رِجْلَكَ". فَبَسَطْتُ رِجْلِيْ فَمَسَحَهَا فَكَأَنَّمَا لَمْ أَشْتَكِهَا قَطُّ. رَوَاهُ الْبُخَارِيُّ .

5876. (9) [3/1645-దృఢం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) అనుచరుల బృందాన్ని అబూ రాఫె'అ అనే యూదున్ని చంపటానికి పంపారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'అతీక్ నిద్రలో ఉన్నప్పుడు, వాడి ఇంట్లో ప్రవేశించి, వాడిని చంపివేసారు. 'అబ్దుల్లాహ్ బిన్ అతీక్ కథనం: "నేను అబూ రాఫె'అ కడుపుపై కరవాలం పెట్టాను, అది ముందు నుండి వెళ్ళి వెనుక నుండి వచ్చింది. అప్పుడు నేను అతన్ని చంపినట్టు నిర్ధారించుకున్నాను. ఆ తరువాత నేను కోట ద్వారాలు తెరవసాగాను. అనంతరం ఒక అంతస్తు పైకి చేరాను. కాలు పెట్టగానే అకస్మాత్తుగా పడ్డాను. నా చీల మండ విరిగి పోయింది. నేను నా అమామ విప్పి చీలమండకు కట్టుకున్నాను, నా సహచరుల వద్దకు చేరాను. ఆ తరువాత నేను ప్రవక్త (స) వద్దకు వచ్చాను, జరిగినదంతా చెప్పాను. ప్రవక్త (స) కాలు చూపమన్నారు. నేను నా కాలు చూపాను. ప్రవక్త (స) చేత్తో నా కాలును నిమిరారు. అప్పటి కప్పుడే నా కాలు నయమయిపోయింది. అంతకు ముందు ఎన్నడూ గాయం తగలనట్టు అయిపోయింది.[24] (బు'ఖారీ)

٥٨٧٧ - [١٠] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٥/٣)

وَعَنْ جابِرٍ قَال إِنَّا يَوْمَ الْخَنْدَقِ نَحْفِرُ فَعَرَضَتْ كُدْيَةٌ شَدِيْدَةٌ فَجَاؤُوا النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالُوْا: هَذِهِ كُدْيَةٌ عَرَضَتْ فِي الْخَنْدَقِ فَقَالَ: "أَنَا نَازِلٌ" ثُمَّ قَامَ وَبَطْنُهُ مَعْصُوْبٌ بِحَجَرٍ وَلَبِثْنَا ثَلَاثَةَ أَيَّامٍ لَانَذُوْقُ ذَوَقًا فَأَخَذَ النَّبِيُّ صلى الله عليه وسلم اَلْمِعْوَلَ فَضَرَبَ فَعَادَ كَثِيْبًا أَهْيَلَ فَانْكَفَأْتُ إِلى امْرَأَتِيْ فَقُلْتُ: هَلْ عِنْدَكَ شَيْءٌ؟ فَإِنِّيْ رَأَيْتُ بِالنَّبِيِّ صلى الله عليه وسلم خَمْصًا شَدِيْدًا فَأَخْرَجَتْ جُرَابًا فِيْهِ صَاعٌ مِنْ شَعِيْرٍ وَلَنَا بَهْمَةٌ دَاجِنٌ فَذَبَحْتُهَا وَطَحِنَتْ الشَّعِيْرَ حَتَّى جَعَلْنَا اللَّحْمَ فِي الْبُرْمَةِ ثُمَّ جِئْتُ النَّبِيَّ صلى الله عليه وسلم فَسَارَرْتُهُ فَقُلْتُ: يَا رَسُوْلَ اللهِ؟ ذَبَحْنَا بَهِيْمَةً لَنَا وَطَحَنْتُ صَاعًا مِنْ شَعِيْرٍ فَتَعَالَ أَنْتَ وَنَفَرٌ مَعَكَ فَصَاحَ النَّبِيُّ صلى الله عليه وسلم: "يَا أَهْلَ الْخَنْدَقِ إِنَّ جَابِرًا صَنَعَ سُوْرًا فَحَيَّ هَلّا بِكُمْ". فَقَالَ رَسُوْلُ الله صلى الله عليه وسلم: "لَا تُنْزِلُنَّ بُرْمَتَكُمْ وَلَا تَخْبِزُنَّ عَجِيْنَكُمْ حَتّى أَجِيْءَ ". وَجَاءَ فَأَخْرَجْتُ لَهُ عَجِيْنًا فَبَصَقَ فِيْهِ وَبَارَكَ ثُمَّ عَمَدَ إِلى بُرْمَتِنَا فَبَصَقَ وَبَارَكَ ثُمَّ قَالَ: "اُدْعِيْ خَابِزَةً فَلْتَخْبِزْ مَعِيْ وَاقْدَحِيْ مِنْ بُرْمَتِكُمْ وَلَا

23) వివరణ-5874: ఆ అన్సారీ వ్యక్తి దైవదూత యొక్క చర్య గ్రహించటం దైవానుగ్రహం, ప్రవక్త (స) ఆ సంఘటనను ధృవీకరించటం అతనికి ప్రసాదించబడిన మహిమ.

24) వివరణ-5876: అబూ రాఫె'అ ఒక యూద వ్యాపారి. వాడు ప్రవక్త (స)కు బద్ధశత్రువు. వాడు అనేకసార్లు వాగ్దాన భంగం చేసాడు. అనేక విధాలుగా కల్లోలాలను రేకెత్తించాడు. ప్రవక్త (స) గురించి అనేక విధాలుగా దూషించాడు. ప్రాణ భయం వల్ల తన కోటలో దాక్కున్నాడు. ప్రవక్త (స) అతన్ని చంపటానికి ఒక బృందాన్ని పంపారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'అతీక్ రాత్రిపూట అతని కోటలో ప్రవేశించారు. రాత్రి భోజనం చేసిన తర్వాత అతడు నిద్రపోయిన తర్వాత, అతడి పడక గదిలో ప్రవేశించి అతడి పని పూర్తిచేసారు.

تُنْزِلُوْهَا". وَهُمْ أَلْفٌ فَأَقْسَمَ بِاللهِ لَأَكَلُوْا حَتَّى تَرَكُوْهُ وَانْحَرَفُوْا وَإِنَّ برمَتَنَا لَتَغِطُّ كَمَا هِيَ وَإِنَّ عَجِيْنَنَا لَيُخْبَزُ كَمَا هُوَ. مُتَّفَقٌ عَلَيْهِ.

5877. (10) [3/1645-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: కందక యుద్ధంనాడు మేము కందకం త్రవ్వుతున్నాం. ఒక గట్టి బండరాయి తగిలింది. అనుచరులు వచ్చి, గట్టి బండరాయి తగిలిందని ప్రవక్త (స)కు తెలియ పరిచారు. దానికి ప్రవక్త (స), 'ఏదీ! నేను దిగుతాను,' అని పలికి వెంటనే సిద్ధమై ఆ ఆకలి పరిస్థితిలోనే కందకంలోకి దిగి గునపము పట్టుకొని రాయిపై కొట్టారు. ఆ రాయి ముక్క లయ్యింది. ఆ తరువాత నేను నా భార్య దగ్గరకు వెళ్ళాను, 'తినడానికి ఏమైనా ఉందా, ఎందు కంటే ప్రవక్త (స)కు చాలా ఆకలిగా ఉంది,' అని అన్నాను. అది విన్న నా భార్య ఒక సంచి తీసింది, అందులో ఒక 'సా'అ యవ్వలు ఉన్నాయి. ఇంకా మా దగ్గర ఒక చిన్న గొర్రెపోతు ఉండేది. నేను దాన్ని జి'బహ్ చేసాను. నా భార్య యవ్వలను పిండిచేసింది. మేము మాంసాన్ని కుండలో వేసి పొయ్యి మీద పెట్టాము.

ఆ తరువాత నేను ప్రవక్త (స) వద్దకు వచ్చి, రహస్యంగా ఆయనతో, ఓ ప్రవక్తా(స)! మేము ఒక చిన్న గొర్రెపోతును జి'బహ్ చేసాము, ఇంకా నా భార్య యవ్వ రొట్టెలు చేస్తుంది, తమరు, 'తమరి కొంతమంది సహచరులను ఆహ్వాని స్తున్నాను,' అని అన్నాను. అది విన్న ప్రవక్త (స) బిగ్గరగా కేక వేసి, 'కందకం త్రవ్వుతున్న ప్రజలారా! జాబిర్ మీ అందరినీ విందుకు ఆహ్వానించాడు. తొందరగా పదండి అని చెప్పి, నాతో, 'నేను వచ్చేనంత వరకు కుండను పొయ్యిపై నుండి దించకు, రొట్టెలు కూడా చేయకు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) మా ఇంటికి రాగానే, పిండిని అతని వద్దకు తెచ్చాను. ప్రవక్త (స) తన ఉమ్మిని అందులోవేసి శుభం కోసం ప్రార్థించారు. ఆ తరువాత మాంసం కుండ వద్దకు వచ్చి అందులో కూడా తన ఉమ్మిని వేసి శుభం కోసం దు'ఆ చేసారు. ఆ తరువాత రొట్టె వండే ఆమెను పిలవు, ఆమె నీతో పాటు రొట్టెలు చేస్తుంది, కుండలో నుండి కూర తీస్తూ ఉండు, అయితే కుండను పొయ్యి మీద నుండి దించవద్దు,' అని అన్నారు. ఆ సమయంలో కందకం త్రవ్వే వారు 1000 మంది ఉన్నారు. నేను అల్లాహ్(త) సాక్షిగా చెబుతు న్నాను, వారందరూ తృప్తిగా తిన్న తరువాత కూడా అంతా మిగిలి ఉంది. అందరూ తిరిగి వెళ్ళిపోయిన తర్వాత కుండ మొదట ఉన్నట్లే నిండుగా ఉంది. పిండి కూడ మొదట ఉన్నట్టే ఉంది. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٧٨ - [١١] (صحيح) (١٦٤٦/٣)

وعَنْ أَبِيْ قَتَادَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ لِعَمَّارٍ: حِيْنَ يَحْفِرُ الْخَنْدَقَ فَجَعَلَ يَمْسَحُ رَأْسَهُ وَيَقُوْلُ: "بُؤْسَ بْنِ سُمَيَّةَ تَقْتُلُكَ الْفِئَةُ الْبَاغِيَةُ". رَوَاهُ مُسْلِمٌ.

5878. (11) [3/1646-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: 'అమ్మార్ బిన్ యాసిర్ కందకం త్రవ్వుతున్నారు. ప్రవక్త (స) అతని తలపై చేత్తో నిమురుతూ, ఓ సమియ్యహ్ కుమారుడా! నిన్ను ద్రోహుల ఒక వర్గం చంపుతుంది అన్నారు. (ముస్లిమ్)

٥٨٧٩ - [١٢] (صحيح) (١٦٤٦/٣)

وعَنْ سُلَيْمَانَ بْنِ صُرَدٍ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم حِيْنَ أُجْلِيَ الْأَحْزَابُ عَنْهُ: "اَلْآنَ نَغْزُوْهُمْ وَلَا يَغْزُوْنَا نَحْنُ نَسِيْرُ إِلَيْهِمْ". رَوَاهُ الْبُخَارِيُّ.

5879. (12) [3/1646-దృఢం]

సులైమాన్ బిన్ 'సర్ద్ (ర) కథనం: అహ్'జాబ్ యుద్ధం నుండి శత్రువుల సైన్యం పారిపోయిన పిమ్మట ప్రవక్త (స), 'ఇప్పుడు శత్రువులు మనపై దాడిచేయగలరు. మేము వారితో యుద్ధం ఎలా చేయగలం. వారు యుద్ధం ప్రారం భించరు. మనమే వారిపై దాడిచేద్దాం' అని అన్నారు. (బు'ఖారీ)

٥٨٨٠ - [١٣] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٦/٣)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: لَمَّا رَجَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مِنَ الْخَنْدَقِ وَضَعَ السِّلَاحَ وَاغْتَسَلَ أَتَاهُ جِبْرِيْلُ وَهُوَ يَنْفُضُ رَأْسَهُ مِنَ الْغُبَارِ. فَقَالَ قَدْ وَضَعْتَ السِّلَاحَ وَاللهِ مَا وَضَعْتُهُ أَخرُجْ إِلَيْهِمْ. قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم. فَأَيْنَ فَأَشَارَ إِلى بَنِيْ قُرَيْظَةَ فَخَرَجَ النَّبِيُّ صلى الله عليه وسلم. مُتَّفَقٌ عَلَيْهِ.

5880. (13) [3/1646-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) కందక యుద్ధం నుండి వెనుతిరిగినపుడు ప్రవక్త (స) ఆయుధాలు దించి, స్నానం చేద్దామని అనుకున్నారు. అప్పుడు

జిబ్రీల్ (అ) వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) తన తల నుండి ధూళిని తుడుస్తున్నారు. అప్పుడు జిబ్రీల్ (అ) ప్రవక్త (స)తో, 'తమరు అప్పుడే ఆయుధాలు దించి వేసారా? అల్లాహ్ (త) సాక్షి! నేనింకా ఆయుధాలు తొల గించనే లేదు, పైగా నేను వారివైపు వెళుతున్నాను,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'ఎవరివైపు?' అని అన్నారు. దానికి జిబ్రీల్, 'బనూ ఖురై"జహ్ వైపు,' అని సైగ చేసారు. ప్రవక్త (స) తన అనుచరులతో పాటు బనూ ఖురై"జహ్ వైపు బయలుదేరారు.

٥٨٨١ - [١٤] (صحيح) (١٦٤٧/٣)

وَفِيْ رِوَايَةٍ لِلْبُخَارِيِّ قَالَ أَنَسٌ: كَأَنِّيْ أَنْظُرُ إِلى الْغُبَارِ سَاطِعًا فِيْ زُقَاقِ بَنِيْ غَنَمٍ مُوْكِبَ جِبْرَيْلَ عَلَيْهِ السَّلَامُ حِيْنَ سَارَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِلى بَنِيْ قُرَيْظَةَ.

5881. (14) [3/1647-దృఢం]

బు'ఖారీలోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, "అనస్ (ర) కథనం: జిబ్రీల్ (అ) తన సైన్యంతో బనూ ఖురై"జహ్ వైపు వెళ్తుండగా ఎగిరే ధూళిని నేను చూస్తున్నట్టు అనిపించింది. ఆవెంటనే ప్రవక్త (స) బనూఖురై"జహ్ వైపుబయలుదేరారు."

٥٨٨٢ - [١٥] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٧/٣)

وَعَنْ جَابِرٍ قَالَ عَطِشَ النَّاسُ يَوْمَ الْحُدَيْبِيَةِ وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بَيْنَ يَدَيْهِ رَكْوَةٌ فَتَوَضَّأَ مِنْهَا ثُمَّ أَقْبَلَ النَّاسُ نَحْوَهُ قَالُوْا: لَيْسَ عِنْدَنَا مَاءٌ نَتَوَضَّأُ بِهِ وَنَشْرَبُ إِلَّا مَا فِيْ رَكْوَتِكَ فَوَضَعَ النَّبِيُّ صلى الله عليه وسلم يَدَهُ فِي الرَّكْوَةِ فَجَعَلَ الْمَاءُ يَفُوْرُ مِنْ بَيْنِ أَصَابِعِهِ كَأَمْثَالِ الْعُيُوْنِ قَالَ فَشَرِبْنَا وَتَوَضَّأْنَا قِيْلَ لِجَابِرٍ كَمْ كُنْتُمْ. قَالَ: لَوْ كُنَّا مِائَةَ أَلْفٍ لَكَفَانَا كُنَّا خَمْسَ عَشْرَةَ مِائَةً. مُتَّفَقٌ عَلَيْهِ.

5882. (15) [3/1647-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: హుదైబియా రోజు ప్రజలకు చాలా దాహం వేసింది. ప్రవక్త (స) వద్ద ఒక వు'దూ చేసే గిన్నె ఉంది. ప్రవక్త (స)దానితో వు'దూ చేసారు. ఆ తరువాత అనుచరులు ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'మా వద్ద వు'దూకి, త్రాగటానికి నీళ్ళు లేవు, మీ గిన్నెలో ఉన్న నీళ్ళే ఉన్నాయి,' అని అన్నారు. ప్రవక్త (స) తన చేతిని గిన్నెలో వేసారు. ప్రవక్త (స) వ్రేళ్ళ మధ్య నుండి నీళ్ళు కాలువలా ప్రవహించసాగాయి. మేము నీళ్ళు త్రాగాము, వు'దూ చేసాము. అప్పుడు మేము ఎంతమందని ప్రశ్నించటం జరిగింది. దానికి అతను 1500 మందని చెప్పడం జరిగింది. ఒకవేళ మేము ఒక లక్ష మంది ఉన్నా ఆ నీళ్ళు మాకు సరిపోయేవి. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٨٣ - [١٦] (صحيح) (١٦٤٧/٣)

وَعَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ قَالَ: كُنَّا مَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَرْبَعَ عَشْرَةَ مِائَةً يَوْمَ الْحُدَيْبِيَةِ وَالْحُدَيْبِيَةُ بِئْرٌ فَنَزَحْنَاهَا فَلَمْ نَتْرُكْ فِيْهَا قَطْرَةً. فَبَلَغَ النَّبِيَّ صلى الله عليه وسلم فَأَتَاهَا فَجَلَسَ عَلَى شَفِيْرِهَا ثُمَّ دَعَا بِإِنَاءٍ مِّنْ مَّاءٍ فَتَوَضَّأَ ثُمَّ مَضْمَضَ وَدَعَا ثُمَّ صَبَّهُ فِيْهَا ثُمَّ قَالَ: دَعُوْهَا سَاعَةً". فَأَرْوَوْا أَنْفُسَهُمْ وَرِكَابَهُمْ حَتّى ارْتَحَلُوْا. رَوَاهُ الْبُخَارِيُّ.

5883. (16) [3/1647-దృఢం]

బరాఅ' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: 'హుదైబియాలో ప్రవక్త (స) వెంట మేము1400 మంది ఉన్నాము, 'హుదైబియాలో ఒక నుయ్యి ఉండేది. మేము అందులో ఉన్న నీటిని పూర్తిగా వాడుకున్నాము. ఒక చుక్క కూడా వదలలేదు. ప్రవక్త (స)కు ఈ విషయం తెలియగానే బావి దగ్గరకు వచ్చారు. దాని గట్టు మీద కూర్చొని, వు'దూ చేసే జగ్గు తెప్పించారు. వు'దూ చేసారు. వు'దూ తర్వాత నోటిలో నీళ్ళు తీసుకొని ప్రార్థించి బావిలో వేసారు. ఒక గంట కాలం వదలివేయండి అన్నారు. ఒక గంట తర్వాత అందులో ఎంత నీరు వచ్చిందంటే ఆ తరువాత ప్రవక్త (స) ఉపయోగించారు. వాహనాలకూ ఉపయోగించారు. అక్కడి నుండి వెళ్ళే వరకు ఆ బావి నుండే నీళ్ళు తీసుకోవటం జరిగింది. (బు'ఖారీ)

٥٨٨٤ - [١٧] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٤٧/٣)

وَعَنْ عَوْفٍ عَنْ أَبِيْ رِجَاءٍ عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ قَالَ: كُنَّا فِيْ سَفَرٍ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم. فَاشْتَكَى إِلَيْهِ النَّاسُ مِنَ الْعَطْشِ فَنَزَلَ فَدَعَا فُلَانًا كَانَ يُسَمِّيْهِ أَبُوْ رَجَاءٍ وَنَسِيَهُ عَوْفٌ وَدَعَا عَلِيًّا فَقَالَ: "اذْهَبَا فَابْتَغِيَا الْمَاءَ". فَانْطَلَقَا فَتَلَقَّيَا امْرَأَةً بَيْنَ مَزَادَتَيْنِ أَوْسَطْحَتَيْنِ مِنْ مَاءٍ فَجَاءَا بِهَاإِلى النَّبِيِّ صلى الله عليه وسلم فَاسْتَنْزَلُوْهَاعَنْ بَعِيْرِهَا وَدَعَا النَّبِيُّ صلى الله عليه وسلم بِإِنَاءٍ فَفَرَغَ فِيْهِ مِنْ أَفْوَاهِ الْمَزَادَتَيْنِ وَنُوْدِيَ فِي النَّاسِ: اِسْقُوْا فَاسْتَقَوْا. قَالَ: فَشَرِبْنَا عِطَاشًا أَرْبَعِيْنَ رَجُلًا حَتَّى رَوِيْنَا فَمَلَأْنَا كُلَّ قِرْبَةٍ مَعَنَا وَإِدَاوَةٍ وَايْمُ اللهِ لَقَدْ أُقْلِعَ عَنْهَا وَإِنَّهُ لَيُخَيَّلُ إِلَيْنَا أَنَّهَا أَشَدُّ مِلْئَةً مِنْهَا حِيْنَ ابْتَدَأَ. مُتَّفَقٌ عَلَيْهِ.

5884. (17) [3/1647-ఏకీభవితం]

'ఔఫ్ (ర), అబూ రజాఅ' (ర) ద్వారా అతడు 'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) ద్వారా కథనం: మేము ఒక ప్రయాణంలో ప్రవక్త (స)వెంట ఉన్నాం. ప్రజలు చాలా దాహం వేస్తుందని అన్నారు. ప్రవక్త (స) అక్కడే దిగి ఒక వ్యక్తిని - అతని పేరు అబూ రజాఅ' - ప్రస్తావించారు. కాని 'ఔఫ్ ఆ వ్యక్తి పేరు మరచి పోయారు. అందువల్ల అతను ఫలానా వ్యక్తి అని పేర్కొన్నారు. అనంతరం ప్రవక్త (స) 'అలీ (ర)ను కూడా పిలిచారు. ప్రవక్త (స), 'మీరిద్దరూ వెళ్ళండి, నీళ్ళు వెతకండి,' అని అన్నారు. వారిద్దరూ వెళ్ళారు. వారికి ఒక స్త్రీ కలిసింది. ఆమె ఒంటెపై రెండు వైపులా వ్రేలాడుతున్న రెండు కుండల మధ్య కూర్చుంది. ఇద్దరూ ఆమెను ప్రవక్త (స) వద్దకు తీసుకువచ్చారు. ఆమెను ఒంటెపై నుండి దించటం జరిగింది. ప్రవక్త (స) ఒక పెద్ద తొట్టె తెప్పించి ఆ రెండు కుండల నీళ్ళు అందులో వేయమని ఆదేశించారు. ఆ తరువాత రండి, నీళ్ళు త్రాగండి అని అందరినీ పిలవటం జరిగింది. అందరూ వచ్చి నీళ్ళు త్రాగారు.

'ఇమ్రాన్ (ర) కథనం: అప్పుడు మేము 40 మంది ఉన్నాం. అందరూ తృప్తిగా నీళ్ళు త్రాగారు. మేము మా సంచులను, తొట్టెలను నింపుకున్నాము. అల్లాహ్(త) సాక్షి! ప్రజలు ఆ తొట్టె నుండి నీళ్ళు తీసుకొని ప్రయాణమయ్యారు. ఆ తొట్టె ముందుకన్నా ఎక్కువగా నిండి ఉన్నట్టు అని పించింది. (ముస్లిమ్)

٥٨٨٥ - [١٨] (صحيح) (١٦٤٨/٣)

وعَنْ جَابِرٍ قَالَ: سِرْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم حَتَّى نَزَلْنَا وَادِيًا أَفْيَحَ فَذَهَبَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقْضِيْ حَاجَتَهُ فَلَمْ يَرَ شَيْئًا يَسْتَتِرُ بِهِ وَإِذَا شَجَرَتَيْنِ بِشَاطِئِ الْوَادِيْ فَانْطَلَقَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِلى إِحْدَاهُمَا فَأَخَذَ بِغُصْنٍ مِنْ أَغْصَانِهَا. فَقَالَ انْقَادِيْ عَلَيَّ بِإِذْنِ اللهِ فَانْقَادَتْ مَعَهُ كَالْبَعِيْرُ الْمَخْشُوْشِ الَّذِيْ يُصَانِعُ قَائِدَهُ حَتَّى أَتَى الشَّجَرَةَ الْأُخْرَى فَأَخَذَ بِغُصْنٍ مِنْ أَغْصَانِهَا. فَقَالَ اِنْقَادِيْ عَلَيَّ بِإِذْنِ اللهِ فَانْقَادَتْ مَعَهُ كَذَلِكَ حَتَّى إِذَا كَانَ بِالْمَنْصَفِ مِمَّا بَيْنَهُمَا. قَالَ الْتَئِمَا عَلَيَّ بِإِذْنِ اللهِ فَالْتَأَمَتَا فَجَلَسْتُ أُحَدِّثُ نَفْسِيْ فَحَانَتْ مِنِّيْ لِفْتَةٌ فَإِذَا أَنَا بِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مُقْبِلًا وَإِذَا الشَّجَرَتَيْنِ قَدِ افْتَرَقَتَا فَقَامَتْ كُلُّ وَاحِدَةٍ مِنْهُمَا عَلَى سَاقٍ. رَوَاهُ مُسْلِمٌ .

5885. (18) [3/1648-దృఢం]

జాబిర్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట ప్రయాణం చేస్తున్నాము. ఒక విశాలమైన లోయలో దిగాము. ప్రవక్త (స) మలమూత్ర విసర్జన కోసం వెళ్ళి పోయారు. అక్కడ తెర చాటు ఏమీ లేదు. అకస్మాత్తుగా ఒక ప్రక్క ఉన్న రెండు చెట్లపై ప్రవక్త (స) దృష్టి పడింది. ప్రవక్త (స) ఒక చెట్టు వద్దకు వెళ్ళారు. దాని ఒక కొమ్మ పట్టుకొని, 'దైవాజ్ఞతో నా మాట విను,' అన్నారు. ఆ చెట్టు ప్రవక్త (స) వెంట నడవ సాగింది. ప్రవక్త (స) మరో చెట్టుతో కూడా ఇలాగే అన్నారు. ఆ చెట్టు కూడా విధేయత చూపింది. ప్రవక్త (స) ఆ రెండు చెట్ల మధ్య వచ్చి, 'దైవాజ్ఞతో మీరిద్దరూ కలసి పోండి,' అన్నారు. ఆ రెండూ కలసి పోయాయి. ప్రవక్త (స) తన అవసరాన్ని తీర్చుకున్నారు. జాబిర్ (ర) కథనం: ''నేను కూర్చొని నాలో నేను మాట్లాడు కుంటున్నాను. అకస్మాత్తుగా నేను ప్రవక్త (స) వైపు చూచాను. ప్రవక్త (స) వస్తున్నారు, అటు ఆ రెండు వృక్షాలు వేర్వేరై ఉన్నాయి. ప్రతి ఒక్కటి తన స్థానంలో ఉంది.''(ముస్లిమ్)

٥٨٨٦ - [١٩] (صحيح) (١٦٤٨/٣)

عَنْ يَزِيْدَ بْنِ أَبِيْ عُبَيْدٍ قَالَ: رَأَيْتُ أَثَرَضَرْبَةٍ فِيْ سَاقِ سَلَمَةَ بْنِ الْأَكْوَعِ. فَقُلْتُ: يَا أَبَا مُسْلِمٍ مَا هَذِهِ الضَّرْبَةُ؟ فَقَالَ: هَذِهِ ضَرْبَةٌ أَصَابَتْنِيْ يَوْمَ خَيْبَرَ .فَقَالَ النَّاسُ أُصِيْبَ سَلَمَةُ فَأَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم فَنَفَثَ فِيْهِ ثَلَاثَ نَفَثَاتٍ فَمَا اشْتَكَيْتُهَا حَتَّى السَّاعَةَ. رَوَاهُ الْبُخَارِيُّ .

5886. (19) [3/1648-దృఢం]

య'జీద్ బిన్ అబీ 'ఉబైద్ (ర) కథనం: సలమహ్ బిన్ అక్వ'అ (ర) కాలి చీలమండపై గాయం మచ్చ చూచాను. 'ఓ సలమహ్! ఈ గాయం ఎలా తగిలింది,' అని అడిగాను. దానికి అతను, ''ఇది ఖైబర్ యుద్ధం నాడు తగిలింది, గాయం తీవ్రంగా ఉండటం వల్ల ప్రజలు సలమహ్ చంపబడ్డాడని అన్నారు. నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. ప్రవక్త (స) ఆ గాయంపై మూడుసార్లు ఊదారు. ఆ రోజు నుండి ఈనాటి వరకు ఎటువంటి నొప్పి ఎరుగను,'' అని అన్నాడు. (బు'ఖారీ)

٥٨٨٧ - [٢٠] (صحيح) (١٦٤٨/٣)

وعَنْ أَنَسٍ قَالَ: نَعَى النَّبِيُّ صلى الله عليه وسلم زَيْدًا وَجَعْفَرًا وَابْنَ رَوَاحَةَ لِلنَّاسِ قَبْلَ أَنْ يَأْتِيَهُمْ خَبَرُهُمْ. فَقَالَ: أَخَذَ الرَّايَةَ زَيْدٌ فَأُصِيْبَ. ثُمَّ أَخَذَ جَعْفَرٌ فَأُصِيْبَ ثُمَّ أَخَذَ ابْنُ رَوَاحَةَ فَأُصِيْبَ.

وَعَيْنَاهُ تَذْرِفَانِ حَتَّى أَخَذَ الرَّايَةَ سَيْفٌ مِنْ سُيُوْفِ اللهِ حَتَّى فَتَحَ اللهُ عَلَيْهِمْ. رَوَاهُ الْبُخَارِيُّ.

5887. (20) [3/1648-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) 'జైద్, జ'అఫర్, ఇబ్నె రవా'హాల వీరమరణం వార్త రాకముందే ప్రజలకు వారి వీరమరణం గురించి తెలియపరిచారు. ప్రవక్త (స) " 'జైద్ (ర) జెండా పట్టారు, వీర మరణం పొందారు. ఆ తరువాత జ'అఫర్ (ర) జెండా పట్టారు, వీరమరణం పొందారు. ఆ తరువాత ఇబ్నె రవా'హ జండా పట్టారు, ఆయన కూడా వీర మరణం పొందారు.' ప్రవక్త (స) ఈ విషయం తెలుపు తున్నప్పుడు అతని కళ్ళవెంట అశ్రుధారలు ప్రవహిస్తున్నాయి. ఆ తరువాత అల్లాహ్ (త) కరవాలాల్లో ఒక కరవాలం అయిన వ్యక్తి పట్టుకున్నాడు. అంటే 'ఖాలిద్ బిన్ వలీద్ జండా పట్టు కున్నారు. చివరికి అల్లాహ్(త) ముస్లిములకు విజయం ప్రసాదించాడు.[25] (బు'ఖారీ)

٥٨٨٨ - [٢١] (صحيح) (١٦٤٩/٣)

وَعَنْ عَبَّاسٍ قَالَ: شَهِدْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَوْمَ حُنَيْنٍ فَلَمَّا الْتَقَى الْمُسْلِمُوْنَ وَالْكُفَّارُ وَلَّى الْمُسْلِمُوْنَ مُدْبِرِيْنَ فَطَفِقَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَرْكُضُ بَغْلَتَهُ قِبَلَ الْكُفَّارِ وَأَنَا آخِذٌ بِلِجَامِ بَغْلَةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَكُفُّهَا إِرَادَةَ أَنْ لَا تُسْرِعَ وَأَبُوْ سُفْيَانَ آخِذٌ بِرِكَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَيْ عَبَّاسُ نَادِ أَصْحَابَ السَّمُرَةِ. فَقَالَ عَبَّاسٌ: وَكَانَ رَجُلًا صَيِّتًا فَقُلْتُ: بِأَعْلَى صَوْتِيْ أَيْنَ أَصْحَابُ السَّمُرَةِ فَقَالَ وَاللهِ لَكَأَنَّ عَطْفَتَهُمْ حِيْنَ سَمِعُوْا صَوْتِيْ عَطْفَةُ الْبَقَرِ عَلَى أَوْلَادِهَا. فَقَالُوْا: يَا لَبَّيْكَ يَا لَبَّيْكَ. قَالَ: فَاقْتَتَلُوْا وَالْكُفَّارَ وَالدَّعْوَةُ فِي الْأَنْصَارِ يَقُوْلُوْنَ يَا مَعْشَرَ الْأَنْصَارِ يَا مَعْشَرَ الْأَنْصَارِ. قَالَ ثُمَّ قَصَرَتُ الدَّعْوَةَ عَلَى بَنِيْ الْحَارِثِ بْنِ الْخَزْرَجِ فَنَظَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ عَلَى بَغْلَتِهِ كَالْمُتَطَاوِلِ عَلَيْهَا إِلى قِتَالِهِمْ فَقَالَ حِيْنَ حَمِيَ الْوَطِيْسُ ثُمَّ أَخَذَ حَصَيَاتٍ فَرَمَى بِهِنَّ وُجُوْهَ الْكُفَّارِ. ثُمَّ قَالَ انْهَزَمُوْا وَرَبِّ مُحَمَّدٍ فَوَاللهِ مَا هُوَ إِلَّا أَنْ رَمَاهُمْ بِحَصَيَاتِهِ فَمَا زِلْتُ أَرَى حَدَّهُمْ كَلِيْلًا وَأَمْرَهُمْ مُدْبِرًا. رَوَاهُ مُسْلِمٌ.

5888. (21) [3/1649-దృఢం]

'అబ్బాస్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వెంట 'హునైన్ యుద్ధంలో పాల్గొన్నాను. అప్పుడు ముస్లిము లకు, అవిశ్వాసులకు యుద్ధం జరుగు తుండగా కొంతమంది ముస్లిములు వెనుతిరిగి పారిపోసాగారు. ప్రవక్త (స) తన కంచరగాడిదపై అవిశ్వాసుల వైపునకు పోతున్నారు. ఆ సమయంలో నేను ప్రవక్త (స) కంచర గాడిద కళ్ళెం పట్టుకొని ఉన్నాను. అది శత్రువుల్లోకి దూసుకు పోకుండా దాని కళ్ళెం పట్టుకొని ఉన్నాను. అబూ 'సుఫియాన్ బిన్ 'హారిస్' ప్రవక్త (స) మావటిని పట్టుకొని ఉన్నారు. అప్పుడే ప్రవక్త (స), 'ఓ 'అబ్బాస్! సమురహ్ వాళ్ళను పిలువు,' అని అన్నారు. ఎందుకంటే 'అబ్బాస్ (ర) గొంతుక చాలా పెద్దది. నేను బిగ్గరగా కేకవేసి, 'ఓ సమురహ్ ప్రజలారా! ఎక్క డున్నారు?' అని అన్నాను. అల్లాహ్ సాక్షి! వాళ్ళు నా పిలుపు విని ఆవు తన దూడల వైపు తిరిగినట్టు తిరిగారు. ఇంకా, 'మేము సిద్ధంగా ఉన్నాం, మేము సిద్ధంగా ఉన్నాం,' అని అన్నారు. ముస్లిములు, అవిశ్వాసులు పరస్పరం యుద్ధం చేస్తూ ఉన్నారు. అన్సార్లు పరస్పరం, 'ఓ అన్సారుల బృందం, ఓ అన్సారుల బృందం,' అని పిలవసాగారు. ఆ తరువాత ఆ పిలుపు బనూ 'హారిస్' బిన్ 'ఖ'జ్రజ్ వరకే పరిమితం అయి పోయింది. ఇటు ప్రవక్త (స) తన కంచర గాడిదపై మెడ ఎత్తి కూర్చొని ఉన్నారు. యుద్ధం చేస్తున్న ముస్లిములను చూచి ఇలా అన్నారు, 'ఇది భీకరమైన యుద్ధ సమయం.

---

25) వివరణ-5887: ఈ సంఘటన మౌతహ్ యుద్ధంలో జరిగింది. ఇది 8 హిజ్రీ సంవత్సరంలో రూమీలతో జరిగింది. ప్రవక్త (స) పంపుతూ ఈ ముగ్గురు అనుచరుల పేర్లు ప్రస్తా విస్తూ ఒకవేళ యుద్ధంలో సైన్యాధికారి 'జైద్ బిన్ 'హారిస'హ్ (ర) వీరమరణం పొందితే, ఆయన తరువాత జ'అఫర్ సైన్యాధికారి అవుతారని, ఇస్లాం జండా ఆయన చేతిలో ఉంటుందని, ఒకవేళ ఆయన కూడా వీరమరణం పొందితే, 'అబ్దుల్లాహ్ బిన్ రవా'హ సైన్యాధి రిగా ఉంటారని పేర్కొ న్నారు. అనంతరం ఆ యుద్ధంలో ఈ ముగ్గురూ ఒకరి తరు వాత ఒకరు వీరమరణం పొందారు. ఆ తరువాత ఇస్లామీయ సైన్యం 'ఖాలిద్ బిన్ వలీద్‌ను సైన్యాధికారిగా ఎన్నుకుంది. అల్లాహ్(త) అతడి(ర) ద్వారా ముస్లిములకు విజయం ప్రసాదించాడు. ప్రవక్త మౌతహ్ యుద్ధం ప్రాంతానికి నెల రోజుల ప్రయాణ దూరంలో ఉన్న మదీనహ్‌లో ఉంటూ వీరి వీరమరణం గురించి ప్రజలకు తెలియపరిచారు. ఇది ప్రవక్త (స)కు ప్రసాదించబడిన మహిమ.

యుద్ధం భయంకరంగా జరుగుతున్నది.' ఆ తరువాత ప్రవక్త (స) కొన్ని కంకర రాళ్ళను చేతిలో తీసుకొని అవిశ్వాసుల ముఖాలపై కొట్టారు, 'ము'హమ్మద్ ప్రభువు సాక్షి! అవిశ్వాసులు ఓడిపోయారు,' అని అన్నారు. అల్లాహ్ సాక్షి! ప్రవక్త (స) కంకరరాళ్ళు విసరటంవల్లనే అవిశ్వాసులు ఓడిపోయారు. నేను ప్రవక్త (స) కంకరరాళ్ళు విసిరినప్పుడు చివరి వరకు చూస్తూ ఉన్నాను. అవిశ్వాసులు కరవాలాలు సాన కోల్పోతున్నాయి. అవిశ్వాసులు ఓడిపోతూ అవమానం పాలయ్యారు. (ముస్లిమ్)

٥٨٨٩ - [٢٢] (صحيح) (١٦٤٩/٣)

وعَنْ أَبِيْ إِسْحَاقَ قَالَ: قَالَ رَجُلٌ لِلْبَرَاءِ يَا أَبَا عُمَارَةَ فَرَرْتُم يَوْمَ حُنَيْنَ. قَالَ: لَا وَاللهِ. مَا وَلّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَلَكِنْ خَرَجَ شُبَّانُ أَصْحَابِهِ لَيْسَ عَلَيْهِمْ كَثِيْرُ سَلَاحٍ فَلَقَوْا قَوْمًا رُمَاةً لَا يَكَادُ يَسْقُطُ لَهُمْ سَهْمٌ فَرَشَقُوْهُمْ رَشْقًا مَا يَكَادُوْنَ يُخْطِئُوْنَ. فَأَقْبَلُوْا هُنَاكَ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى بَغْلَتِهِ الْبَيْضَاءِ وَأَبُوْ سُفْيَانَ بْنُ الْحَارِثِ يَقُوْدُهُ فَنَزَلَ وَاسْتَنْصَرَ. وَقَالَ: أَنَا النَّبِيُّ لَا كَذِبَ أَنَا ابْنُ عَبْدِ الْمُطَّلِبِ ثُمَّ صَفَّهُمْ. رَوَاهُ مُسْلِمٌ. وَلِلْبُخَارِيِّ مَعْنَاهُ.

5889. (22) [3/1649-దృఢం]

అబూ ఇస్'హాఖ్ (ర) కథనం: ఒక వ్యక్తి బరాఅ' బిన్ 'ఆ'జిబ్‌ను, 'ఓ అబూ 'ఉమారహ్! 'హునైన్ యుద్ధం నాడు అవిశ్వాసులతో యుద్ధం చేయటాన్నుండి నీవు పారిపోవ టానికి సిద్ధం అయ్యావా?' అని అడిగారు. దానికి బరాఅ' బిన్ 'ఆ'జిబ్ లేదు, అల్లాహ్ సాక్షి! ప్రవక్త (స) వెన్నుచూప లేదు. అయితే కొందరు యువకుల వద్ద ఆయుధాలు లేకపోయినా విల్లు గలవారితో తలపడ్డారు. ఆ విల్లుగల అవిశ్వాసులు ఆ యువకులపై బాణాలు కురిపించారు. ఈ యువకులు ప్రవక్త (స) వద్దకు వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) తన కంచర గాడిదపై కూర్చొని ఉన్నారు. అబూ సుఫియాన్ బిన్ 'హారిస్', ప్రవక్త (స) వాహన కళ్ళెం పట్టుకుని ఉన్నారు. ప్రవక్త (స) వాహనం పైనుండి దిగి, విజయంకోసం ప్రార్థిస్తూ, 'నేను దైవప్రవక్తను, ఇది అసత్యం కాదు, నేను 'అబ్దుల్ ముత్తలిబ్ సంతానాన్ని,' అని పలికి ముస్లిములను ఏకం చేసి యుద్ధానికి సిద్ధం చేసారు. (ముస్లిమ్)

బు'ఖారీలో దీని సారాంశం ఉంది.

٥٨٩٠ - [٢٣] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٠/٣)

وَفِيْ رِوَايَةٍ لَهُمَا قَالَ: الْبَرَاءُ كُنَّا وَاللهِ إِذَا احْمَرَّ الْبَأْسُ نَتَّقِيْ بِهِ وَإِنَّ الشُّجَاعَ مِنَّا لَلَّذِيْ يُحَاذِيْهِ يَعْنِيْ النَّبِيَّ صلى الله عليه وسلم.

5890. (23) [3/1650-ఏకీభవితం]

బుఖారీ, ముస్లిమ్‌లలో ఒక ఉల్లేఖనం ఇలా ఉంది: ''బరాఅ' (ర) కథనం: అల్లాహ్(త) సాక్షి! యుద్ధం చాలా భీకరంగా జరిగినపుడు మేము ప్రవక్త (స) వద్దకు వచ్చి శరణు కోరే వాళ్ళం. ప్రవక్త (స)కు తోడుగా నిలబడేవాడే మాలో వీరుడుగా పరిగణింపబడేవాడు.''(బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٩١ - [٢٤] (صحيح) (١٦٥٠/٣)

وعَنْ سَلَمَةَ بْنِ الْأَكْوَعِ قَالَ: غَزَوْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم حُنَيْنًا فَوَلّى صَحَابَةُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَلَمَّا غَشَوْا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم نَزَلَ عَنِ الْبَغْلَةِ ثُمَّ قَبَضَ قَبْضَةً مِنْ تُرَابٍ مِنَ الْأَرْضِ ثُمَّ اسْتَقْبَلَ بِهِ وُجُوْهَهُمْ. فَقَالَ شَاهَتِ الْوُجُوْهُ. فَمَا خَلَقَ اللهُ مِنْهُمْ إِنْسَانًا إِلَّا مَلَأَ عَيْنَيْهِ تُرَابًا بِتِلْكَ الْقُبْضَةِ. فَوَلَّوْا مُدْبِرِيْنَ فَهَزَمَهُمُ اللهُ عَزَّ وَجَلَّ. وَقَسَمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم غَنَائِمَهُمْ بَيْنَ الْمُسْلِمِيْنَ رَوَاهُ مُسْلِمٌ.

5891. (24) [3/1650-దృఢం]

సలమహ్ బిన్ అక్వ'అ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట 'హునైన్ యుద్ధంలో పాల్గొన్నాము. కొందరు అనుచరులు వెన్నుచూపి పారిపోసాగారు. ఆ తరువాత అవిశ్వాసులు ప్రవక్త (స)ను చుట్టుముట్టి నపుడు ప్రవక్త (స) వాహనం నుండి క్రిందికి దిగి నేలపై నుండి ఒక పిడికెడు మన్ను తీసుకొని వాళ్ళ ముఖాలపై విసిరారు. ఇంకా వారి ముఖాలు మాడిపోవాలని శపించారు. అనంతరం అల్లాహ్(త) ఆ మట్టిని వారి కళ్ళల్లో పడినట్టు చేసాడు. వాళ్ళు వెనుతిరిగి పారిపోయారు. అల్లాహ్(త) వారిని ఓడించాడు. ప్రవక్త (స) వారి ధనాన్ని ముస్లిములకు పంచి పెట్టారు. (ముస్లిమ్)

٥٨٩٢ - [٢٥] (صحيح) (١٦٥٠/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ شَهِدْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم حُنَيْنًا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لِرَجُلٍ مِمَّنْ مَعَهُ يَدَّعِي الْإِسْلَامَ هَذَا مِنْ أَهْلِ النَّارِ. فَلَمَّا حَضَرَ الْقِتَالُ قَاتَلَ الرَّجُلُ مِنْ أَشَدِّ الْقِتَالِ وَكَثُرَتْ بِهِ الْجِرَاحُ فَجَاءَ رَجُلٌ فَقَالَ يَا رَسُوْلَ اللهِ أَرَأَيْتَ الَّذِيْ تُحَدِّثُ أَنَّهُ مِنْ أَهْلِ النَّارِ قَدْ قَاتَلَ فِيْ

الْيَهُوْدِيُّ قَالَ: فِيْ مَاذَا قَالَ: فِيْ مُشْطٍ وَمُشَاطَةٍ وَجُفِّ طَلْعَةِ ذَكَرٍ قَالَ: فَأَيْنَ هُوَ. قَالَ: فِيْ بِئْرِ ذَرْوَانَ. فَذَهَبَ النَّبِيُّ صلى الله عليه وسلم فِيْ أُنَاسٍ مِنْ أَصْحَابِهِ إِلى الْبِئْرِ. فَقَالَ: هٰذِهِ الْبِئْرُ الَّتِيْ أُرِيْتُهَا وَكَأَنَّ مَاءَهَا نُقَاعَةُ الْحِنَّاءِ وَلَكَأَنَّ نَخْلَهَا رُءُوْسُ الشَّيَاطِيْنِ فَاسْتَخْرَجَهُ

5893. (26) [3/1651-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స)పై చేతబడి చేయబడింది. దానివల్ల చేయని విషయాలు చేసినట్లు అనిపించేది. అనంతరం ఒకరోజు ప్రవక్త (స) నా దగ్గర కూర్చొని, అల్లాహ్(త)ను ప్రార్థించారు, ఇంకా ప్రార్థించారు. ఆ తరువాత, ''ఓ 'ఆయి'షహ్! నీకు తెలుసా? నేను అల్లాహ్(త)ను అడిగిన విషయాన్ని గురించి అల్లాహ్(త) నాకు తెలియపరిచాడు. నా వద్దకు ఇద్దరు దైవదూతలు వచ్చారు. వారిలో ఒకరు నా తల వద్ద కూర్చున్నారు. మరొకరు నా కాళ్ళ వద్ద కూర్చున్నారు. ఆ తరువాత వారిలో ఒకరు మరొకరితో, 'ఈ వ్యక్తి రోగం ఏమిటి?' అని అడిగాడు. రెండవ వ్యక్తి, 'ఇతనిపై చేతబడి చేయబడింది,' అని అన్నాడు. మొదటి వ్యక్తి, 'ఎవరు చేసారు' అని అన్నాడు. దానికి, 'ఆ వ్యక్తి లబీద్ బిన్ అ'అసమ్ అనే యూదుడు చేసాడు,' అని అన్నాడు. మొదటివ్యక్తి, 'ఎందులో చేసాడు,' అని అడిగాడు. దానికి రెండవ వ్యక్తి, 'మొదట దువ్వెనలో ఇంకా దువ్వెన నుండి రాలే వెంట్రుకల్లో ఇంకా పురుష బీజం గల ఖర్జూరం చెట్టు కాండములో,' అని అన్నాడు. మొదటి వ్యక్తి, 'అది ఎక్కడ ఉంది,' అని అన్నాడు. రెండవ వ్యక్తి, 'దర్వాన్ అనే పేరు గల బావిలో,' అని అన్నాడు. ఆ తరువాత ప్రవక్త (స) తన అనుచరుల వెంట ఆ బావి వద్దకు వెళ్ళి, 'ఈ బావే నాకు చూపించబడింది,' '' అని చెప్పారు. ఆ బావి నీరు గోరింటాకు రంగులో ఉండేది. దాని ఖర్జూరాలు షై'తాన్ తలలా ఉండేవి. ప్రవక్త (స) ఆ బావిలో నుండి చేతబడి చేసిన వస్తువులను తీసారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٩٤ - [٢٧] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٢/٣)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ قَالَ: بَيْنَمَا نَحْنُ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَهُوَ يَقْسِمُ قَسْمًا أَتَاهُ ذُو الْخُوَيْصِرَةِ وَهُوَ رَجُلٌ مِنْ بَنِيْ تَمِيْمٍ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ اعْدِلْ. فَقَالَ: وَيْلَكَ وَمَنْ يَعْدِلُ إِذَا لَمْ أَعْدِلْ قَدْ خِبْتَ وَخَسِرْتَ إِنْ لَمْ أَكُنْ أَعْدِلُ. فَقَالَ: عُمَرُ لَهُ

سَبِيْلِ اللهِ مِنْ أَشَدِّ الْقِتَالِ. فَكَثُرَتْ بِهِ الْجِرَاحُ. فَقَالَ: أَمَا إِنَّهُ مِنْ أَهْلِ النَّارِ فَكَادَ بَعْضُ النَّاسِ يَرْتَابُ فَبَيْنَمَا هُوَ عَلَى ذَلِكَ إِذْ وَجَدَ الرَّجُلُ أَلَمَ الْجِرَاحِ فَأَهْوَى بِيَدِهِ إِلى كِنَانَتِهِ فَانْتَزَعَ سَهْمًا فَانْتَحَرَ بِهَا فَاشْتَدَّ رِجَالٌ مِنَ الْمُسْلِمِيْنَ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالُوْا يَا رَسُوْلَ اللهِ صَدَّقَ اللهُ حَدِيْثَكَ قَدِ انْتَحَرَ فُلَانٌ وَقَتَلَ نَفْسَهُ. فَقَالَ رَسُوْلُ الله صلى الله عليه وسلم اللهُ أَكْبَرُ أَشْهَدُ أَنِّيْ عَبْدُ اللهِ وَرَسُوْلُهُ يَا بِلَالُ قُمْ فَأَذِّنْ لَا يَدْخُلُ الْجَنَّةَ إِلَّا مُؤْمِنٌ وَإِنَّ اللهَ لَيُؤَيِّدُ هَذَا الدِّيْنَ بِالرَّجُلِ الْفَاجِرِ. رَوَاهُ الْبُخَارِيُّ.

5892. (25) [3/1650-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట 'హునైన్ యుద్ధంలో పాల్గొన్నాము. ప్రవక్త (స) తమ వెంట ఉన్న ఒక వ్యక్తి గురించి, 'ఇతడు నరకవాసి,' అని అన్నారు. యుద్ధం ప్రారంభం అయినపుడు ఆ వ్యక్తి చాలా వీరోచితంగా పోరాడాడు. అతనికి అనేక గాయాలు తగిలాయి. ఒక వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'ఓ ప్రవక్తా! తమరు నరకవాసి అని చెప్పిన వ్యక్తి చాలా వీరోచితంగా పోరాడాడు, అతనికి అనేక గాయాలు తగిలాయి,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'గుర్తుంచుకో! అతడు నరకవాసి,' అని అన్నారు. ఆ తరువాత అకస్మాత్తుగా ఆ వ్యక్తి గాయాలను భరించలేక ఒక బాణం తీసి తన్ను తాను గుండెలో పొడుచుకున్నాడు. అది చూచిన కొంతమంది ముస్లిములు పరుగెత్తుకుంటూ వచ్చి, ప్రవక్త (స)తో, 'ఓ ప్రవక్తా! తమరి మాట నిజమయింది. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) అల్లాహు అక్బర్, నేను అల్లాహ్ (త) దాసుణ్ణని, ఇంకా ఆయన ప్రవక్తనని సాక్ష్యం ఇస్తున్నాను. 'ఓ బిలాల్! నిలబడు స్వర్గంలో కేవలం విశ్వాసులే ప్రవేశిస్తారని ప్రకటించు. అయితే అల్లాహ్ (త) పాపాత్ముల ద్వారా కూడా ఈ ధర్మాన్ని బలపరుస్తాడు,' '' అని అన్నారు. (బు'ఖారీ)

٥٨٩٣ - [٢٦] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥١/٣)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: سُحِرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم حَتَّى إِنَّهُ لَيُخَيَّلُ إِلَيْهِ أَنَّهُ فَعَلَ الشَّيْءَ وَمَا فَعَلَهُ حَتَّى إِذَا كَانَ ذَاتَ يَوْمٍ وَهُوَ عِنْدِيْ دَعَا الله ودَعَاهُ. ثُمَّ قَالَ: أَشَعَرْتِ يَا عَائِشَةَ أَنَّ اللهَ قَدْ أَفْتَانِيْ فِيْمَا اسْتَفْتَيْتُهُ جَاءَنِيْ رَجُلَانِ فَجَلَسَ أَحَدُهُمَا عِنْدَ رَأْسِيْ وَالْآخَرُ عِنْدَ رِجْلَيَّ ثُمَّ قَالَ: أَحَدُهُمَا لِصَاحِبِهِ مَا وَجَعُ الرَّجُلِ قَالَ: مَطْبُوْبٌ. قَالَ: وَمَنْ طَبَهُ. قَالَ: لَبِيْدُ بْنُ الْأَعْصَمِ

اِئْذَنْ لِيْ أَضْرِبَ عُنُقَهُ. فَقَالَ: دَعْهُ فَإِنَّ لَهُ أَصْحَابًا يُحَقِّرُ أَحَدُكُمْ صَلَاتَهُ مَعَ صَلَاتِهِمْ وَصِيَامَهُ مَعَ صِيَامِهِمْ يَقْرَءُوْنَ الْقُرْآنَ لَا يُجَاوِزُ تَرَاقِيَهُمْ يَمْرُقُوْنَ مِنَ الدِّيْنِ كَمَا يَمْرُقُ السَّهْمُ مِنَ الرَّمِيَّةِ يُنْظَرُ إِلَى نَصْلِهِ إِلَى رُصَافِهِ إِلَى نَضْيِهِ وَهُوَ قِدْحُهُ إِلَى قُذَذِهِ فَلَا يُوْجَدُ فِيْهِ شَيْءٌ قَدْ سَبَقَ الْفَرْثَ وَالدَّمَ آيَتُهُمْ رَجُلٌ أَسْوَدُ إِحْدَى عَضُدَيْهِ مِثْلُ ثَدْيِ الْمَرْأَةِ أَوْ مِثْلُ الْبَضْعَةِ تَدَرْدَرُ وَيَخْرُجُوْنَ عَلَى خَيْرِ فِرْقَةٍ مِنَ النَّاسِ. قَالَ: أَبُوْ سَعِيْدٍ أَشْهَدُ أَنِّيْ سَمِعْتُ هَذَا الْحَدِيْثَ مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَشْهَدُ أَنَّ عَلِيَّ بْنَ أَبِيْ طَالِبٍ قَاتَلَهُمْ وَأَنَا مَعَهُ فَأَمَرَ بِذَلِكَ الرَّجُلِ فَالْتُمِسَ فَأُتِيَ بِهِ حَتَّى نَظَرْتُ إِلَيْهِ عَلَى نَعْتِ النَّبِيِّ صلى الله عليه وسلم الَّذِيْ نَعَتَهُ وَفِيْ رِوَايَةٍ: أَقْبَلَ رَجُلٌ غَائِرُ الْعَيْنَيْنِ نَاتِئُ الْجَبْهَةِ كَثُّ اللِّحْيَةِ مُشْرِفُ الْوَجْنَتَيْنِ مَحْلُوْقُ الرَّأْسِ. فَقَالَ يَا مُحَمَّدُ اتَّقِ اللهَ فَقَالَ: "فَمَنْ يُطِعِ اللهَ إِذَا عَصَيْتُهُ فَيَأْمَنُنِيَ اللهُ عَلَى أَهْلِ الْأَرْضِ وَلَا تَأْمَنُوْنِّيْ". فَسَأَلَ رَجُلٌ قَتْلَهُ فَمَنَعَهُ فَلَمَّا وَلَّى قَالَ: "إِنَّ مِنْ ضِئْضِئِ هَذَا قَوْمًا يَقْرَءُوْنَ الْقُرْآنَ لَا يُجَاوِزُ حَنَاجِرَهُمْ يَمْرُقُوْنَ مِنَ الْإِسْلَامِ مُرُوْقَ السَّهْمِ مِنَ الرَّمِيَّةِ. يَقْتُلُوْنَ أَهْلَ الْإِسْلَامِ وَيَدْعُوْنَ أَهْلَ الْأَوْثَانِ لَئِنْ أَدْرَكْتُهُمْ لَأَقْتُلَنَّهُمْ قَتْلَ عَادٍ"مُتَّفَقٌ عَلَيْهِ

5894. (27) [3/1652-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: మేము 'హునైన్ యుద్ధంలో ప్రవక్త (స)వెంట ఉన్నప్పుడు ప్రవక్త (స) యుద్ధ ధనాన్ని పంచిపెడుతుండగా, ఆయన వద్దకు జు'ల్ 'ఖువైసిరహ్ అనే వ్యక్తి వచ్చాడు. అతడు బనూ తమీమ్ తెగకు చెందినవాడు. అతడు, 'ఓ ప్రవక్తా! తమరు న్యాయంగా వ్యవహరించండి,' అని అన్నాడు. అది విన్న ప్రవక్త (స), 'నీ పాడుగాను! ధర్మంగా న్యాయంగా నేను వ్యవహరించకపోతే మరెవరు వ్యవహరిస్తారు? ఒకవేళ నేను ధర్మంగా న్యాయంగా వ్యవహరించకుంటే నిస్సందేహంగా నీవు కోల్పోతావు. నీకు నష్టం జరుగుతుంది.' అప్పుడు 'ఉమర్ (ర), 'ప్రవక్తా! నాకు అనుమతి ఇవ్వండి, నేను వీడి మెడ నరుకుతాను,' అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'వాడిని వదిలెయ్యి. ఎందుకంటే వీడికి కొంతమంది అనుచరులు ఉన్నారు. నీవు వారి నమా'జుల కన్నా నీ నమా'జును, వారి ఉపవాసాల కన్నా నీ ఉపవాసాల్ని అల్పంగా చూస్తావు. వీళ్ళు ఖుర్ఆన్ పఠిస్తారు. కాని ఖుర్ఆన్ గొంతు క్రిందికి దిగదు. వీళ్ళు ధర్మం నుండి వేటగాడి నుండి బాణం దూసుకెళ్ళి వేటకు తగిలి బయటకు వచ్చినట్లు వేరై పోతారు. ఆవిధంగా వారు ఇస్లామ్ నుండి దూరమైపోతారు. అతడి అనుచరుల చిహ్నం ఏమిటంటే, వారు నల్లగా ఉంటారు. వారి ఒక భుజంలో స్త్రీ చనులాంటి అంటే ఉబ్బి ఉన్న మాంసం ముక్క ఉంటుంది. వాళ్ళు ఒక ఉత్తమ బృందానికి వ్యతిరేకంగా ద్రోహానికి పాల్పడతారు.'

అబూ స'యీద్ 'ఖుద్రీ కథనం: నేను దీన్ని గురించి సాక్ష్యం ఇస్తున్నాను. నేను స్వయంగా ఈ 'హదీసు'ను ప్రవక్త (స) ద్వారా విన్నాను. ఇంకా నేను సాక్ష్యం ఇస్తున్నాను. 'అలీ (ర) ఈ వర్గం వారితో యుద్ధం చేసారు. నేను ఆ యుద్ధంలో 'అలీ (ర) వెంట ఉన్నాను. ఆయన ఇటువంటి వ్యక్తులను వెదకమని ఆదేశించారు. అతన్ని తీసుకురావటం జరిగింది. నేను ఆ వ్యక్తిలో ప్రవక్త (స) పేర్కొన్న గుణాలను చూసాను.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, ''ఒక వ్యక్తి వచ్చాడు. అతని కళ్ళు చొచ్చుకొని పోయినట్టు ఉన్నాయి. నుదురు పొడవుగా ఉంది, దట్టమైన గడ్డం ఉంది, బుగ్గలు ఉబ్బి ఉన్నాయి, తల గీయించ బడిఉంది. ఈ వ్యక్తి ప్రవక్త(స)తో, 'ఓ ము'హమ్మద్ పంచటంలో అల్లాహ్(త)కు భయపడు,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'నేను అల్లాహ్(త)కు భయపడక పోతే మరెవరు భయపడేది?' అని అన్నారు. 'అల్లాహ్(త) నన్ను నిజాయితీ పరునిగా, ప్రజలు నన్ను నిజాయితీ పరునిగా భావిస్తున్నారు. కాని నువ్వు నన్ను నిజాయితీ పరునిగా భావించటం లేదు. ఇంకా నన్ను నమ్మటం లేదు,' అని అన్నారు. ఒక వ్యక్తి ఆ వ్యక్తిని చంపే అనుమతి కోరాడు. కాని ప్రవక్త (స) అతన్ని వారించారు. ఆ వ్యక్తి వెళ్ళిపోయిన తర్వాత ప్రవక్త (స) ఆ వ్యక్తి సంతతిలో ఇటువంటి వ్యక్తులు ఉంటారు, ఖుర్ఆన్ను పఠిస్తారు, కాని ఖుర్ఆన్ వారి గొంతు క్రిందికి దిగదు. వారు బాణం విల్లునుండి వేరైనట్టు ఇస్లామ్ నుండి వేరయిపోతారు, వాళ్ళు ముస్లిములను చంపుతారు, విగ్రహారాధకులను వదలి వేస్తారు, ఒకవేళ నేను వారిని పట్టు కుంటే నేను వారిని 'ఆద్ జాతి వారు చంపబడి నట్టు చంపుతాను,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٩٥ - [٢٨] (صحيح) (١٦٥٣/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كُنْتُ أَدْعُو أُمِّيْ إِلَى الْإِسْلَامِ وَهِيَ مُشْرِكَةٌ فَدَعَوْتُهَا يَوْمًا فَأَسْمَعَتْنِيْ فِيْ رَسُوْلِ اللهِ صلى الله عليه

وسلم مَا أَكْرَهُ. فَأَتَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم وَأَنَا أَبْكِيْ قُلْتُ يَا رَسُوْلَ اللهِ: اُدْعُ اللهَ أَنْ يَهْدِيَ أُمَّ أَبِيْ هُرَيْرَةَ فَقَالَ: "اَللّٰهُمَّ اهْدِ أُمَّ أَبِيْ هُرَيْرَةَ". فَخَرَجْتُ مُسْتَبْشِرًا بِدَعْوَةِ النَّبِيِّ صلى الله عليه وسلم. فَلَمَّا صِرْتُ إِلى الْبَابِ فَإِذَا هُوَ مُجَافٌ فَسَمِعَتْ أُمِّيْ خَشفَ قَدَمَيَّ. فَقَالَتْ مَكَانَكَ يَا أَبَا هُرَيْرَةَ وَسَمِعْت خَضْخَضَةَ الْمَاءِ. قَالَ فَاغْتَسَلَتْ فَلَبِسَتْ دِرْعَهَا وَعَجِلَتْ عَنْ خِمَارِهَا فَفَتَحَتِ الْبَابَ ثُمَّ قَالَتْ: يَا أَبَا هُرَيْرَةَ أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُه فَرَجَعْتُ إِلى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَنَا أَبْكِيْ مِنَ الْفَرْحِ فَحَمِدَ اللهَ فَحَمِدَ اللهَ. وَقَالَ خَيْرًا. رَوَاهُ مُسْلِمٌ.

5895. (28) [3/1653-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: నేను నా తల్లికి ఇస్లామ్ సందేశాన్ని అందజేసేవాణ్ణి. అయితే ఒక రోజు ఆమెను ఇస్లామ్ స్వీకరించమని విన్నవించు కున్నాను. దానికి ఆమె ప్రవక్త (స) పట్ల చాలా నీచంగా మాట్లాడారు. నేను ఏడుస్తూ ప్రవక్త (స) వద్దకు వచ్చాను. నేను, 'ఓ ప్రవక్తా! అబూ హురై రహ్ తల్లికి ఇస్లామ్ భాగ్యం ప్రసాదించమని అల్లాహ్ (త)ను ప్రార్థించండి,' అని కోరాను. అప్పుడు ప్రవక్త (స), 'ఓ అల్లాహ్ (త)! అబూ హురైరహ్ తల్లికి ఇస్లాం భాగ్యం ప్రసాదించు,' అని ప్రార్థించారు. ప్రవక్త (స) ప్రార్థించిన తర్వాత నేను సంతోషంగా అక్కడి నుండి బయలు దేరాను. నేను ఇల్లు చేరుకునేసరికి తలుపులు మూసి ఉన్నాయి. నా తల్లి నా చప్పుడు విని, 'ఓ అబూ హురైరాహ్ ఆగు,' అని అన్నారు. నేను నీళ్ళు పడిన శబ్దం విన్నాను. నా తల్లి స్నానం చేసి, దుస్తులు ధరించి తొందరలో వాటిని కప్పుకోకుండా తలుపు తెరచి, 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరనినేను సాక్ష్యం ఇస్తున్నాను. అదేవిధంగా ముహమ్మద్ (స) అల్లాహ్ దాసులని, ఆయన ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను,' అని పలికింది. సంతోషం పట్టలేక నేను కన్నీరు కార్చుతూ ప్రవక్త (స) వద్దకు వెళ్ళి జరిగిన దంతా చెప్పాను. ప్రవక్త (స) దైవాన్ని స్తుతించారు. 'చాలా మంచిదే జరిగింది,' అని అన్నారు. (ముస్లిమ్)

٥٨٩٦ - [29] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٤/٣)

وَعَنْهُ إِنَّكُمْ تَقُوْلُوْنَ أَكْثَرَ أَبُوْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم و اللهِ الْمَوْعِدُ وَإِنَّ إِخْوَتِيْ مِنَ الْمُهَاجِرِيْنَ كَانَ يَشْغَلُهُمُ الصَّفْقُ بِالْأَسْوَاقِ وَإِنَّ إِخْوَتِيْ مِنَ الْأَنْصَارِ كَانَ يَشْغَلُهُمْ عَمَلُ أَمْوَالِهِمْ وَكُنْتُ امْرَأً مِسْكِيْنًا أَلْزَمُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم عَلَى مِلْءِ بَطْنِيْ. وَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم يَوْمًا: "لَنْ يَبْسُطَ أَحَدٌ مِنْكُمْ ثَوْبَهُ حَتَّى أَقْضِيَ مَقَالَتِيْ هٰذِهِ ثُمَّ يَجْمَعُهُ إِلى صَدْرِهِ فَيَنْسَى مِنْ مَقَالَتِيْ شَيْئًا أَبَدًا". فَبَسَطْتُ نَمِرَةً لَيسَ عَلَيَّ ثَوْبٌ غَيْرَهَا حَتَّى قَضَى النَّبِيُّ صلى الله عليه وسلم مَقَالَتَهُ ثُمَّ جَمَعْتُهَا إِلى صَدْرِيْ فَوَالَّذِيْ بَعَثَهُ بِالْحَقِّ مَا نَسِيْتُ مِنْ مَقَالَتِهِ تِلْكَ إِلى يَوْمِيْ هٰذَا. مُتَّفَقٌ عَلَيْهِ.

5896. (29) [3/1654-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) ప్రవక్త (స) అనుచరులను, తాబియీనులను ఉద్దేశించి ఇలా అన్నారు, అబూ హురైరహ్ (ర), ప్రవక్త (స) ద్వారా చాలా అధికంగా 'హదీసు'లను పేర్కొంటున్నారని మీ అనటంగాని, అల్లాహ్ వద్ద మనల్ని విచారించటం జరుగుతుంది. వాస్తవం ఏమిటంటే, మన ముహాజిర్ సోదరులు బజారుల్లో వ్యాపారంలో నిమగ్నులయి ఉండేవారు. ఇంకా మన అ'న్సార్ సోదరులు వ్యాపార లావా దేవీల్లో నిమగ్నులయి ఉండేవారు. నేనొక్కడినే ఎటు వెళ్ళలేక అక్కడే పడి ఉండేవాణ్ణి. కడుపు నిండా అన్నం దొరికితే చాలు తిని, ప్రవక్త (స) వద్దే పడి ఉండే వాణ్ణి. ఒకసారి ప్రవక్త (స) ''ఒకవేళ మీలో ఎవరైనా తన వస్త్రాన్ని పరచి నా మాటలు పూర్తిగా విన్న తరువాత దాన్ని మడచి తన గుండెకు హత్తు కుంటే, అతడు నా మాటలను, సూక్తులను ఎన్నడూ మరువవడు,'' అని అన్నారు. అనంతరం నేను నా దుప్పటిని పరిచాను. అది తప్ప నా దగ్గర మరే వస్త్రం లేదు. ప్రవక్త (స) తన హితబోధలను పూర్తిచేసారు. నేను దుప్పటిని మడచి గుండెకు హత్తుకున్నాను. ప్రవక్త (స)ను సత్యం ఇచ్చి పంపిన అల్లాహ్ సాక్షి! ఆ నాటి నుండి ఈనాటి వరకు ప్రవక్త (స) నుండి విన్న ఏ విషయమూ మరువలేదు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٩٧ - [٣٠] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٥/٣)

وَعَنْ جَرِيْرِ بْنِ عَبْدِ اللهِ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَلَا تُرِيْحُنِيْ مِنْ ذِيْ الْخَلَصَةِ؟" فَقُلْتُ: بَلَى وَكُنْتُ لَا أَثْبُتُ عَلَى الْخَيْلِ فَذَكَرْتُ ذٰلِكَ لِلنَّبِيِّ صلى الله عليه وسلم فَضَرَبَ يَدَهُ عَلَى صَدْرِيْ حَتّى رَأَيْتُ أَثَرَ يَدِهِ فِيْ صَدْرِيْ وَقَالَ: "اَللّٰهُمَّ ثَبِّتْهُ وَاجْعَلْهُ هَادِيًا مَهْدِيًّا". قَالَ فَمَا وَقَعْتُ عَنْ فَرَسِيْ بَعْدُ فَانْطَلَقَ فِيْ مِائَةٍ وَ خَمْسِيْنَ فَارِسًا مِنْ أَحْمَسَ فَحَرَّقَهَا بِالنَّارِ وَكَسَرَهَا. مُتَّفَقٌ عَلَيْهِ.

5897. (30) [3/1655-ఏకీభవితం]

జరీర్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను ఉద్దేశించి, "నువ్వు *జు'ల్‌ఖల'సహ్‌*ను ధ్వంసం చేసి నాకు మనశ్శాంతి కలిగించవా?" అని అన్నారు. దానికి నేను 'అవును,' అని అన్నాను. అప్పటికి ఇంకా నాకు గుర్రపు స్వారీ పూర్తిగా రాదు. దాన్ని గురించి నేను ప్రవక్త (స)తో చెప్పాను. అది విన్న ప్రవక్త (స) తన చేతితో నా గుండెపై కొట్టారు. చేతి చిహ్నాలు కూడా పడ్డాయి. ఇంకా ప్రవక్త (స) ప్రార్థిస్తూ, 'ఓ అల్లాహ్(త)! ఇతనికి స్థిరత్వం ప్రసాదించు, ఇతన్ని రుజు మార్గం చూపేవానిగా ఇంకా రుజుమార్గంపై ఉండేవాడిలా చేయి,' అని అన్నారు. ఈ ప్రార్థన తర్వాత గుర్రంపై నుండి ఎన్నడూ క్రిందపడలేదు. ఆ తరువాత 150 మంది సైన్యాన్ని తీసుకొని *జు'ల్‌ఖల్'సహ్* అనే విగ్రహం గల గుడిని ధ్వంసం చేయటానికి బయలుదేరాను. అక్కడకు చేరిన తర్వాత దానికి నిప్పంటించి ధ్వంసం చేసాను. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٩٨ - [٣١] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٥/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: إِنَّ رَجُلًا كَانَ يَكْتُبُ لِلنَّبِيِّ صلى الله عليه وسلم فَارْتَدَّ عَنِ الْإِسْلَامِ وَلَحِقَ بِالْمُشْرِكِيْنَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِنَّ الْأَرْضَ لَا تَقْبَلُهُ". فَأَخْبَرَنِيْ أَبُوْ طَلْحَةَ أَنَّهُ أَتَى الْأَرْضَ الَّتِيْ مَاتَ فِيْهَا فَوَجَدَهُ مَنْبُوْذًا فَقَالَ: مَا شَأْنُ هٰذَا؟ فَقَالُوْا: دَفَنَّاهُ مِرَارًا فَلَمْ تَقْبَلْهُ الْأَرْضُ. مُتَّفَقٌ عَلَيْهِ.

5898. (31) [3/1655-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) దైవవాణి వ్రాసే ఒక వ్యక్తి ఇస్లామ్‌ను త్యజించి అవిశ్వాసులతో కలసి పోయాడు. ప్రవక్త (స), 'అతన్ని నేల స్వీకరించదు,' అని అన్నారు. అబూ 'తల్'హా కథనం, ప్రకారం మేము అతని మరణం సంభవించిన చోటికివెళ్ళి చూడగా అతడు సమాధి బయటపడి ఉన్నాడు. అతనికి ఏమయిందని ప్రజలను అడగ్గా, ప్రజలు, 'మేము అనేక సార్లు ఖననం చేసినా నేల అతన్ని స్వీకరించటం లేదు,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٩٩ - [٣٢] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٥/٣)

وَعَنْ أَبِيْ أَيُّوْبَ قَالَ: خَرَجَ النَّبِيُّ صلى الله عليه وسلم وَقَدْ وَجَبَتِ الشَّمْسُ فَسَمِعَ صَوْتًا فَقَالَ: "يَهُوْدُ تُعَذَّبُ فِيْ قُبُوْرِهَا".

5899. (32) [3/1655-ఏకీభవితం]

అబూ అయ్యూబ్ అ'న్సారీ (ర) కథనం: ఒకరోజు ప్రవక్త (స) ఇంటినుండి బయలుదేరారు. అప్పటికి సూర్యాస్తమయం అయి ఉంది. ప్రవక్త (స) ఒక శబ్దం విని, 'వీళ్ళు యూదులు, వీళ్లను సమాధిలో శిక్షించడం జరుగు తున్నది,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩٠٠ - [٣٣] (صحيح) (١٦٥٥/٣)

وَعَنْ جَابِرٍ قَالَ: قَدِمَ النَّبِيُّ صلى الله عليه وسلم مِنْ سَفَرٍ فَلَمَّا كَانَ قُرْبَ الْمَدِيْنَةِ هَاجَتْ رِيْحٌ تَكَادُ أَنْ تَدْفِنَ الرَّاكِبَ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بُعِثَتْ هٰذِهِ الرِّيْحُ لِمَوْتِ مُنَافِقٍ". فَقَدِمَ الْمَدِيْنَةَ فَإِذَا عَظِيْمٌ مِنَ الْمُنَافِقِيْنَ قَدْ مَاتَ. رَوَاهُ مُسْلِمٌ.

5900. (33) [3/1655-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణం నుండి తిరిగి వచ్చారు. మదీనహ్ సమీపానికి రాగానే ఒక పెద్ద తుఫాను గాలి వచ్చింది. వాహనాలతో పాటు మనుషులను కప్పివేసే టంతటి తీవ్రంగా ఉండేది. అప్పుడు ప్రవక్త (స), 'ఈ తుఫాను కపటాచారి మరణం కొరకు పంపబడినట్టుంది,' అని అన్నారు. అనంతరం మదీనహ్ చేరగానే ఒక కపటాచారి మరణించి ఉన్నాడు. (ముస్లిమ్)

٥٩٠١ - [٣٤] (صحيح) (١٦٥٥/٣)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ قَالَ: خَرَجْنَا مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم حَتّٰى قَدِمْنَا عُسْفَانَ. فَأَقَامَ بِهَا لَيَالِيَ فَقَالَ النَّاسُ: مَا نَحْنُ هٰهُنَا فِيْ شَيْءٍ وَإِنَّ عِيَالَنَا لَخُلُوْفٌ مَا نَأْمَنُ عَلَيْهِمْ فَبَلَغَ ذٰلِكَ النَّبِيَّ صلى الله عليه وسلم. فَقَالَ: "وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ مَا فِي الْمَدِيْنَةِ شِعْبٌ وَلَا نَقَبٌ إِلَّا عَلَيْهِ مَلَكَانِ يَحْرِسَانِهَا حَتّٰى تَقْدَمُوْا إِلَيْهَا". ثُمَّ قَالَ: "ارْتَحِلُوْا". فَارْتَحَلْنَا وَأَقْبَلْنَا إِلَى الْمَدِيْنَةِ فَوَالَّذِيْ يُحْلَفُ بِهِ مَا وَضَعْنَا رِحَالَنَا حِيْنَ دَخَلْنَا الْمَدِيْنَةَ حَتّٰى أَغَارَ عَلَيْنَا بَنُوْ عَبْدِ اللهِ بْنِ غَطَفَانَ وَمَا يُهَيِّجُهُمْ قَبْلَ ذٰلِكَ شَيْءٌ. رَوَاهُ مُسْلِمٌ.

5901. (34) [3/1655-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట బయలుదేరాము. 'ఉస్ఫాన్ అనే ప్రాంతానికి చేరు కున్నాం. ప్రవక్త (స) అక్కడ అనేక రాత్రులు ఉన్నారు. కొందరు కపటాచారులు, 'మనకిక్కడ ఏం పనిలేదు, మన భార్యాబిడ్డలు అక్కడ ఒంటరిగా ఉన్నారు, మేము వారి గురించి భయపడుతున్నాం,' అని అన్నారు. ఈ మాట ప్రవక్త

ఇంకా తన చేతులను దించనే లేదు. కొండల్లాంటి మేఘాలు వ్యాపించాయి. ప్రవక్త (స) ఇంకా మెంబరుపై నుండి క్రిందికి దిగనే లేదు. వర్షం నీరు ప్రవక్త (స) గడ్డంపై పడసాగింది. ఆ తరువాత ఆ రోజు, రెండవ రోజు మూడవ రోజు మళ్ళీ శుక్రవారం వరకు వర్షం పడుతూనే ఉంది. మరుసటి శుక్ర వారం ఆ వ్యక్తి లేదా మరో వ్యక్తి వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఇళ్ళు పడిపోతున్నాయి. ధనసంపదలు మునిగి పోతున్నాయి. తమరు మా గురించి అల్లాహ్‌ను ప్రార్థించండి,' అని విన్నవించుకున్నాడు. అనంతరం ప్రవక్త (స) చేతులెత్తి ఇలా దు'ఆ చేసారు, "ఓ అల్లాహ్! మాపై కాక మా చుట్టు ప్రక్కల వర్షం కురిపించు.' ఈ దు'ఆ చేసిన తరువాత ప్రవక్త (స) సైగ చేసిన వైపు మేఘాలు వేరవటం మొదలయ్యింది. చివరికి మదీనహ్ అంతా నీటిమయం అయిపోయింది. ఖనాత్ లోయ నెల రోజుల వరకు ప్రవహించసాగింది. చుట్టు ప్రక్కల నుండి మదీనహ్ వచ్చే ప్రతి వ్యక్తి వర్షం అధికంగా పడిందనే అంటున్నాడు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) ఇలా దు'ఆ చేసారు. "ఓ అల్లాహ్! మా చుట్టుప్రక్కల కురిపించు. మాపై కురిపించకు. ఓ అల్లాహ్! కొండలపై, గుట్టలపై, కాలువల్లో, పొలాల్లో, తోటల్లో కురిపించు." అనస్ (ర) 'మేఘాలు తొలగిపోయాయి, మేము బయటకు వచ్చి చూడగా ఎండ ఉంది,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

(స)కు చేరింది. అప్పుడు ప్రవక్త (స), 'ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన (త) సాక్షి! దైవదూతల కాపలా లేకుండా మదీనహ్ నగర వీధులేవీ లేవు. మీరు మదీనహ్ చేరేవరకు ఆ దైవదూతలు కాపలా కాస్తుంటారు. ఆ తరువాత ప్రవక్త (స) పదండి,' అని అన్నారు. మేము మదీనహ్ బయలుదేరాము. మదీనహ్ చేరుకున్నాము. అల్లాహ్ సాక్షి! మేము మదీనహ్‌లో ప్రవేశించగానే, మేమింకా మా ఆయుధాలను దించకముందే అకస్మాత్తుగా మాపై బనూ 'అబ్దుల్లాహ్ బిన్ 'గత్ఫాన్ ప్రజలు దాడిచేసారు. అయితే మేము రాకముందు వారిని యద్ధానికి పురికొలిపే విషయమేదీ సంభవించలేదు. (ముస్లిమ్)

٥٩٠٢ - [٣٥] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٦/٣)

وَعَنْ أَنسٍ قَالَ: أَصَابَتِ النَّاسَ سَنَةٌ عَلَى عَهْدِ النَّبِيِّ صلى الله عليه وسلم فَبَيْنَا النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ فِيْ يَوْمِ جُمُعَةٍ قَامَ أَعْرَابِيٌّ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ هَلَكَ الْمَالُ وَجَاعَ الْعِيَالُ فَادْعُ اللهَ لَنَا فَرَفَعَ يَدَيْهِ وَمَا نَرَى فِي السَّمَاءِ قَزْعَةً فَوَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ مَا وَضَعَهَا حَتَّى ثَارَ السَّحَابُ أَمْثَالُ الْجِبَالِ ثُمَّ لَمْ يَنْزِلْ عَنْ مِنْبَرِهِ حَتَّى رَأَيْتُ الْمَطَرَ يَتَحَادَرُ عَلَى لِحْيَتِهِ صلى الله عليه وسلم فَمُطِرْنَا يَوْمَنَا ذَلِكَ وَمِنَ الْغَدِ وَبَعْدَ الْغَدِ وَالَّذِيْ يَلِيْهِ حَتَّى الْجُمُعَةَ الْأُخْرَى. وَقَامَ ذَلِكَ الْأَعْرَابِيُّ أَوْ قَالَ غَيْرُهُ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ تَهَدَّمَ الْبِنَاءُ وَغَرِقَ الْمَالُ فَادْعُ اللهَ لَنَا فَرَفَعَ يَدَيْهِ. فَقَالَ: اللّهُمَّ حَوَالَيْنَا وَلَا عَلَيْنَا فَمَا يُشِيْرُ بِيَدِهِ إِلى نَاحِيَةٍ مِنَ السَّحَابِ إِلَّا انْفَرَجَتْ وَصَارَتِ الْمَدِيْنَةُ مِثْلَ الْجَوْبَةِ وَسَالَ الْوَادِيْ قَنَاةُ شَهْرًا وَلَمْ يَجِئْ أَحَدٌ مِنْ نَاحِيَةٍ إِلَّا حَدَّثَ بِالْجَوْدِ.

وَفِيْ رِوَايَةٍ قَالَ: " اللّهُمَّ حَوَالَيْنَا وَلَا عَلَيْنَا اللّهُمَّ عَلَى الْآكَامِ وَالظِّرَابِ وَبُطُوْنِ الْأَوْدِيَةِ وَمَنَابِتِ الشَّجَرِ". قَالَ: فَأَقْلَعَتِ وَخَرَجْنَا نَمْشِيْ فِي الشَّمْسِ. مُتَّفَقٌ عَلَيْهِ.

5902. (35) [3/1656-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో ప్రజలు కరవు కాటకాలకు గురయ్యారు. ప్రవక్త (స) శుక్రవారం నాడు ప్రసంగిస్తున్నారు. ఒక పల్లెవాసి నిలబడి, 'ఓ దైవప్రవక్తా! ధన సంపదలన్నీ నాశనం అయిపోయాయి. భార్యాబిడ్డలు ఆకలితో అలమటిస్తున్నారు. మాకోసం దైవాన్ని ప్రార్థించండి,' అని వేడుకున్నాడు. ప్రవక్త (స) తన చేతులు ఎత్తారు. అప్పటికి ఆకాశంలో ఎక్కడా మేఘాలు లేవు. ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన సాక్షి! ప్రవక్త (స)

٥٩٠٣ - [٣٦] (صحيح) (١٦٥٦/٣)

وعَنْ جَابِرٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا خَطَبَ اسْتَنَدَ إِلى جِذْعِ نَخْلَةٍ مِنْ سَوَارِيْ الْمَسْجِدِ فَلَمَّا صُنِعَ لَهُ الْمِنْبَر فَاسْتَوَى عَلَيْهِ صَاحَتِ النَّخْلَةُ الَّتِيْ كَانَ يَخْطُبُ عِنْدَهَا حَتَّى كَادَتْ تَنْشَقَّ فَنَزَلَ النَّبِيُّ صلى الله عليه وسلم حَتَّى أَخَذَهَا فَضَمَّهَا إِلَيْهِ فَجَعَلَتْ تَئِنُّ أَنِيْنَ الصَّبِيِّ الَّذِيْ يُسَكَّتُ حَتَّى اسْتَقَرَّتْ قَالَ بَكَتْ عَلَى مَا كَانَتْ تَسْمَعُ مِنَ الذِّكْرِ. رَوَاهُ الْبُخَارِيُّ.

5903. (36) [3/1656-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రసంగించినపుడు మస్జిద్ స్తంభంగా ఉన్న ఎండిపోయిన ఖర్జూరం కొమ్మను పట్టుకొని, నిలబడేవారు. ప్రవక్త (స) కోసం మెంబరు చేయబడిన తర్వాత ప్రవక్త (స) మెంబరుపై ప్రసంగించటానికి నిలబడితే, ఆ ఎండిపోయిన

ఖర్జూరపు స్తంభం కేకలు వేయసాగింది. ముక్కలై పోతుందేమో ననిపించింది. ప్రవక్త (స) మెంబరుపై నుండి క్రిందికి దిగి దాని వద్దకు వెళ్ళి చేతులతో పట్టుకొని, దానితో ఆలింగనం చేసారు. ఆ తరువాత ఆ కొమ్మ పసి వాడిలా ఎక్కిళ్ళు తీస్తూ ఏడ్వసాగింది. దాన్ని ఓదార్చటం జరిగింది. ఏడ్పు ఆపివేసింది. ప్రవక్త (స), "ఈ స్తంభం ఏడ్వటానికి కారణం అది దైవస్మరణ వినేది, దానికి దూరమై నందుకు ఏడ్చింది," అని అన్నారు. (బు'ఖారీ)

٥٩٠٤ - [٣٧] (صحيح) (١٦٥٧/٣)

وعَنْ سَلَمَةَ بْنِ الْأَكْوَعِ أَنَّ رَجُلًا أَكَلَ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِشِمَالِهِ فَقَالَ: "كُلْ بِيَمِيْنِكَ" قَالَ: لَاأَسْتَطِيْعُ. قَالَ: "لَا اسْتَطَعْتَ". مَا مَنَعَهُ إِلَّا الْكِبْرُ. قَالَ: فَمَا رَفَعَهَا إِلى فِيْهِ. رَوَاهُ مُسْلِمٌ.

5904. (37) [3/1657-దృఢం]

సలమహ్ బిన్ అక్వ'అ (ర) కథనం: ప్రవక్త (స) ముందు ఒక వ్యక్తి తన ఎడమచేతితో అన్నం తిన్నాడు. ప్రవక్త (స) అతనితో, 'కుడిచేతితో తిను,' అని అన్నారు. దానికి ఆ వ్యక్తి, 'కుడి చేతితో తినలేను,' అన్నాడు. అప్పుడు ప్రవక్త(స), 'నీవు ఎన్నడూ కుడి చేతితో తిన లేవు,' అని అన్నారు. అసలు విషయం ఏమిటంటే, ఆ వ్యక్తి అహంకారంగా కుడిచేతితో తినలేదు. ఉల్లేఖన కర్త కథనం ప్రకారం ఆ వ్యక్తి ఎన్నడూ తన కుడిచేతితో తిన లేక పోయాడు. (ముస్లిమ్)

٥٩٠٥ - [٣٨] (صحيح) (١٦٥٧/٣)

وَعَنْ أَنَسٍ أَنَّ أَهْلَ الْمَدِيْنَةِ فَزِعُوْا مَرَّةً فَرَكِبَ النَّبِيُّ صلى الله عليه وسلم فَرَسًا لِأَبِيْ طَلْحَةَ بَطِيْئًا وَكَانَ يَقْطِفُ فَلَمَّا رَجَعَ قَالَ: "وَجَدْنَا فَرَسَكُمْ هَذَا بَحْرًا". فَكَانَ بَعْدَ ذَلِكَ لَا يُجَارَى

وَفِيْ رِوَايَةٍ: فَمَا سَبَقَ بَعْدَ ذَلِكَ الْيَوْمِ. رَوَاهُ الْبُخَارِيُّ.

5905. (38) [3/1657-దృఢం]

అనస్ (ర) కథనం: ఒకసారి మదీనహ్ ప్రజలు ఆందోళనకు గురై కేకలు పుకార్లు చేయసాగారు. ప్రవక్త (స) బలహీనమైన అబూ 'తల్'హా గుర్రంపై ఎక్కి వెళ్ళారు. తిరిగి వచ్చిన తర్వాత ప్రవక్త (స) అబూ'తల్ 'హాతో, 'నీ గుర్రంతో ఎవరూ పోటీ పడేవారు లేరు,' అని అన్నారు. మరో ఉల్లే ఖనంలో, 'ఆ రోజు నుండి ఏ గుర్రమూ దాన్ని ఓడించ లేక పోయింది.' (బు'ఖారీ)

٥٩٠٦ - [٣٩] (صحيح) (١٦٥٧/٣)

وعَنْ جَابِرٍ قَالَ: تُوُفِّيَ أَبِيْ وَعَلَيْهِ دَيْنٌ فَعَرَضْتُ عَلَى غُرَمَائِهِ أَنْ يَأْخُذُوْا التَّمْرَ بِمَا عَلَيْهِ. فَأَبَوْا. فَأَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم فَقُلْتُ: قَدْ عَلِمْتَ أَنَّ وَالِدِيْ اُسْتُشْهِدَ يَوْمَ أُحُدٍ وَتَرَكَ عَلَيْهِ دَيْنًا كَثِيْرًا وَإِنِّيْ أُحِبُّ أَنْ يَرَاكَ الْغُرَمَاءُ. فَقَالَ لِيْ: "اِذْهَبْ فَبَيْدِرْ كُلَّ تَمْرٍ عَلَى نَاحِيَةٍ فَفَعَلْتُ ثُمَّ دَعَوْتُهُ فَلَمَّا نَظَرُوْا إِلَيْهِ كَأَنَّهُمْ أُغْرُوْا بِيْ تِلْكَ السَّاعَةَ فَلَمَّا رَأَى مَا يَصْنَعُوْنَ طَافَ حَوْلَ أَعْظَمِهَا بَيْدَرًا ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ جَلَسَ عَلَيْهِ ثُمَّ قَالَ: "اُدْعُ لِيْ أَصْحَابَكَ". فَمَا زَالَ يَكِيْلُ لَهُمْ حَتَّى أَدَّى اللهُ عَنْ وَالِدِيْ أَمَانَتَهُ وَأَنَا أَرْضَى أَنْ يُؤَدِّي اللهُ أَمَانَةَ وَالِدِيْ وَلَا أَرْجِعُ إِلى أَخَوَاتِيْ بِتَمْرَةٍ فَسَلَّمَ اللهُ الْبَيَادِرَ كُلَّهَا وَحَتَّى إِنِّيْ أَنْظُرُ إِلى الْبَيْدَرِ الَّذِيْ كَانَ عَلَيْهِ النَّبِيِّ صلى الله عليه وسلم كَأَنَّهَا لَمْ تَنْقُصْ تَمْرَةٌ وَاحِدَةٌ. رَوَاهُ الْبُخَارِيُّ .

5906. (39) [3/1657-దృఢం]

జాబిర్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: మా నాన్నగారు మరణించినపుడు, అతనిపై చాలా రుణం ఉంది. అనం తరం నేను వారందరితో, 'మా దగ్గర ఉన్న ఖర్జూరాలను ఆ బాకీ ధనానికి బదులు తీసుకోమని కోరాను.' కాని వారు దాన్ని తిరస్కరించారు. చివరికి నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళి, 'ప్రవక్తా! మా నాన్నగారు ఉ'హుద్ యుద్ధంలో వీరమరణం పొందారు. అతనిపై చాలా రుణం ఉంది. మీ ద్వారా వాళ్ళు నాపట్ల ఉదారంగా వ్యవహరించాలని కోరుతున్నాను,' అని విన్నవించు కున్నాను. దానికి ప్రవక్త (స), 'వివిధ రకాల ఖర్జూరాలు కుప్పలుగా పెట్టి ఉంచు,' అని అన్నారు. నేను వెళ్ళి అలాగే చేసాను. ఆ తరువాత నేను ప్రవక్త (స) ను పిలిచాను. అప్పు ఇచ్చిన వారు ప్రవక్త (స)ను చూచి ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రవక్త(స) వారి ఈ పరిస్థితి చూచి అన్నిటికంటే పెద్ద కుప్ప చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేసి దానిపై కూర్చొని నువ్వు బాకీ ఉన్న వారిని పిలవమని అన్నారు. వాళ్ళు వచ్చారు. ప్రవక్త (స) ఆదేశంతో ఆ ఖర్జూరాల నుండి తూచి వారికి ఇవ్వ సాగారు. అల్లాహ్(త) నా తండ్రిగారి అప్పంతా తీర్చి వేసాడు. అల్లాహ్(త) మా తండ్రిగారి అప్పును తీర్చి

వేసాడని, నా చెల్లెళ్ళు కోసం ఒక్క ఖర్జూరం కూడా తీసుకొని వెళ్ళక పోయినా ఫరవా లేదని సంతోషించాను. కాని అల్లాహ్(త) ఖర్జూరాల కుప్పలను అలాగే మిగిల్చి ఉంచాడు. అంతేకాదు, ప్రవక్త (స) కూర్చున్న కుప్ప ఒక్క ఖర్జూరం తీయ నట్టుగా ఉండటం గమనించాను. (బు'ఖారీ)

٥٩٠٧ - [٤٠] (صحيح) (١٦٥٨/٣)

وَعَنْهُ قَالَ: إِنَّ أُمَّ مَالِكٍ كَانَتْ تُهْدِيْ لِلنَّبِيِّ صلى الله عليه وسلم فِيْ عُكَّةٍ لَهَا سَمَنًا فَيَأْتِيْهَا بَنُوْهَا فَيَسْأَلُوْنَ الْأُدمَ وَلَيْسَ عِنْدَهُمْ شَيْءٌ فَتَعْمِدُ إِلى الَّذِيْ كَانَتْ تُهْدِيْ فِيْهِ لِلنَّبِيِّ صلى الله عليه وسلم فَتَجِدُ فِيْهِ سَمَنًا فَمَا زَالَ يُقِيْمُ لَهَا أُدَمَ بَيْتِهَا حَتّى عَصَرَتْهُ فَأَتَتِ النَّبِيّ صلى الله عليه وسلم فَقَالَ: "عَصَرْتِيْهَا". قَالَتْ نَعَمْ. قَالَ: " لَوْ تَرَكْتِيْهَا مَا زَالَ قَائِمًا". رَوَاهُ مُسْلِمٌ.

5907. (40) [3/1658-దృఢం]

జాబిర్ (ర) కథనం: మాలిక్ తల్లిగారు ప్రవక్త(స)కు ఒక గిన్నెలో నెయ్యి పంపేవారు. ఆమె పిల్లలు వచ్చి కూర అడిగే వారు. ఆమె వద్ద అటువంటి వస్తువు ఏదీ కానరాక ఆ గిన్నెను చూచి అందులో ఉన్న నెయ్యిని పిల్లలకు ఇచ్చేవారు. ఒకసారి ఆమె ఆ గిన్నెలో ఉన్న నెయ్యినంతా ఉపయోగించుకున్నారు. అంటే అందులో ఉన్న నెయ్యినంతా తీసుకున్నారు. ఆమె ప్రవక్త (స) వద్దకు వచ్చి, ఆ గిన్నెలో శుభం అంతరించటాన్ని గురించి విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) 'ఇందులో ఉన్న నెయ్యినంతా పిండేసావా?' అని అడిగారు. దానికి ఆమె 'అవునని' అన్నారు. దానికి ప్రవక్త (స), 'ఒకవేళ నువ్వు దాన్ని అలాగే ఉంచితే, ఎప్పుడూ అందులో నెయ్యి ఉండేది' అని అన్నారు. (ముస్లిమ్)

٥٩٠٨ - [٤١] (صحيح) (١٦٥٨/٣)

وعَنْ أَنَسٍ قَالَ: قَالَ أَبُوْ طَلْحَةَ لِأُمِّ سُلَيْمٍ لَقَدْ سَمِعْتُ صَوْتَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم ضَعِيْفًا أَعْرِفُ فِيْهِ الْجُوْعَ فَهَلْ عِنْدَكَ مِنْ شَيْءٍ؟ فَأَخْرَجَتْ أَقْرَاصًا مِنْ شَعِيْرٍ ثُمَّ أَخْرَجَت خِمَارًا لَهَا فَلَفَّتِ الْخُبْزَ بِبَعْضِهِ ثُمَّ دَسَّتْهُ تَحْتَ يَدِيْ وَلَاثَتْنِيْ بِبَعْضِهِ ثُمَّ أَرْسَلَتْنِيْ إِلى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: فَذَهَبْتُ بِهِ فَوَجَدْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فِي الْمَسْجِدِ وَمَعَهُ النَّاسُ فَقُمْتُ عَلَيْهِمْ فَقَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَرْسَلَكَ أَبُوْ طَلْحَةَ؟" قُلْتُ نَعَمْ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: لِمَنْ مَعَهُ قُوْمُوْا فَانْطَلَقَ وَانْطَلَقْتُ بَيْنَ أَيْدِيْهِمْ حَتّى جِئْتُ أَبَا طَلْحَةَ فَقَالَ أَبُوْ طَلْحَةَ يَا أُمَّ سُلَيْمٍ قَدْ جَاءَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالنَّاسِ وَلَيْسَ عِنْدَنَا مَا نُطْعِمُهُمْ. فَقَالَتْ اللهُ وَرَسُوْلُهُ أَعْلَمُ. قَالَ: فَانْطَلَقَ أَبُوْ طَلْحَةَ حَتّى لَقِيَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. فَأَقْبَلَ رَسُوْلُ الله صلى الله عليه وسلم وَأَبُوْ طَلْحَةَ مَعَهُ. فَقَالَ رَسُوْلُ الله صلى الله عليه وسلم: هَلُمِّيْ يَا أُمَّ سُلَيْمٍ مَا عِنْدَكَ فَأَتَتْ بِذَلِكَ الْخُبْزِ فَأَمَرَ بِهِ فَفُتَّ وَعَصَرَتْ أُمُّ سُلَيْمٍ عُكَّةً لَهَا فَأَدَمَتْهُ. ثُمَّ قَالَ: فِيْهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مَا شَاءَ اللهُ أَنْ يَقُوْلَ ثُمَّ قَالَ: ائْذَنْ لِعَشَرَةٍ فَأَذِنَ لَهُمْ فَأَكَلُوْا حَتّى شَبِعُوْا ثُمَّ خَرَجُوْا ثُمَّ قَالَ: ائْذَنْ لِعَشَرَةٍ فَأَذِنَ لَهُمْ فَأَكَلُوْا حَتّى شَبِعُوْا ثُمَّ خَرَجُوْا ثُمَّ قَالَ: ائْذَنْ لِعَشَرَةٍ فَأَذِنَ لَهُمْ فَأَكَلُوْا حَتّى شَبِعُوْا ثُمَّ خَرَجُوْا. ثُمَّ أذن لِعَشَرَةٍ فَأَكَلَ الْقَوْمُ كُلُّهُمْ وَشَبِعُوْا وَالْقَوْمُ سَبْعُوْنَ أَوْ ثَمَانُوْنَ رَجُلًا. مُتَّفَقٌ عَلَيْهِ.

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ أَنَّهُ قَالَ: "أَذَنْ لِعَشَرَةٍ "فَدَخَلُوْا فَقَالَ: "كُلُوْا وَسَمُّوْا اللهَ". فَأَكَلُوْا حَتّى فَعَلَ ذَلِكَ بِثَمَانِيْنَ رَجُلًا ثُمَّ أَكَلَ النَّبِيُّ صلى الله عليه وسلم وَأَهْلَ الْبَيْتِ وَتَرَكَ سُؤْرًا.

وَفِيْ رِوَايَةٍ لِلْبُخَارِيِّ قَالَ: "أَدْخِلْ عَلَيَّ عَشَرَةً". حَتّى عَدّ أَرْبَعِيْنَ ثُمَّ أَكَلَ النَّبِيُّ صلى الله عليه وسلم فَجَعَلْتُ أَنْظُرُ هَلْ نَقَصَ مِنْهَا شَيْءٌ؟

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ: ثُمَّ أَخَذَ مَا بَقِيَ فَجَمَعَهُ ثُمَّ دَعَا فِيْهِ بِا لْبَرَكَةِ فَعَادَ كَمَا كَانَ فَقَالَ: "دُوْنَكُمْ هَذَا".

5908. (41) [3/1658-దృఢం]

అనస్ (ర) కథనం: అబూ 'తల్'హా (ర) 'ఉమ్మె సులైమ్‌తో "ప్రవక్త (స) గొంతుక చాలా బలహీనంగా ఉంది. ఆకలితో ఉన్నారని నేననుకుంటున్నాను. మీ దగ్గర తినటానికి ఏమైనా ఉందా?' అని అడిగారు. ఉమ్మె సులైమ్ (ర), 'ఉంది' అన్నారు. ఇలా చెప్పి ఆమె కొన్ని యవ్వ రొట్టెలు తీసుకొని వచ్చి, తన ఓణీలో ఒక వైపు చుట్టి నా చేతిలో పెట్టి రెండవ వైపు భాగాన్ని నా తలపై పగిడిలా చుట్టివేసారు. ఇంకా నన్ను ప్రవక్త(స) వద్దకు పంపారు. నేను ఆ రొట్టెలు తీసుకొని ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. అప్పుడు ప్రవక్త (స) మస్జిద్‌లో కూర్చొని ఉన్నారు. చాలామంది ఆయన చుట్టూ కూర్చొని ఉన్నారు. నేను వారి ముందు నిలబడ్డాను. ప్రవక్త (స) నన్ను 'అబూ 'తల్'హా' నిన్ను పంపించాడా?' అని అడిగారు. నేను 'అవునని' అన్నాను. అతను(స) అక్కడున్న వారితో 'తినటానికి నిలబడండి,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స)

ఇంకా ఇతరులందరూ అబూ 'తల్'హా ఇంటికి బయలు దేరారు. నేను కూడా వారిముందు ముందు నడిచాను. అబూ 'తల్'హా వద్దకు వెళ్ళి, వచ్చినట్టు తెలియ పరచటం జరిగింది. అబూ 'తల్'హా ఉమ్మె సులైమ్‌తో, 'ప్రవక్త (స) వస్తున్నారు, ఆయన వెంట అనుచరులు కూడా ఉన్నారు. అందరికీ తినిపించినంత సరుకు మనవద్ద లేదు,' అని అన్నారు. దానికి ఉమ్మె సులైమ్ 'అల్లాహ్(త) మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు,' అని అన్నారు. అనంతరం అబూ 'తల్'హా స్వాగతం పలకటానికి ఇంటి నుండి బయటకు వచ్చి ప్రవక్త (స)ను కలిసారు. ఆ తరువాత ప్రవక్‌త (స) అబూ 'తల్ 'హా వెంట వచ్చారు. ఆ తరువాత ఉమ్మె సులైమ్! 'మీ దగ్గర ఉన్న రొట్టె తీసుకురండి,' అని అన్నారు. ఆమె తన వద్ద ఉన్న రొట్టెలను తీసుకువచ్చారు. ప్రవక్త (స) అబూ 'తల్'హాను ఆ రొట్టెలను ముక్కలు చేయమని చెప్పారు. రొట్టెలు ముక్కలు చేయబడ్డాయి. ఉమ్మె సులైమ్ గిన్నెలో నుండి నెయ్యి తీసుకొని వచ్చి పెట్టారు. ఆ తర్వాత ప్రవక్త (స) అన్నంలో శుభం కోసం దు'ఆ చేసారు. ఆ తరువాత ప్రవక్త (స) అబూ 'తల్ 'హాతో 10 మందిని భోజనానికి పిలవండి అని అన్నారు. అతను 10 మందిని పిలుచుకు వచ్చారు. వారు కడుపు నిండా తిన్నారు. వారు లేచిన తర్వాత మరో పదిమందిని పిలిచారు. వారూ కడుపు నిండా తిన్నారు. ఆ తరువాత మరో 10 మందిని పిలవమని అన్నారు. వాళ్ళు వచ్చి కడుపునిండా తిని వెళ్ళిపోయారు. ఈ విధంగా అనుచరులందరూ కడుపు నిండా తిన్నారు. అప్పుడు వారి సంఖ్య 70 లేక 80 ఉంటుంది. (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) 10 మందిని పిలవమన్నారు. వాళ్ళు వచ్చారు. ప్రవక్త (స) వారితో 'అల్లాహ్ పేరుతో ప్రారంభించండి,' అని అన్నారు. వారు తిని లేచారు. చివరికి 80 మంది వరకు కడుపునిండా తిన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) మరియు ఇంటివారు తిన్నారు. అయితే భోజనం ఇంకా మిగిలే ఉంది.

బు'ఖారీ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "నా వద్దకు 10 మందిని తీసుకురండి అని ప్రవక్త (స) అన్నారు. ఈ విధంగా ప్రవక్త (స) 40 వరకు లెక్కపెట్టారు. ఆ తరువాత ప్రవక్త(స) తిన్నారు. భోజనం ఏమాత్రం తగ్గనట్టు చూస్తూ ఉండి పోయాను.

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఆ తరువాత మిగిలిన భోజనాన్ని ఒకచోట చేర్చి, మళ్ళీ దు'ఆ చేసారు. భోజనం అంతకు ముందు ఉన్న పరిమాణంలో ఉన్నట్టే ఉంది. అప్పుడు ప్రవక్త (స) "దీన్ని తీసుకొని ఉంచుకొని తినండి," అని అన్నారు.

٥٩٠٩ - [٤٢] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٥٩/٣)

وَعَنْهُ قَالَ: أُتِيَ النَّبِيُّ صلى الله عليه وسلم بِإِنَاءٍ وَهُوَ بِالزَّوْرَاءِ فَوَضَعَ يَدَهُ فِي الْإِنَاءِ فَجَعَلَ الْمَاءُ يَنْبُعُ مِنْ بَيْنَ أَصَابِعِهِ فَتَوَضَّأَ الْقَوْمُ قَالَ قَتَادَةُ: قُلْتُ لِأَنَسٍ: كَمْ كُنْتُمْ؟ قَالَ: ثَلَاثِمِائَةِ أَوْ زَهَاءَ ثَلَاثِمِائَةٍ. مُتَّفَقٌ عَلَيْهِ.

5909. (42) [3/1659-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) 'జౌరాఅ' అనే గ్రామం వెళ్ళి నపుడు, ఆయన వద్దకు ఒక గిన్నె తీసుకు రావటం జరిగింది. ప్రవక్త (స) తన చేతిని అందులో పెట్టారు. ప్రవక్త (స) చేతి వ్రేళ్ళ మధ్య నుండి నీళ్ళు ప్రవహించ సాగాయి. అనంతరం ప్రజలందరూ ఆ నీటితో వు'దూ చేసారు. ఖతాదహ్ (ర) కథనం: నేను అనస్ (ర) ను 'అప్పుడు మీరు ఎంతమంది ఉన్నారు' అని అడిగాను. దానికి అనస్ (ర), '300 లేదా సుమారు 300,' అని సమాధానం ఇచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩١٠ - [٤٣] (صحيح) (١٦٥٩/٣)

وعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كُنَّا نَعُدُّ الْآيَاتِ بِرَكَةً وَأَنْتُمْ تَعُدُّوْنَهَا تَخْوِيْفًا كُنَّا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ سَفَرٍ. فَقَلَّ الْمَاءُ فَقَالَ: "اُطْلُبُوْا فَضْلَةً مِنْ مَاءٍ". فجَاءُوْا بِإِنَاءٍ فِيْهِ مَاءٌ قَلِيْلٌ فَأَدْخَلَ يَدَهُ فِيْ الْإِنَاءِ ثُمَّ قَالَ: "حَيَّ عَلَى الطَّهُوْرِ الْمُبَارَكِ وَالْبَرَكَةِ مِنَ اللهِ". فَلَقَدْ رَأَيْتُ الْمَاءَ يَنْبُعُ مِنْ بَيْنَ أَصَابِعِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. وَلَقَدْ كُنَّا نَسْمَعُ تَسْبِيْحَ الطَّعَامِ وَهُوَ يُؤْكَلُ. رَوَاهُ الْبُخَارِيُّ.

5910. (43) [3/1659-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: మేము మహిమలను శుభానికి కారకాలుగా భావించే వాళ్ళం. మీరు భయపెట్టటానికి కారకాలుగా భావిస్తున్నారు. మేము ఒక ప్రయాణంలో ప్రవక్త (స) వెంట ఉన్నాం. నీళ్ళ కొరత ఏర్పడింది. అప్పుడు ప్రవక్‌త (స) ఎక్కడి నుండైనా కొన్ని నీళ్ళు తీసుకురమ్మని ఆదేశించారు.

అనుచరులు ప్రవక్త (స) వద్దకు చాలా తక్కువగా నీళ్ళు ఉన్న గిన్నెను తీసుకువచ్చారు. ప్రవక్త (స) తన చేతిని అందులో పెట్టారు. ఇంకా, 'రండి! తొందరగా ఈ పరిశుభ్రమైన శుభకరమైన నీటిని తీసుకోండి. ఈ శుభం అల్లాహ్(త) తరఫునుండే అవతరింపజేయ బడింది.' 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) నీళ్ళు ప్రవక్త (స) చేతి వ్రేళ్ళ మధ్య నుండి నీటి ఊటలా ప్రవహించసాగాయి. మేము భోజనం చేసినపుడు అన్నం తస్బీహ్ శబ్దం వినబడేది. (బు'ఖారీ)

٥٩١١ - [٤٤] (صحيح) (١٦٥٩/٣)

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: خَطَبَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فقَالَ: إِنَّكُمْ تَسِيْرُوْنَ عَشِيَّتَكُمْ وَلَيْلَتَكُمْ وَتَأْتُوْنَ الْمَاءَ إِنْ شَاءَ اللهُ غَدًا فَانْطَلَقَ النَّاسُ لَا يَلْوِيْ أَحَدٌ عَلَى أَحَدٍ قَالَ: أَبُوْ قَتَادَةَ فَبَيْنَمَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَسِيْرُ حَتّى ابْهَار اللَّيْلُ فَمَالَ عَنِ الطَّرِيْقِ فَوَضَعَ رَأْسَهُ ثُمَّ قَالَ اِحْفَظُوْا عَلَيْنَا صَلَاتَنَا فَكَانَ أَوَّلَ مَنِ اسْتَيْقَظَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَالشَّمْسُ فِيْ ظَهْرِهِ. ثُمَّ قَالَ: ارْكَبُوْا فَرَكِبْنَا فَسِرْنَا حَتّى إِذَا ارْتَفَعَتِ الشَّمْسُ نَزَلَ ثُمَّ دَعَا بِمِيْضَاةٍ كَانَتْ مَعِيَ فِيْهَا شَيْءٌ مِنْ مَاءٍ. قَالَ: فَتَوَضَّأَ مِنْهَا وُضُوْءًا دُوْنَ وُضُوْءٍ. قَالَ: وَبَقِيَ فِيْهَا شَيْءٌ مِنْ مَاءٍ ثُمَّ قَالَ: اِحْفَظْ عَلَيْنَا مِيْضَأَتَكَ فَسَيَكُوْنُ لَهَا نَبَأٌ ثُمَّ أَذَّنَ بِلَالٌ بِالصَّلَاةِ فَصَلّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم رَكْعَتَيْنِ ثُمَّ صَلّى الْغَدَاةَ وَرَكِبَ وَرَكِبْنَا مَعَهُ فَانْتَهَيْنَا إِلى النَّاسِ حِيْنَ امْتَدَّ النَّهَارُ وَحَمِيَ كُلَّ شَيْءٍ وَهُمْ يَقُوْلُوْنَ: يَا رَسُوْلَ اللهِ هَلَكْنَا وَعَطِشْنَا. فَقَالَ: لَا هُلْكَ عَلَيْكُمْ وَدَعَا بِالْمِيْضَأَةِ فَجَعَلَ يَصُبُّ وَأَبُوْقَتَادَةَ يَسْقِيْهِمْ فَلَمْ يَعْدُ أَنْ رَأَى النَّاسُ مَاءً فِي الْمِيْضَأَةِ تَكَابُّوْا عَلَيْهَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: أَحْسِنُوْا الْمَلَأَ كُلُّكُمْ سَيُرْوَى. قَالَ: فَفَعَلُوْا فَجَعَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَصُبُّ وَأَسْقِيْهِمْ حَتّى مَا بَقِيَ غَيْرِيْ وَغَيْرُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم ثُمَّ صَبَّ. فَقَالَ لِيْ اِشْرَبْ فَقُلْتُ لَا أَشْرَبُ حَتّى تَشْرَبَ يَا رَسُوْلَ اللهِ. قَالَ: إِنَّ سَاقِيَ الْقَوْمِ آخِرُهُمْ شربا. قَالَ: فَشَرِبْتُ وَشَرِبَ. قَالَ: فَأَتَى النَّاسُ الْمَاءَ جَامِّيْنَ رِوَاءً. رَوَاهُ مُسْلِمٌ هٰكَذَا فِيْ صَحِيْحِهِ وَكَذَا فِيْ كِتَابِ الْحَمِيْدِيِّ وَجَامِعِ الْأُصُوْلِ وَزَادَ فِي الْمَصَابِيْحِ بَعْدَ قَوْلِهِ آخِرُهُمْ لَفْظَةَ شُرْبًا.

5911. (44) [3/1659-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) మా ముందు ప్రసంగిస్తూ, "మీరు ఈ రాత్రి మొదటి నుండి చివరి వరకు ప్రయాణిస్తారు. అల్లాహ్ కృప ఉంటే రేపు నీటి దగ్గరకు చేరుకుంటారు," అని అన్నారు. అనంతరం అందరూ బయలు దేరారు. అప్పుడు ఒకర్ని ఇంకొకరు పట్టించు కోకుండా ఉన్నారు. ప్రవక్త (స) కూడా వెళ్ళిపోతున్నారు. అర్ధ రాత్రి కాగానే ప్రవక్త (స) మార్గానికి ఒక ప్రక్క దిగారు. తలగడ వేసుకొని విశ్రాంతి తీసుకున్నారు. ఇంకా, 'మా నమా'జు గురించి గుర్తుంచండి' అని అన్నారు. ఆ తరువాత అందరికంటే ముందు ప్రవక్త (స) మేల్కొన్నారు. అప్పటికి ఎండ వీపుపై పడసాగింది. ఆ తరువాత ప్రవక్త (స) వాహనాలపై ఎక్కండి అన్నారు. మేము ఎక్కి నడవ సాగాము. చివరికి సూర్యుడు చాలా ఎత్తుకు చేరుకున్నాడు. ప్రవక్త (స) వాహనంపై నుండి దిగారు. ప్రవక్త(స) వు'దూ చేసే గిన్నె తెప్పించారు. అది నా దగ్గర ఉంది. అందులో కొన్ని నీళ్ళు మాత్రమే ఉండేవి. ప్రవక్త (స) ఆ నీటి ద్వారా అతి తక్కువ నీటితో వు'దూ చేసారు. గిన్నెలో కొన్ని నీళ్ళు మాత్రమే మిగిలాయి. ప్రవక్త (స) మా కోసం ఆ వు'దూ నీటిని భద్రపరచి ఉంచండి, ఎందుకంటే త్వరలో ఆ గిన్నెకు ఔన్నత్యం లభించబోతుంది. ఆ తరువాత బిలాల్ (ర), ఫజ్ర్ నమా'జు కోసం అజా'న్ ఇచ్చారు. ప్రవక్త (స) రెండు రకాతులు సున్నత్ చదివారు. ఆ తరువాత ఫజ్ర్ నమా'జు చదివించారు. ఆ తర్వాత ప్రవక్త (స) వాహనంపై ఎక్కారు. మేము కూడా ప్రవక్త (స)తో పాటు మా వాహనాలపై ఎక్కాము. మా కంటే ముందుగా దిగి ఉన్నవారి వద్దకు చేరుకున్నాము. అప్పటికి చాలా పొద్దు ఎక్కి ఉంది. ప్రతి వస్తువు వేడిగా ఉంది. ప్రవక్త (స) అనుచరులు, 'ఓ ప్రవక్తా! మనం ఎండ వేడికి నాశనం అయిపోతాము, ఎందుకంటే అందరికీ తీవ్ర దాహంగా ఉంది,' అని అనసాగారు. దానికి ప్రవక్త (స), 'మీరు నాశనం ఎంత మాత్రం కారు,' అని అన్నారు. ప్రవక్త (స) ఆ వు'దూ గిన్నెను తెప్పించారు, ఇంకా ఆ గిన్నెతో నీటిని త్రాపించటం ప్రారంభించారు. అబూ ఖతాదహ్ ప్రజలకు నీళ్ళు త్రాపించటం ప్రారంభించారు. అనుచరులందరూ ఆ గిన్నెలో నుండి నీళ్ళు పడటం చూడగానే ఆ గిన్నెపై విరుచుకుపడ్డారు. అప్పుడు ప్రవక్త (స) నిదానంగా రండి, నీళ్ళు అందరికీ లభిస్తాయి. వెంటనే ప్రజలు నిదానంగా వ్యవహరించారు. ఆ తర్వాత ప్రవక్త (స) నీళ్ళు వేయటం, నేను నీళ్ళు త్రాగించటం

ప్రారంభించాను. చివరికి అందరూ సంతృప్తిగా నీళ్ళు త్రాగారు. నేనూ మరియు ప్రవక్త (స) తప్ప అందరూ నీళ్ళు త్రాగారు. ప్రవక్త (స) నీళ్ళు పోసి నీళ్ళు త్రాగు అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! తమరు త్రాగే వరకు నేను త్రాగలేను,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స) 'ప్రజలకు త్రాగించేవాడు చివరివ్యక్తి అవుతాడు.' అంటే 'ప్రజలకు త్రాపించేవాడు అందరి తరువాత త్రాగుతాడు,' అని అన్నారు. నేను త్రాగాను, ప్రవక్త (స) త్రాగారు. ఆ తరువాత నీరు ఉన్న చోటుకు చేరుకున్నప్పుడు మాలో ప్రతి ఒక్కరూ తృప్తిగా నీళ్ళు త్రాగి, విశ్రాంతి తీసుకొని ఉన్నారు.[26] ('స'హీ'హ్ ముస్లిమ్)

٥٩١٢ - [٤٥] (صحيح) (١٦٦٠/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: لَمَّا كَانَ يَوْمُ غَزْوَةِ تَبُوْكَ أَصَابَ النَّاسَ مَجَاعَةٌ فَقَالَ عُمَرُ: يَا رَسُوْلَ اللهِ اُدْعُهُمْ بِفَضْلِ أَزْوَادِهِمْ ثُمَّ ادْعُ اللهَ لَهُمْ عَلَيْهَا بِالْبَرَكَةِ فَقَالَ: نَعَمْ قَالَ فَدَعَا بِنِطْعٍ فَبُسِطَ ثُمَّ دَعَا بِفَضْلِ أَزْوَادِهِمْ فَجَعَلَ الرَّجُلُ يَجِيْءُ بِكَفِّ ذُرَةٍ وَيَجِيْءُ الْآخَرُ بِكَفِّ تَمْرٍ وَيَجِيْءُ الْآخَرُ بِكِسْرَةٍ حَتَّى اجْتَمَعَ عَلَى النِّطْعِ شَيْءٌ يَسِيْرٌ فَدَعَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالْبَرَكَةِ ثُمَّ قَالَ: خُذُوْا فِي أَوْعِيَتِكُمْ فَأَخَذُوْا فِيْ أَوْعِيَتِهِمْ حَتَّى مَا تَرَكُوْا فِي الْعَسْكَرِ وِعَاءً إِلَّا مَلَؤُوْهُ قَالَ: فَأَكَلُوْا حَتَّى شَبِعُوْا وَفَضِلَتْ فَضْلَةٌ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَأَنِّيْ رَسُوْلُ اللهِ لَا يَلْقَى اللهَ بِهِمَا عَبْدٌ غَيْرَ شَاكٍّ فَيُحْجَبَ عَنِ الْجَنَّةِ". رَوَاهُ مُسْلِمٌ.

5912. (45) [3/1660-దృఢం]

అనస్ (ర) కథనం : ప్రవక్త (స)కు 'జైనబ్ (ర)తో నికా'హ్ జరిగింది. మా తల్లిగారు ఉమ్మె సులైమ్ ఖర్జూరం, నెయ్యి, పనీర్‌లు కలిపి మలీదహ్ చేసి ఒక గిన్నెలో పెట్టి నన్ను అనస్! దీన్ని ప్రవక్త (స) వద్దకు తీసుకొని వెళ్ళు, ఇంకా మా అమ్మ గారు తమరికి పంపించారు అని చెప్పి, ఇంకా నా తరఫున సలామ్ చెప్పు అని చెప్పి పంపారు. అనస్ (ర) ప్రవక్త (స) వద్దకు వెళ్ళి మా అమ్మగారు చెప్పినదంతా చెప్పాను. ప్రవక్త (స) దాన్ని అక్కడ ఉంచు అని పలికి, 'ఫలానా, ఫలానా వ్యక్తులను పిలుచుకు రా, ఇంకా దారిలో నీకు కలసిన వారిని కూడా పిలుచుకు రా,' అని అన్నారు. అనంతరం నేను వెళ్ళాను. పిలవమని చెప్పిన వారిని, నన్ను కలిసిన వారిని పిలుచు కువచ్చాను. నేను ఇంటికి తిరిగి వచ్చి చూస్తే ఇల్లు ప్రజలతో నిండి ఉంది. అనస్ (ర)ను, 'మీరంతా ఎంతమంది ఉన్నారు,' అని ప్రశ్నించడం జరిగింది. దానికి అతను, 'సుమారు 300 మంది,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఆ మలీదహ్‌పై తన చేయిని ఉంచారు. శుభం కోసం దు'ఆ చేసారు. ఆ తరువాత 10 మందిని పిలిచారు. వాళ్ళు అందులో నుండి తినసాగారు. ప్రవక్త (స) వారితో తినే ముందు అల్లాహ్ (త)ను స్మరించండి అని, ప్రతి వ్యక్తి తన ముందు నుండి తినాలని చెబుతూ పోయారు. పది మంది తిని వెళ్ళిన తర్వాత 10 మంది తినటానికి వచ్చేవారు. అందరూ తృప్తిగా తిన్నారు. ఆ తరువాత ప్రవక్త (స), 'అనస్! ఈ గిన్నెను తీసుకో,' అన్నారు. అయితే ఆ గిన్నె తీసినపుడు అందులో మలీదహ్ అధికంగా ఉందో, లేక కంచం ఎత్తినపుడు అందులో అన్నం ఎక్కువగా ఉందో తెలియదు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩١٣ - [٤٦] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٦١/٣)

وَعَنْ أَنَسٍ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم عُرُوْسًا بِزَيْنَبَ فَعَمِدَتْ أُمِّيْ أُمُّ سُلَيْمٍ إِلَى تَمْرٍ وَسَمْنٍ وَأَقِطٍ فَصَنَعَتْ حَيْسًا فَجَعَلَتْهُ فِي تَوْرٍ. فَقَالَتْ: يَا أَنَسُ اِذْهَبْ بِهَذَا إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقُلْ: بَعَثَتْ بِهَذَا إِلَيْكَ أُمِّيْ وَهِيَ تُقْرِئُكَ السَّلَامَ وَتَقُوْلُ إِنَّ هَذَا لَكَ مِنَّا قَلِيْلٌ يَا رَسُوْلَ اللهِ قَالَ: فَذَهَبْتُ فَقُلْتُ: فَقَالَ ضَعْهُ ثُمَّ قَالَ اِذْهَبْ فَادْعُ لِيْ فُلَانًا وَفُلَانًا وَفُلَانًا رِجَالًا سَمَّاهُمْ وَادْعُ مَنْ لَقِيْتَ فَدَعَوْتُ مَنْ سَمَّى وَمَنْ لَقِيْتُ فَرَجَعْتُ فَإِذَا الْبَيْتُ غَاصٌّ بِأَهْلِهِ. قِيْلَ لِأَنَسٍ عَدَدُكُمْ كَانُوْا؟ قَالَ زُهَاءُ ثَلَاثِ مِائَةٍ. فَرَأَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم وَضَعَ يَدَهُ عَلَى تِلْكَ الْحَيْسَةِ وَتَكَلَّمَ بِمَا شَاءَ اللهُ ثُمَّ جَعَلَ يَدْعُوْ عَشَرَةً عَشَرَةً يَأْكُلُوْنَ مِنْهُ وَيَقُوْلُ لَهُمْ: "اُذْكُرُوْا اسْمَ اللهِ وَلْيَأْكُلْ كُلُّ رَجُلٍ مِمَّا يَلِيْهِ". قَالَ: فَأَكَلُوْا حَتَّى شَبِعُوْا. فَخَرَجَتْ طَائِفَةٌ وَدَخَلَتْ طَائِفَةٌ حَتَّى أَكَلُوْا كُلُّهُمْ. قَالَ لِيْ يَا أَنَسُ اِرْفَعْ. فَرَفَعْتُ فَمَا أَدْرِيْ حِيْنَ وَضَعْتُ كَانَ أَكْثَرَ أَمْ حِيْنَ رَفَعْتُ. مُتَّفَقٌ عَلَيْهِ.

5913. (46) [3/1661-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: తబూక్ యుద్ధం నాడు, ప్రజలకు చాలా తీవ్ర ఆకలిగా ఉండేది. అప్పుడు

---

26) వివరణ-5911: తబూక్ అనేది ఒక పట్టణం పేరు. ఇది మదీనహ్ నుండి 465 మైళ్ళ దూరంలో ఉంది. 9వ హిజ్రీ, రజబ్ నెలలో ప్రవక్త (స) యుద్ధం కోసం ఇస్లామీయ సైన్యంతో అక్కడికి వెళ్ళారు. ఇందులో లక్షమంది సైనికులు పాల్గొన్నారు. ఇది ప్రవక్త (స) చివరి యుద్ధం.

'ఉమర్ (ర), 'ప్రవక్తా! తమరు ప్రజలను వారి దగ్గర మిగిలి ఉన్న ఆహారాన్ని తెప్పించి, వాటిపై శుభం కోసం దు'ఆ చేస్తే బాగుణ్ణు' అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'మంచిది,' అని అన్నారు. అనంతరం ప్రవక్త (స) చర్మం చాప తెప్పించారు. దాన్ని పరచటం జరిగింది. ఆ తరువాత ప్రవక్త (స) ప్రజలను వారి మిగిలిన ఆహారా లన్నిటినీ తీసుకు రమ్మని ఆదేశించారు. కొందరు పిడికెడు యవ్వలు, కొందరు పిడికెడు ఖర్జూరాలు కొందరు రొట్టె ముక్కలు తీసుకువచ్చారు. ఈ విధంగా చాపపై కొన్ని వస్తువులు చేర్చటం జరిగింది. ప్రవక్త (స) శుభం కోసం దు'ఆ చేసారు. ఆ తరువాత మీ గిన్నెల్లోకి తీసుకోండి అన్నారు. అనం తరం ప్రజలు తమ తమ ప్లేట్లలో నింపుకున్నారు. సైన్యంలో ఉన్నవారందరూ తమ గిన్నెల్లో, కంచాల్లో నింపుకున్నారు. ఆ తరువాత సైన్యమంతా కడుపు నిండా ఆరగించింది. ఇంకా చాలా అన్నం మిగిలింది. ఆ తరువాత ప్రవక్త (స), 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని, నేను అల్లాహ్(త) ప్రవక్తనని సాక్ష్యం ఇస్తున్నాను. ఎవరైనా ఎటువంటి సందేహం లేకుండా ఈ రెండు విషయాలను విశ్వసిస్తే, స్వీకరిస్తే, అల్లాహ్(త)ను కలుసుకున్నప్పుడు అతడు స్వర్గంలో వెళ్ళకుండా ఆపడం జరగదు,' అని ప్రవచించారు." (ముస్లిమ్)

٥٩١٤ - [٤٧] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٦١/٣)

وَعَنْ جَابِرٍ قَالَ: غَزَوْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَنَا عَلَى نَاضِحٍ لَنَا قَدْ أَعْيَا فَلَا يَكَادُ يَسِيْرُ فَتَلَاحَقَ بِيَ النَّبِيُّ صلى الله عليه وسلم. فَقَالَ لِيْ: مَا لِبَعِيْرِكَ. قُلْتُ : قَدْعَيِي فَتَخَلَّفَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَزَجَرَهُ وَدَعَا لَهُ فَمَا زَالَ بَيْنَ يَدَيِ الْإِبِلِ قُدَّامَهَا يَسِيْرُ فَقَالَ لِيْ كَيْفَ تَرَى بَعِيْرَكَ قَالَ: قُلْتُ بِخَيْرٍ قَدْ أَصَابَتْهُ بَرَكَتُكَ. قَالَ: أَفَتَبِيْعُنِيْهِ بِوُقِيَّةٍ. فَبِعْتُهُ عَلَى أَنْ لِيْ فَقَارَ ظَهْرِهِ حَتّى الْمَدِيْنَةَ فَلَمَّا قَدِمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اَلْمَدِيْنَةُ غَدَوْتُ عَلَيْهِ بِالْبَعِيْرِ فَأَعْطَانِيْ ثَمَنَهُ وَرَدَّهُ عَلَيَّ. مُتَّفَقٌ عَلَيْهِ.

5914. (47) [3/1661-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: నేను ఒక యుద్ధంలో ప్రవక్త (స) వెంట ఉన్నాను. నేను నీళ్ళు తోడే ఒక బలహీన మైన ఒంటెపై కూర్చుని ఉన్నాను. అది చాలా అలసి పోయింది, నడవలేకపోతుంది. ప్రవక్త (స)నన్ను కలిసారు. 'నీ ఒంటెకు ఏమయింది?' అని అడిగారు. దానికి నేను, 'అలసి పోయింది,' అని అన్నాను. అనంతరం ప్రవక్త (స) వెనక్కి తగ్గారు. ప్రవక్త(స) ఒంటెను తోలి, దాని గురించి దు'ఆ చేసారు. వెంటనే ఆ ఒంటె ఒంటెలన్నింటి కంటే ముందు నడిచేది. ఆ తరువాత ప్రవక్త (స), 'నీ ఒంటె ఎలా నడుస్తుందని,' అడిగారు. దానికి నేను, 'బాగా నడుస్తుంది, దానికి మీ శుభవచనాలు తగిలాయి,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స) నాతో, 'ఆ ఒంటెను ఒక 'ఊఖియకి అమ్ము తావా,' అన్నారు. అయితే నేను మదీనహ్ వరకు దానిపై ప్రయాణిస్తాను అనే షరతుతో ప్రవక్త (స)కు అమ్మివేసాను. మదీనహ్ చేరిన తర్వాత ఉదయం నేను ఆ ఒంటెను ప్రవక్త (స) వద్దకు తీసుకొని వెళ్ళాను. ప్రవక్త (స) దాని వెల ఇచ్చారు, ఇంకా ఒంటెను కూడా తిరిగి ఇచ్చివేసారు. (బు'ఖారీ)

٥٩١٥ - [٤٨] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٦٢/٣)

وَعَنْ أَبِيْ حُمَيْدِ السَّاعِدِيِّ قَالَ: خَرَجْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم غَزْوَةَ تَبُوْكَ فَأَتَيْنَا وَادِيَ الْقُرَى عَلَى حَدِيْقَةٍ لِامْرَأَةٍ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أُخْرُصُوْهَا"فَخَرَصْنَاهَا وَخَرَصَهَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَشَرَةَ أَوْسُقٍ وَقَالَ: "أَحْصِيْهَا حَتّى نَرْجِعَ إِلَيْكَ إِنْ شَاءَ اللهُ" .وَانْطَلَقْنَا حَتَّى قَدِمْنَا تَبُوْكَ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "سَتَهُبُّ عَلَيْكُمُ اللَّيْلَةَ رِيْحٌ شَدِيْدَةٌ فَلَا يَقُمْ فِيْهَا أَحَدٌ مِنْكُمْ فَمَنْ كَانَ لَهُ بَعِيْرٌ فَلْيَشُدُّ عِقَالَهُ " فَهَبَّتْ رِيْحٌ شَدِيْدَةٌ. فَقَامَ رَجُلٌ فَحَمَلَتْهُ الرِّيْحُ حَتَّى أَلْقَتْهُ بِجَبَلَيْ طَيِئٍ. ثُمَّ أَقْبَلْنَا حَتّى قَدِمْنَا وَادِيَ الْقُرَى. فَسَأَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: اَلْمَرْأَةَ عَنْ حَدِيْقَتِهَا كَمْ بَلَغَ ثَمَرُهَا فَقَالَتْ: عَشَرَةَ أَوْسُقٍ. مُتَّفَقٌ عَلَيْهِ .

5915. (48) [3/1662-ఏకీభవితం]

అబూ 'హుమైద్ సా'యిదీ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట తబూక్ యుద్ధానికి బయలుదేరాము. మేము ఖురాఅ' లోయలో ఒక మహిళ తోటలోనికి చేరాము. ప్రవక్త (స) "లెక్కపెట్టి చెప్పండి, ఈ తోటలో ఎన్ని పళ్ళు ఉండవచ్చు," అని అన్నారు. మేమందరం తమ తమ అభిప్రాయాల ప్రకారం, '10 వసఖ్‌లు ఉంటాయని' అన్నాం. ఆ తరువాత ఆ మహిళతో, 'నువ్వు వీటిని తూచుకో, మేము మళ్ళీ వస్తాము, ఇన్ షాఅల్లాహ్,' అని ప్రవక్త (స) అన్నారు. అక్కడి నుండి బయలుదేరి మేము తబూక్ చేరుకున్న తరువాత ప్రవక్త (స), 'ఈ రోజు రాత్రి తీవ్రమైన తుఫాను

వస్తుందని,' అన్నారు. అయితే రాత్రిపూట ఎవరూ నిలబడకూడదు. ఒంటె ఉన్నవారు దాన్ని త్రాడుతో గట్టిగా కట్టి వేయాలి,' అని అన్నారు. అనంతరం తీవ్రమైన సుడిగాలి వచ్చింది. ఒక వ్యక్తి నిలబడ్డాడు. సుడిగాలి అతన్ని ఎత్తుకొని పోయి బనూతై వర్గం ఉన్న రెండు కొండల మధ్య విసిరి వేసింది. మేము తబూక్ నుండి తిరిగి మదీనహ్ బయలుదేరి ఖురాఅ' లోయ చేరుకున్నాము. అప్పుడు ప్రవక్త (స) ఆ మహిళతో, 'ఈ తోటలో ఎన్ని పళ్ళు అయ్యాయి,' అని అడిగారు. దానికి ఆ మహిళ, '10 వసఖ్‌ల పళ్ళు ఉన్నాయని,' చెప్పింది.[27] (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩١٦ - [٤٩] (صحيح) (١٦٦٢/٣)

وعَنْ أَبِي ذَرٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّكُمْ سَتَفْتَحُوْنَ مِصْرَ وَهِيَ أَرَضٌ يُسَمَّى فِيْهَا الْقِيْرَاطُ فَإِذَا فَتَحْتُمُوْهَا فَأَحْسِنُوْا إِلى أَهْلِهَا فَإِنَّ لَهَا ذِمَّةً وَرَحِمًا أَوْ قَالَ: ذِمَّةً وَصِهْرًا فَإِذَا رَأَيْتُمْ رَجُلَيْنِ يَخْتَصِمَانِ فِي مَوْضِعِ لَبِنَةٍ فَاخْرُجْ مِنْهَا". قَالَ: فَرَأَيْتُ عَبْدَ الرَّحْمنِ بْنِ شُرَحْبِيْلَ بْنِ حَسَنَةَ وَأَخَاهُ يَخْتَصِمَانِ فِي مَوْضِعِ لَبِنَةٍ فَخَرَجْتُ مِنْهَا. رَوَاهُ مُسْلِمٌ.

5916. (49) [3/1662-దృఢం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అతి త్వరలో మీరు ఈజిప్టును జయిస్తారు. అక్కడ ఖీరా'త్ ఉంది. మీరు ఈజిప్టును జయిస్తే అక్కడి ప్రజల పట్ల మంచిగా వ్యవహరించాలి. ఎందుకంటే వారికి రక్షణ ఉంది. వారితో బంధుత్వం ఉంది. లేదా వారికి రక్షణ ఉంది, వారితో మేనరికం సంబంధం ఉంది," అని అన్నారు. కాని మీరు ఇద్దరు వ్యక్తులు ఒక్క ఇటుకంత స్థలం విషయంలో వివాద పడితే, మీరు అక్కడి నుండి వెళ్ళి పోవాలి. అబూ జ'ర్ (ర) నేను అబ్దుర్ర'హ్మాన్ బిన్ షర్‌జీల్ బిన్ 'హసనహ్ మరియు అతని సోదరుడు రబీ'అహ్‌ను ఒక్క ఇటుకంత స్థలం విషయంలో వివాదపడుతుండగా చూసాను. వెంటనే నేను అక్కడి నుండి వెళ్ళిపోయాను," అని అన్నారు.[28] (ముస్లిమ్)

٥٩١٧ - [٥٠] (صحيح) (١٦٦٣/٣)

وعَنْ حُذَيْفَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "فِيْ أَصْحَابِيْ وَفِيْ رِوَايَةٍ قَالَ: فِيْ أُمَّتِيْ اِثْنَا عَشَرَ مُنَافِقًا لَا يَدْخُلُوْنَ الْجَنَّةَ وَلَا يَجِدُوْنَ رِيْحَهَا حَتَّى يَلِجَ الْجَمَلُ فِي سَمِّ الْخِيَاطِ. ثَمَانِيَةٌ مِنْهُمْ تَكْفِيْهِمُ الدُّبَيْلَةُ سِرَاجٌ مِنْ نَارٍ يَظْهَرُ فِيْ أَكْتَافِهِمْ حَتَّى تَنْجُمَ فِيْ صُدُوْرِهِمْ". رَوَاهُ مُسْلِمٌ.

وَسَنَذْكُرُحَدِيْثَ سَهْلِ بْنِ سَعْدٍ: "لَأُعْطِيَنَّ هَذِهِ الرَّايَةَ غَدًا" فِيْ "بَابِ مَنَاقِبِ عَلِيٍ" رَضِيَ اللهُ عَنْهُ. وَحَدِيْثُ جَابِرٍ "مَنْ يَصْعَدُ الثَّنِيَّةَ" فِيْ "بَابِ جَامِعِ الْمَنَاقِبِ" إِنْ شَاءَ اللهُ تَعَالى.

5917. (50) [3/1663-దృఢం]

'హుజైఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచరుల్లో, మరో ఉల్లేఖనంలో నా అనుచర సమాజంలో 12 మంది కపటాచారులు ఉంటారు. సూది రంధ్రం నుండి ఒంటె వెళ్ళనంతవరకు వాళ్ళు స్వర్గంలో ప్రవేశించలేరు. ఇంకా స్వర్గ సువాసనను కూడా పొందలేరు. వీరిలో 8 మందిని దబీల సంహరిస్తుంది. దబీల అంటే ఒక అగ్ని జ్వాల. అది వారి భుజాలపై పుట్టుతుంది. రొమ్ము భాగం వైపుకు వస్తుంది.[29] (ముస్లిమ్)

---

27) వివరణ-5915: ఈ 'హదీసు'లో ప్రవక్త (స) యొక్క మూడు మహిమలు ప్రస్తావించబడ్డాయి. 1. చెట్టుపై ఉన్న పళ్ళను సరిగ్గా నిర్ధారించారు. 2.తుఫాను గాలి 3. ప్రవక్త (స) మాట వినకుండా నిలబడిన వ్యక్తిని సుడిగాలి విసిరిపారేసింది.

28) వివరణ-5916: ఖీరా'త్ ఒక నాణెం పేరు. ఇది ఒక దీనారుకు 24వ వంతు. ఖీరాత్ ప్రస్తావన ఎందుకు వచ్చిం దంటే ఇక్కడి ప్రజలు చాలా నీచులు. దీని చిహ్నం ఏమిటంటే, వారి నాలుకపై ఖీరాత్ మాత్రమే ఉండేది. ఈజిప్టు ప్రజల పట్ల మంచిగా ప్రవర్తించాలంటే, దీనికి రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. ఒకటి ప్రవక్త (స) కుమారుడు ఇబ్రాహీమ్ బానిసరాలు మారియ ఖిబ్తియహ్ గర్భం నుండి జన్మించారు. ఈమె ఈజిప్టుకు చెందినది. ఈవిధంగా ఈజిప్టు వారు ప్రవక్త (స)కు మామ తరఫు వారవుతారు. రెండవది, ఇస్మా'యీల్ (అ) తల్లి ఈజిప్టుకు చెందినవారు. అందువల్ల ఈజిప్టు వారి పట్ల మంచిగా ప్రవర్తించమన్నారు. ఈజిప్టు 'ఉమర్ (ర) కాలంలో జయించడం జరిగింది. అబూ జ'ర్ (ర) అక్కడ ఉన్న కాలంలో ఇద్దరు వ్యక్తులు ఒక్క ఇటుకంత ప్రదేశాన్ని గురించి వివాదపడటం చూసారు. వెంటనే ఈజిప్టు వదలి వెళ్ళి పోయారు.

29) వివరణ-5917: అంటే వారిలో 8 మంది ప్లేగు వ్యాధితో మరణిస్తారు. దుబుల్ అంటే కష్టం, ఆపద అని కూడా అర్థం వస్తుంది.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٥٩١٨ - [٥١] (صحيح) (١٦٦٣/٣)

عَنْ أَبِيْ مُوْسَى قَالَ: خَرَجَ أَبُوْ طَالِبٍ إِلى الشَّامِ وَخَرَجَ مَعَهُ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ أَشْيَاخٍ مِنْ قُرَيْشٍ فَلَمَّا أَشْرَفُوْا عَلَى الرَّاهِبِ هَبَطُوْا فَحَلُّوْا رِحَالَهُمْ فَخَرَجَ إِلَيْهِمُ الرَّاهِبُ وَكَانُوْا قَبْلَ ذٰلِكَ يَمُرُّوْنَ بِهِ فَلَا يَخْرُجُ إِلَيْهِمْ. قَالَ: فَهُمْ يَحُلُّوْنَ رِحَالَهُمْ فَجعَلَ يَتَخَلَّلُهُمُ الرَّاهِبُ حَتّٰى جَاءَ فَأَخَذَ بِيَدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. قَالَ: هٰذَا سَيِّدُ الْعَالَمِيْنَ هٰذَا رَسُوْلُ رَبِّ الْعَالَمِيْنَ يَبْعَثُهُ اللهُ رَحْمَةً لِلْعَالَمِيْنَ. فَقَالَ لَهُ: أَشْيَاخٌ مِنْ قُرَيْشٍ مَا عِلْمُكَ. فَقَالَ: إِنَّكُمْ حِيْنَ أَشْرَفْتُمْ مِنَ الْعَقَبَةِ لَمْ يَبْقَ شَجَرٌ وَلَا حَجَرٌ إِلَّا خَرَّ سَاجِدًا وَلَا يَسْجُدَانِ إِلَّا لِنَبِيٍّ وَإِنِّيْ أَعْرِفُهُ بِخَاتَمِ النُّبُوَّةِ أَسْفَلَ مِنْ غُضْرُوْفِ كَتِفِهِ مِثْلَ التُّفَّاحَةِ ثُمَّ رَجعَ فَصنَعَ لَهُمْ طَعَامًا. فَلَمَّا أَتَاهُمْ بِهِ وَكَانَ هُوَ فِيْ رَعْيَةِ الْإِبِلِ. فَقَالَ: أَرْسِلُوْا إِلَيْهِ فَأَقْبَلَ وَعَلَيْهِ غَمَامَةٌ تُظِلُّهُ. فَلَمَّا دَنَا مِنَ الْقَوْمِ وَجَدَهُمْ قَدْ سَبَقُوْهُ إِلى فَيْءِ الشَّجَرَةِ. فَلَمَّا جَلَسَ مَالَ فَيْءُ الشَّجَرَةِ عَلَيْهِ. فَقَالَ: أُنْظُرُوْا إِلَى فَيْءِ الشَّجَرَةِ مَالَ عَلَيْهِ. فَقَالَ أَنْشُدُكُمْ بِاللهِ أَيُّكُمْ وَلِيُّهُ. قَالُوْا أَبُوْ طَالِبٍ فَلَمْ يَزَلْ يُنَاشِدُهُ حَتّٰى رَدَّهُ أَبُوْ طَالِبٍ وَبَعَثَ مَعَهُ أَبُوْ بَكْرٍ بِلَالًا وَزَوَّدَهُ الرَّاهِبُ مِنَ الْكَعْكِ وَالزَّيْتِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

5918. (51) [3/1663-దృఢం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: అబూ 'తాలిబ్ సిరియా వెళ్ళారు. ప్రవక్త (స) మరికొందరు ఖురైష్ ప్రముఖులు ఆయనతో వెళ్ళారు. ఒక క్రైస్తవ పండితుని (రాహిబ్) వద్దకు వెళ్ళారు. అతని పేరు బు'హైరహ్. అందరూ తమ తమ మావటీలు విప్పివేసారు. ఆ క్రైస్తవ పండితుడు వారిని కలవడానికి వచ్చాడు. అంతకు ముందు ఎన్నడూ వారు అటుగా వచ్చి అతని వద్ద బస చేసినపుడు కలవడానికి రాలేదు. ఉల్లేఖనకర్త కథనం: ప్రజలు తమ ఒంటెల మావటిలు విప్పుతున్నారు. ఆ క్రైస్తవ పండితుడు వారిలో ఎవరినో వెతుకుతున్నాడు. చివరికి అతను ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. ప్రవక్త (స) చేయి పట్టుకొని, 'ఇతడే సర్వ లోక నాయకుడు, ఇతడే సమస్త లోకాల ప్రభువు యొక్క ప్రవక్త, అల్లాహ్ (త) సర్వ మానవాళి కొరకు కారుణ్యంగా పంపింది ఇతన్నే,' అని అన్నాడు. ఖురైష్ ప్రముఖులు నీకెలా తెలుసు,' అని అతన్ని అడిగారు. దాని కతడు, 'మీరు కొండపై నుండి దిగుతున్నప్పుడు చెట్లు, రాళ్ళు సజ్దా చేయసాగాయి. చెట్లు, రాళ్ళు మహాప్రవక్తకు తప్ప మరెవరికీ సజ్దా చేయవు. అంతే కాదు, ఇతన్ని నేను దైవదౌత్య ముద్ర ద్వారా కూడా గుర్తించాను. అది అతని భుజం ఎముక క్రింద ఏపిల్ పండులా ఉంది.' ఆ తరువాత ఆ పండితుడు తిరిగి వెళ్ళి పోయాడు. ఆ బిడారు వారందరి కొరకు భోజనం తయారు చేసి తెచ్చాడు. అతడు వచ్చినపుడు ప్రవక్త (స) ఒంటెను మేపటానికి వెళ్ళి ఉన్నారు. అప్పుడు ఆ పండితుడు, 'అతన్ని పిలుచుకు రండి,' అని అన్నాడు. అనంతరం ప్రవక్త (స) వచ్చారు. ప్రవక్త (స)పై ఒక మేఘం నీడ కల్పించి ఉంది. ప్రజల వద్దకు వచ్చి చూసేసరికి ప్రజలు చెట్టునీడ క్రింద కూర్చున్నారు. మరెక్కడా నీడలేదు. ప్రవక్త (స) నీడ లేనిచోట కూర్చోగానే చెట్టు అతని వైపు వంగింది. అది చూచిన పండితుడు, 'ఈ చెట్టు నీడను చూడండి అతని వైపు వంగి పోయింది.' ఆ తరువాత ఆ వ్యక్తి, 'అల్లాహ్(త) సాక్షి! మీలో ఇతని సంరక్షకులెవరు?' అని అన్నాడు. దానికి ప్రజలు, 'అబూ 'తాలిబ్,' అని అన్నారు. ఆ పండితుడు అతనితో, 'ఇతన్ని మక్కహ్ పంపి వేయండి,' అని అన్నాడు. అనంతరం అబూ 'తాలిబ్ ప్రవక్త (స)ను మక్కహ్ పంపివేశారు. అబూ బకర్ (ర) ప్రవక్త (స)వెంట బిలాల్‌ను పంపించారు. ఇంకా ఆ పండితుడు ప్రవక్త (స) కోసం రొట్టె, నెయ్యి, ప్రయాణ సద్దెనూ ఇచ్చాడు.[30] (తిర్మిజి')

٥٩١٩ - [٥٢] (لم تتم دراسته) (١٦٦٤/٣)

وَعَنْ عَلِيِ بْنِ أَبِيْ طَالِبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنْتُ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم بِمَكَّةَ فَخَرَجْنَا فِيْ بَعْضِ نَوَاحِيْهَا فَمَا اسْتَقْبَلَهُ جَبَلٌ وَلَا شَجَرٌ إِلَّا وَهُوَ يَقُوْلُ: السَّلَامُ عَلَيْكَ يَا رَسُوْلَ اللهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ

5919. (52) [3/1664-అపరిశోధితం]

'అలీ బిన్ అబీ 'తాలిబ్ (ర) కథనం: నేను మక్కహ్‌లో ప్రవక్త (స) వెంట ఉన్నాను. ఒకరోజు మేము మక్కహ్ చుట్టు ప్రక్కల ప్రాంతంలోనికి వెళ్ళాము. దారిలో కనబడే రాళ్ళు, చెట్లు అస్సలాము అలైక యా రసూలుల్లాహ్ అని పలికాయి. (తిర్మిజి', దార్మీ)

---

30) వివరణ-5918: పండితులు జ'జ్రీ ఈ 'హదీసు'ను ప్రామాణికమైనదిగా పేర్కొన్నారు. ఈ 'హదీసు'లో అబూ బకర్ (ర) ప్రస్తావన నుండి చివరి వరకు ఉన్నదంతా ఉల్లేఖన కర్త పొరపాటు, హాఫిజ్ ఇబ్నె 'హజర్ ఈ 'హదీసు' ఉల్లేఖన కర్తల గురించి వారందరూ సత్యవంతులేనని పేర్కొన్నారు.

٥٩٢٠ - [٥٣] (صحيح) (١٦٦٤/٣)

وعَنْ أَنَسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم أُتِيَ بِالْبُرَاقِ لَيْلَةَ أُسْرِيَ بِهِ مُلْجَمًا مُسْرَجًا فَاسْتَصْعَبَ عَلَيْهِ. فَقَالَ لَهُ جِبْرِيْلُ: أَبِمُحَمَّدٍ تَفْعَلُ هٰذَا؟ قَالَ: فَمَا رَكِبَكَ أَحَدٌ أَكْرَمُ عَلَى اللهِ مِنْهُ قَالَ: فَارْفَضَّ عَرَقًا. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ هٰذَا حَدِيْثٌ غَرِيْبٌ.

5920. (53) [3/1664-దృఢం]

అనస్ (ర) కథనం: మే'అరాజ్ రాత్రి ప్రవక్త (స) కోసం బుర్రాఖ్ తీసుకురావటం జరిగింది. దానికి జీను, కళ్ళెం చేర్చి ఉన్నాయి. ప్రవక్త (స) దానిపై ఎక్కదలచు కున్నప్పుడు అది వయ్యారంగా కదలసాగింది. ప్రవక్త (స)కు దానిపై ఎక్కటం కష్టం అయిపోయింది. అప్పుడు జిబ్రీల్ బుర్రాఖ్‌తో, "నువ్వు ము'హమ్మద్ పట్ల ఇలా ప్రవర్తిస్తావా? ఇప్పటి వరకు అతని కంటే ఉత్తమ వ్యక్తి నీపై ఎక్కలేదు." అది విని ఆ బుర్రాఖ్ సిగ్గుతో చెమటలు కక్కింది. (తిర్మిజి' / ఏకోల్లేఖనం)

٥٩٢١ - [٥٤] (ضعيف) (١٦٦٤/٣)

وعَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَمَّا انْتَهَيْنَا إِلَى بَيْتِ الْمُقْدِسِ. قَالَ: جِبْرَيْلُ بِأَصْبَعِهِ فَخَرَقَ بِهَا الْحَجَرَ فَشَدَّ بِهِ الْبُرَاقَ". رَوَاهُ التِّرْمِذِيُّ .

5921. (54) [3/1664-బలహీనం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మేము మే'అరాజ్ రాత్రి బైతుల్ ముఖద్దస్ చేరిన తర్వాత జిబ్రీల్ (అ) తన వేలితో సైగ చేసారు. ఆ సైగ ద్వారా రాతి బండలో కన్నం అయ్యింది. బుర్రాఖ్‌ను దానికి కట్టివేసారు." (తిర్మిజి')

٥٩٢٢ - [٥٥] (صحيح لشواهده) (١٦٦٤/٣)

وعَنْ يَعْلَى بْنِ مُرَّةَ الثَّقَفِيِّ قَالَ: ثَلَاثَةُ أَشْيَاءَ رَأَيْتُهَا مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بَيْنَا نَحْنُ نسِيرُ مَعَهُ إِذْ مَرَرْنَا بِبَعِيْرٍ يُسْنَى عَلَيْهِ. فَلَمَّا رَآهُ الْبَعِيْرُ جَرْجَرَ فَوَضَعَ جِرَانَهُ فَوَقَفَ عَلَيْهِ النَّبِيُّ صلى الله عليه وسلم. فَقَالَ أَيْنَ صَاحِبُ هٰذَا الْبَعِيْرِ فَجَاءَهُ. فَقَالَ: بِعْنِيْهِ. فَقَالَ: بَلْ نَهَبُهُ لَكَ يَا رَسُوْلَ اللهِ. وَإِنَّهُ لِأَهْلِ بَيْتٍ مَا لَهُمْ مَعِيْشَةٌ غَيْرُهُ. قَالَ أَمَّا إِذْ ذَكَرْتَ هٰذَا مِنْ أَمْرِهِ فَإِنَّهُ شَكَا كَثْرَةَ الْعَمَلِ وَقِلَّةَ الْعَلَفِ فَأَحْسِنُوْا إِلَيْهِ. قَالَ: ثُمَّ سِرْنَا فَنَزَلْنَا مَنْزِلًا فَنَامَ النَّبِيُّ صلى الله عليه وسلم. فَجَاءَتْ شَجَرَةٌ تَشُقُّ الْأَرْضَ حَتّٰى غَشِيَتْهُ. ثُمَّ رَجَعَتْ إِلَى مَكَانِهَا فَلَمَّا اسْتَيْقَظَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ذَكَرْتُ لَهُ. فَقَالَ هِيَ شَجَرَةٌ اِسْتَأْذَنَتْ رَبَّهَا عَزَّ وَجَلَّ أَنْ تُسَلِّمَ عَلَى رَسُوْلِ الله صلى الله عليه وسلم. فَأَذِنَ لَهَا. قَالَ ثُمَّ سِرْنَا فَمَرَرْنَا بِمَاءٍ فَأَتَتْهُ امْرَأَةٌ بِابْنٍ لَهَا بِهِ جِنَّةٌ. فَأَخَذَ النَّبِيُّ صلى الله عليه وسلم بِمَنْخَرِهِ. فَقَالَ: أُخْرُجْ إِنِّيْ مُحَمَّدٌ رَسُوْلُ اللهِ. قَالَ ثُمَّ سِرْنَا فَلَمَّا رَجَعْنَا مَرَرْنَا بِذٰلِكَ الْمَاءِ فَسَأَلَهَا عَنِ الصَّبِيِّ. فَقَالَتْ: وَالَّذِيْ بَعَثَكَ بِالْحَقِّ مَا رَأَيْنَا مِنْهُ رَيْبًا بَعْدَكَ. رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

5922. (55) [3/1664-సాక్షులచే దృఢం]

య'అలా బిన్ ముర్రహ్ స'ఖఫీ (ర) కథనం: నేను ఒకే ప్రయాణంలో ప్రవక్త (స) మూడు మహిమలను చూచాను. అది ఎలా అంటే, మేము ప్రవక్త (స) వెంట వెళుతున్నాము. అకస్మాత్తుగా నీరులాగే ఒంటె ప్రక్క నుండి వెళ్ళడం జరి గింది. ఒంటె ప్రవక్త (స)ను చూచి అరవసాగింది. ఆ తరు వాత తన మెడను నేలపై పరచివేసింది. ప్రవక్త (స) ఒంటె దగ్గర నిలబడి ఒంటె యజమాని ఎవరని అడిగారు. యజ మాని ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. ప్రవక్త (స) అతనితో 'ఈ ఒంటెను నాకు అమ్మివేయండి,' అని అన్నారు. దానికి యజమాని, 'ఓ ప్రవక్తా! ఈ ఒంటె యజమానికి ఇది తప్ప మరో ఆదాయం లేదు, అయినా మేము తమకు కానుకగా ఇచ్చివేస్తాం,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), "పరిస్థితి ఇలా ఉంటే నేను దాన్ని కొనను. ఒంటె, 'పని అధికంగా ఉందని, ఆహారం చాలటం లేదని ఫిర్యాదు చేస్తుంది.' నువ్వు దానిపట్ల మంచిగా ప్రవర్తించు," అని అన్నారు. ఆ తరువాత మేము ముందుకు సాగాము. ఒకచోట దిగి విశ్రాంతి తీసుకుం టున్నాము. ప్రవక్త (స) నిద్రపోయారు. ఒక చెట్టు భూమిని చీల్చుతూ వచ్చింది. ప్రవక్త (స)పై నీడ కల్పించింది. ఆ తరువాత అది తన స్థానానికి వెళ్ళిపోయింది. ప్రవక్త (స) మేల్కొన్న తరువాత నేను జరిగింది ప్రస్తావించాను. అప్పుడు ప్రవక్త (స) ఈ చెట్టు తన ప్రభువును ప్రవక్త (స)కు సలామ్‌చేసే అనుమతికోరింది. అల్లాహ్(త) దానికి అనుమతి ఇచ్చాడు. ఆ తరువాత మేము ముందుకు వెళ్ళసాగాము. ఒక కాలువ అక్కడ ప్రవహిస్తోంది. అంటే అక్కడ జన సంచారం ఉంది. ఒక స్త్రీ తన కొడుకును తీసుకొని ప్రవక్త (స) వద్దకు వచ్చింది. ఆమె కొడుకు మానసిక వ్యాధికి గురై ఉన్నాడు. ప్రవక్త (స) ఆ అబ్బాయి ముక్కు పట్టుకొని, "బయటకు పో, నేను ము'హమ్మద్‌ను, అల్లాహ్(త) ప్రవక్తను," అని అన్నారు. ఆ తరువాత మేము ముందుకువెళ్ళాం.

తిరుగు ప్రయాణంలో మళ్ళీ అక్కడకు వచ్చిన తర్వాత ప్రవక్త (స) ఆ మహిళను అతని కొడుకు గురించి అడిగారు. దానికి ఆమె, "మిమ్మల్ని సత్యం ఇచ్చి పంపిన అల్లాహ్(త) సాక్షి! తమరు వెళ్ళిన తర్వాత వాడికి ఎటువంటి రోగం లేదు. రోగం అంతా పోయింది." (షర్'హుస్సున్నహ్)

٥٩٢٣ - [٥٦] (ضعيف) (١٦٦٥/٣)

وعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: إِنَّ امْرَأَةً جَاءَتْ بِابْنٍ لَهَا إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَتْ يَارَسُوْلَ اللهِ إِنَّ ابْنِيْ بِهِ جُنُوْنٌ وَإِنَّهُ لَيَأْخُذُهُ عِنْدَ غَدَائِنَا وَعَشَائِنَا(فَيَخْبِثُ عَلَيْنَا) فَمَسَحَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم صَدْرَهُ وَدَعَا فَثَعَّ ثَعَّةً وَخَرَجَ مِنْ جَوْفِهِ مِثْلَ الْجَرْوِ الْأَسْوَدِ يَسْعَى. رَوَاهُ الدَّارِمِيّ.

5923. (56) [3/1665-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒక స్త్రీ తన కొడుకును తీసు కొని ప్రవక్త (స) వద్దకు వచ్చింది. 'ఓ ప్రవక్తా! నా కొడుక్కు పిచ్చి పట్టింది. మధ్యాహ్నం, రాత్రి వస్తుంది అని' విన్నవించు కుంది. ప్రవక్త (స) ఆ యువకుని గుండెపై చేత్తో నిమిరారు. ఇంకా ప్రార్థించారు. వెంటనే ఆ యువకుడు వాంతి చేసు కున్నాడు. ఆ యువకుని కడుపులో నుండి నల్లని కుక్క పిల్ల వంటి వస్తువు బయటకు వచ్చింది. చాలా వేగంగా పారి పోయింది. (దార్మీ)

٥٩٢٤ - [٥٧] (صحيح) (١٦٦٥/٣)

وعَنْ أَنَسٍ قَالَ جَاءَ جِبْرَيْلُ إِلى النَّبِيِّ صلى الله عليه وسلم وَهُوَ جَالِسٌ حَزِيْنٌ وَقَدْ تَخضب بِالدَّمِ مِنْ فِعْلِ أَهْلِ مَكَّةَ مِنْ قُرَيْشٍ. فَقَالَ: جِبْرِيْلُ يَا رَسُوْلَ اللهِ هَلْ تُحِبُّ أَنْ نُرِيَكَ آيَةً. قَالَ: نَعَمْ. فَنَظَرَ إِلى شَجَرَةٍ مِنْ وَرَائِهِ. فَقَالَ: أُدْعُ بِهَا فَدَعَا بِهَا فَجَاءَتْ وَقَامَتْ بَيْنَ يَدَيْهِ. فَقَالَ: مُرْهَا فَلْتَرْجِعْ فَأَمَرَهَا فَرَجَعَتْ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: حَسْبِيْ حَسْبِيْ. رَوَاهُ الدَّارِمِيُّ.

5924. (57) [3/1665-దృఢం]

అనస్ (ర) కథనం: జిబ్రీల్ (అ) ప్రవక్త (స) వద్దకు వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) విచారంగా కూర్చొని ఉన్నారు. మక్కహ్ ప్రజల హింసకు గురై రక్తసిక్తమై ఉన్నారు. జిబ్రీల్ (అ), 'ఓ దైవప్రవక్తా! నేనొక మహిమ తమరికి చూపెట్టనా,' అని అన్నారు. 'చూపెట్టండి,' అని ప్రవక్త (స) అన్నారు. జిబ్రీల్ (అ) తన వెనుక ఉన్న చెట్టును చూపి, ప్రవక్త (స)తో, 'ఈ చెట్టును పిలవండి,' అని అన్నారు. ప్రవక్త (స) ఆ చెట్టును పిలిచారు. వెంటనే ఆ చెట్టు ప్రవక్త (స) ముందుకు వచ్చి నిలబడింది. అప్పుడు జిబ్రీల్ (అ), 'ఇప్పుడు దాన్ని తిరిగి వెళ్ళమని ఆదేశించండి,' అని అన్నారు. ప్రవక్త (స) ఆదేశించగానే అది తిరిగి వెళ్ళిపోయింది. అప్పుడు ప్రవక్త (స), 'ఇది నాకు చాలు, ఇది నాకు చాలు,' అని అన్నారు. (దార్మీ)

٥٩٢٥ - [٥٨] (صحيح) (١٦٦٦/٣)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كُنَّا مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ سَفَرٍ فَأَقْبَلَ أَعْرَابِيٌّ فَلَمَّا دَنَا مِنْهُ قَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: تَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ: قَالَ: وَمَنْ يَشْهَدُ عَلَى مَا تَقُوْلُ؟ قَالَ: "هَذِهِ السَّلَمَةُ". فَدَعَاهَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ بِشَاطِئِ الْوَادِيْ فَأَقْبَلَتْ تَخُدُّ الْأَرْضَ حَتّى قَامَتْ بَيْنَ يَدَيْهِ فَاسْتَشْهَدَهَا ثَلَاثًا فَشَهِدَتْ ثَلَاثًا أَنَّهُ كَمَا قَالَ: ثُمَّ رَجَعَتْ إِلَى مَنْبَتِهَا. رَوَاهُ الدَّارِمِيُّ .

5925. (58) [3/1666-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ఒక ప్రయాణంలో మేము ప్రవక్త (స) వెంట ఉన్నాం. ఒక పల్లెవాసి వచ్చాడు. అతడు దగ్గరకు రాగానే ప్రవక్త (స) అతన్ని, "అల్లాహ్ (త) తప్ప ఆరాధనకు ఎవరూ అర్హులు కారని, ము'హమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం ఇవ్వగలవా?" అని అన్నారు. ఆ బదూ, 'మరెవరైనా దీనికి సాక్ష్యం ఇస్తారా,' అని అడిగాడు. దానికి ప్రవక్త (స), 'ఈ జిల్లేడు చెట్టు సాక్ష్యం ఇస్తుంది,' అని చెప్పి ప్రవక్త (స) ఆ చెట్టును పిలిచారు. ప్రవక్త (స) లోయ అంచు వద్ద నిలబడి ఉన్నారు. ఆ చెట్టు భూమిని చీల్చుతూ వచ్చి ప్రవక్త (స) ముందు నిలబడింది. ప్రవక్త (స) ఆ చెట్టును మూడుసార్లు సాక్ష్యం ఇవ్వమని కోరారు. ఆ చెట్టు మూడు సార్లు సాక్ష్యం ఇచ్చింది. ఇంకా, "వాస్తవం ప్రవక్త (స) చెప్పినట్టే ఉంది," అని పలికి తన చోటుకు చేరుకుంది. (దార్మీ)

٥٩٢٦ - [٥٩] (صحيح) (١٦٦٦/٣)

وعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: جَاءَ أَعْرَابِيٌّ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: بِمَا أَعْرِفُ أَنَّكَ نَبِيٌّ؟ قَالَ: "إِنْ دَعَوْتُ هَذَا

الْعِذْقَ مِنْ هَذِهِ النَّخْلَةِ يَشْهَدُ أَنِّيْ رَسُوْلُ اللهِ". فَدَعَاهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَجَعَلَ يَنْزِلُ مِنَ النَّخْلَةِ حَتّى سَقَطَ إِلى النَّبِيِّ صلى الله عليه وسلم. ثُمَّ قَالَ: "اِرْجِعْ". فَعَادَ فَأَسْلَمَ الْأَعْرَابِيُّ. رَوَاهُ التِّرْمِذِيُّ وَصَحَّحَهُ.

5926. (59) [3/1666-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒక బదూ ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'మీరు దైవప్రవక్తలని నాకెలా తెలుస్తుంది?' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'నేనిప్పుడే ఖర్జూరం చెట్టుపై ఉన్న ఖర్జూరాల గుత్తిని పిలుస్తాను. అది నేను అల్లాహ్ (త) ప్రవక్తనని సాక్ష్యం ఇస్తుంది,' అని అన్నారు. అనంతరం ప్రవక్త (స), ఆ ఖర్జూరాల గుత్తిని పిలిచారు. ఆ ఖర్జూరాల గుత్తి చెట్టు నుండి వేరై దిగసాగింది. ప్రవక్త (స) వద్దకు వచ్చి పడింది. ఆ తరువాత ప్రవక్త (స) దాన్ని వెళ్ళమని ఆదేశించగా, అది తిరిగి వెళ్ళిపోయింది. అది చూచి ఆ ఆ బదూ ఇస్లామ్ స్వీకరించాడు. (తిర్మిజి')

٥٩٢٧ - [٦٠] (صحيح) (١٦٦٦/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: جَاءَ ذِئْبٌ إِلى رَاعِيْ غَنَمٍ فَأَخَذَ مِنْهَا شَاةً فَطَلَبَهُ الرَّاعِيْ حَتّى اِنْتَزَعَهَا مِنْهُ. قَالَ: فَصَعِدَ الذِّئْبُ عَلَى تَلّ فَأَقْعَى وَاسْتَذْفَرَ. فَقَالَ: عَمِدْتُ إِلى رِزْقٍ رَزَقَنِيْهِ اللهُ عز وجل أَخَذْتُهُ ثُمَّ انْتَزَعْتَهُ مِنِّيْ. فَقَالَ الرَّجُلُ: تَاللهِ إِنْ رَأَيْتُ كَالْيَوْمِ ذِئْبٌ يَتَكَلَّمُ. فَقَالَ الذِّئْبُ: أَعْجَبُ مِنْ هَذَا رَجُلٌ فِي النَّخَلَاتِ بَيْنَ الْحَرَّتَيْنِ يُخْبِرُكُمْ بِمَا مَضَى وَبِمَا هُوَ كَائِنٌ بَعْدَكُمْ وَكَانَ الرَّجُلُ يَهُوْدِيًا. فَجَاءَ الرَّجُلُ إِلى النَّبِيِّ صلى الله عليه وسلم فَأَسْلَمَ فَصَدَّقَهُ النَّبِيُّ صلى الله عليه وسلم. ثُمَّ قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: إِنَّهَا أَمَارَةٌ من أَمَارَاتٌ بَيْنَ يَدَيِ السَّاعَةِ قَدْ أَوْشَكَ الرَّجُلُ أَنْ يَخْرُجَ فَلَا يَرْجِعَ حَتّى تُحَدِّثَهُ نَعْلَاهُ وَسَوْطُهُ مَا أَحْدَثَ أَهْلَهُ بَعْدَهُ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

5927. (60) [3/1666-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఒక తోడేలు మేకల మంద వైపు వచ్చింది. అది ఒక మేకను తీసుకొని వెళ్ళి పోయింది. పశువుల కాపరి దాన్ని వెంటాడి మేకను విడిపించుకొని వచ్చాడు. ఆ తరువాత ఆ తోడేలు ఒక గుట్టపై ఎక్కింది. కూర్చొని రెండు కాళ్ళు నిలబెట్టి తన తోకను రెండు కాళ్ళ మధ్య ఉంచి పశువుల కాపరితో, ''నేను అల్లాహ్(త) ప్రసాదించిన నా ఉపాధిని పొందాలనుకున్నాను. కాని నువ్వు దాన్ని నా నుండి లాక్కున్నావు,'' అని చెప్పింది. ఆ పశువుల కాపరి ఆశ్చర్యంగా, 'అల్లాహ్ సాక్షి! తోడేలు మాట్లాడటం ఇంతవరకు నేను చూడలేదు,' అని అన్నాడు. దానికి తోడేలు, ''ఇంతకంటే ఆశ్చర్యకరమైన విషయం మరొకటి ఉంది, రెండు లోయల మధ్య ఖర్జూరాల ప్రాంతంలో ఒక వ్యక్తి ఉన్నాడు. అతడు వర్తమాన, భవిష్యత్ కాలాల విషయాలను తెలియపరుస్తాడు.'' ఆ పశువుల కాపరి యూదుడు. అతడు ప్రవక్త (స) వద్దకు వచ్చి జరిగిన సంఘటన గురించి చెప్పాడు. ఇంకా ఇస్లామ్ స్వీకరించాడు. ప్రవక్త (స) అతడి మాటలను ధ్రువీకరించారు. ఆ తరువాత ప్రవక్త (స) 'ఇవన్నీ ప్రళయ సూచనలని చెబుతూ మనిషి బయటకు వెళ్ళి తిరిగి వచ్చి నపుడు అతని చెప్పులు, కొరడా మొదలైనవి అతడు ఇంట్లో లేనపుడు జరిగినవన్నీ చెప్పే రోజు కూడా వస్తుంది,' అని అన్నారు. (షర్'హుస్సున్నహ్)

٥٩٢٨ - [٦١] (صحيح) (١٦٦٧/٣)

وعَنْ أَبِي الْعَلَاءِ عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: كُنَّا مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم نَتَدَاوَلُ مِنْ قَصْعَةٍ مِنْ غُدْوَةٍ حَتّى اللَّيْلِ يَقُوْمُ عَشَرَةٌ وَيَقْعُدُ عَشَرَةٌ. قُلْنَا: فَمِمَّا كَانَتْ تُمَدُّ؟ قَالَ: مِنْ أَيِّ شَيْءٍ تَعْجَبُ؟ مَا كَانَتْ تُمَدُّ إِلَّا مِنْ هَهُنَا وَأَشَارَبِيَدِهِ إِلى السَّمَاءِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ .

5928. (61) [3/1667-దృఢం]

అబూ య'అలా స'మురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: మేము ప్రవక్త (స)తో కలసి ఒక పెద్ద గిన్నెలో ఉదయం నుండి రాత్రి వరకు అన్నం తింటూనే ఉన్నాం. 10 మంది తిని లేచిన తర్వాత మరో 10 మంది తినటానికి కూర్చునే వారు. అన్నంలో పెరుగుదల ఎలా అవుతుందని మేము అడిగాము. దానికి స'మురహ్ సమాధానమిస్తూ, మీరు దేన్ని గురించి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు, ఇందులో పెరుగుదల అక్కడి నుండి అవుతుందని ఆకాశం వైపు సైగ చేసారు. (తిర్మిజి', దార్మీ)

٥٩٢٩ - [٦٢] (حسن) (١٦٦٧/٣)

وعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم خَرَجَ يَوْمَ بَدْرٍ فِيْ ثَلَاثِمِائَةٍ وَخَمْسَةَ عَشَرَ قَالَ: "اَللّٰهُمَّ إِنَّهُمْ حُفَاةٌ فَاحْمِلْهُمْ. اللّٰهُمَّ إِنَّهُمْ عُرَاةٌ فَاكْسُهُمْ. اَللّٰهُمَّ إِنَّهُمْ جِيَاعٌ فَأَشْبِعْهُمْ."

فَفَتَحَ اللهُ لَهُ فَانْقَلَبُوْا وَمَا مِنْهُمْ رَجُلٌ إِلَّا وَقَدْ رَجَعَ بِجَمَلٍ أَوْ جَمَلَيْنِ وَاُكْسُوْا وَشَبِعُوْا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

5929. (62) [3/1667-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) బద్ర్ యుద్ధం నాడు 315 మందిని తీసుకొని బయలుదేరారు. ఇంకా ఇలా ప్రార్థించారు, "ఓ అల్లాహ్! వీరు నగ్న పాదాలతో ఉన్నారు, వీరికి వాహనాలు ప్రసాదించు. ఓ అల్లాహ్! వీరు నగ్న శరీరాలతో ఉన్నారు, వీరికి దుస్తులు ప్రసాదించు, ఓ అల్లాహ్! వీరు ఆకలితో ఉన్నారు, వీరికి ఆహారం ప్రసాదించు. అనంతరం అల్లాహ్ (త) అవిశ్వాసులపై విజయం ప్రసాదించాడు. ప్రవక్త (స)అనుచరులు తిరిగి వచ్చారు. వారిలో ప్రతిఒక్కరికి ఒకటి లేక రెండు ఒంటెలు లభించాయి. అందరికీ దుస్తులు లభించాయి. కడుపు నిండా ఆహారం కూడా లభించింది. (అబూ దావూద్)

٥٩٣٠ - [٦٣] (لم تتم دراسته) (١٦٦٧/٣)

وعَنِ ابْنِ مَسْعُوْدٍ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: "إِنَّكُمْ مَنْصُوْرُوْنَ وَمُصِيْبُوْنَ وَمَفْتُوْحٌ لَكُمْ فَمَنْ أَدْرَكَ ذَلِكَ مِنْكُمْ فَلْيَتَّقِ اللهَ وَلْيَأْمُرْ بِالْمَعْرُوْفِ وَلْيَنْهَ عَنِ الْمُنْكَرِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

5930. (63) [3/1667-అపరిశోధితం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నిస్సందేహంగా మీకు శత్రువులపై విజయం ప్రాప్తిస్తుంది, మీకు యుద్ధధనం రూపంలో చాలా లభిస్తాయి. ఇంకా మీరు అనేక దేశాలను జయిస్తారు. మీలో ఎవరైనా అప్పుడు ఉంటే, భయభక్తులు కలిగి ఉండాలి. మంచి విషయాలను ఆదేశించాలి, చెడు విషయాల నుండి వారించాలి. (అబూ దావూద్)

٥٩٣١ - [٦٤] (صحيح) (١٦٦٧/٣)

وعَنْ جَابِرٍ بِأَنَّ يَهُوْدِيَّةً مِنْ أَهْلِ خَيْبَرَ سَمَّتْ شَاةً مُصْلِيَّةً ثُمَّ أَهْدَتْهَا لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَأَخَذَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم الذِّرَاعَ فَأَكَلَ مِنْهَا وَأَكَلَ رَهْطٌ مِنْ أَصْحَابِهِ مَعَهُ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: اِرْفَعُوْا أَيْدِيَكُمْ وَأَرْسَلَ إِلى الْيَهُوْدِيَّةِ فَدَعَاهَا. فَقَالَ: سَمَمْتِ هَذِهِ الشَّاةَ. فَقَالَتْ مَنْ أَخْبَرَكَ. قَالَ: أَخْبَرَتْنِي هَذِهِ فِيْ يَدِيْ لِلذِّرَاعِ. قَالَتْ: نَعَمْ. قَالَتْ: قُلْتُ إِنْ كَانَ نَبِيًّا فَلَنْ يَضُرَّهُ وَإِنْ لَمْ يَكُنْ نَبِيًّا اِسْتَرَحْنَا مِنْهُ. فَعَفَا عَنْهَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَلَمْ يُعَاقِبْهَا. وَتُوُفِّيَ بَعْض أَصْحَابُهُ الَّذِيْنَ أَكَلُوْا مِنَ الشَّاةِ. وَاحْتَجَمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى كَاهِلِهِ مِنْ أَجْلِ الَّذِيْ أَكَلَ مِنَ الشَّاةِ حَجَمَهُ أَبُوْ هِنْدٍ بِالْقَرْنِ وَالشَّفْرَةِ وَهُوَ مَوْلَى لِبَنِيْ بِيَاضَةَ مِنَ الْأَنْصَارِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

5931. (64) [3/1667-దృఢం]

జాబిర్ (ర) కథనం: 'ఖైబర్‌కు చెందిన ఒక యూదు స్త్రీ, కాల్చిన మేకమాంసంలో విషం కలిపి ప్రవక్త (స)కు కానుకగా పంపింది. ప్రవక్త (స) ఆ మాంసంలో నుండి ఒక కాలు భాగాన్ని తీసుకొని తినటం ప్రారంభించారు. ప్రవక్త (స)తో పాటు అనుచరులు కూడా తినటం ప్రారంభించారు. అకస్మాత్తుగా ప్రవక్త (స), 'మీ చేతులను ఎత్తుకోండి, తిన కండి,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఆ యూదు స్త్రీని పిలిపించారు. ప్రవక్త (స) ఆమెతో, 'నువ్వు ఈ మాంసంలో విషం కలిపావా?' అని అడిగారు. దానికి ఆమె, 'మీకెలా తెలిసింది?' అని ప్రశ్నించింది. దానికి ప్రవక్త (స), "నాకు నా చేతిలో ఉన్న మాంసం ముక్క చెప్పింది" అని అన్నారు. అప్పుడు ఆమె, 'అవును' అని పలికి, 'ఒకవేళ ము'హమ్మద్ ప్రవక్త అయితే ఆ విషం అతనికి నష్టం కలిగించదు. ఒకవేళ ప్రవక్త కాకపోతే పీడ విరగడవుతుందని ఆలోచించాను,' అని చెప్పింది. ప్రవక్త (స) ఆమెను క్షమించి వేసారు. ఆమెను శిక్షించలేదు. ఆ మాంసం తిన్న అనుచరు ల్లోని ఒకరు మరణించారు. ప్రవక్త (స) దానివల్ల భుజంపై కొమ్ము చికిత్స చేసి చెడు రక్తం తీయించారు. అబూ హింద్ అనే అనుచరుడు ప్రవక్త (స)కు వెడల్పయిన కత్తి ద్వారా కొమ్ము చికిత్స చేసారు. ఈ వ్యక్తి అ'న్సారుల్లో బనూ బయా'దహ్ బానిసగా ఉండేవాడు. (అబూ దావూద్, దార్మీ)

٥٩٣٢ - [٦٥] (صحيح) (١٦٦٨/٣)

وعَنْ سَهْلِ ابْنِ الْحَنْظَلِيَّةِ أَنَّهُمْ سَارُوْا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَوْمَ حُنَيْنٍ فَأَطْنَبُوْا السَّيْرَ حَتّى كَانَ عَشِيَّةً فَجَاءَ فَارِسٌ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ طَلَعْتُ عَلَى جَبَلِ كَذَا وَكَذَا فَإِذَا أَنَا بِهَوَازِنَ عَلَى بُكْرَةِ أَبِيْهِمْ بِظُعُنِهِمْ وَنَعَمِهِمْ اِجْتَمَعُوْا إِلى حُنَيْنٍ فَتَبَسَّمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. وَقَالَ: تِلْكَ غَنِيْمَةُ الْمُسْلِمِيْنَ غَدًا إِنْ شَاءَ اللهُ. ثُمَّ قَالَ: مَنْ يَحْرُسُنَا اللَّيْلَةَ. قَالَ: أَنَسُ بْنُ أَبِيْ مَرْثَدٍ الْغَنَوِيُّ: أَنَا يَا رَسُوْلَ اللهِ. قَالَ: اِرْكَبْ فَرَكِبَ فَرَسًا لَهُ فَقَالَ: "اِسْتَقْبِلْ هَذَا الشِّعْبَ حَتَّى تَكُوْنَ فِيْ أَعْلَاهُ". فَلَمَّا أَصْبَحْنَا خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِلى مُصَلَّاهُ فَرَكَعَ رَكْعَتَيْنِ. ثُمَّ قَالَ: هَلْ حَسَسْتُمْ فَارِسَكُمْ قَالُوْا: يَا رَسُوْلَ اللهِ مَا

حَسَسنا فَثُوِّبَ بِالصَّلَاةِ. فَجَعَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ وَهُوَ يَلْتَفِتُ إِلى الشِّعْبِ حَتَّى إِذَا قَضَى الصَّلَاةَ قَالَ: أَبْشِرُوْا فَقَدْ جَاءَ فَارِسُكُمْ فَجَعَلْنَا نَنْظُرُ إِلى خِلَالِ الشَّجَرِ فِي الشِّعْبِ فَإِذَا هُوَ قَدْ جَاءَ حَتَّى وَقَفَ عَلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَسَلَّمَ. فَقَالَ: إِنِّيْ انْطَلَقْتُ حَتَّى كُنْتُ فِيْ أَعْلَى هٰذَا الشِّعْبِ حَيْثُ أَمَرَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. فَلَمَّا أَصْبَحْتُ طَلَعْتُ الشِّعْبَيْنِ كِلَيْهِمَا. فَلَمْ أَرَ أَحَدًا فَقَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: هَلْ نَزَلْتَ اللَّيْلَةَ. قَالَ: لَا إِلَّا مُصَلِّيًا أَوْ قَاضِيَ حَاجَةٍ. قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "فَلَا عَلَيْكَ أَنْ لَا تَعْمَلَ بَعْدَهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

5932. (65) [3/1668-దృఢం]

సహల్ బిన్ 'హం''జల (ర) కథనం: 'హునైన్ యుద్ధానికి ప్రవక్త (స) అనుచరులందరూ ప్రవక్త (స) వెంట బయలు దేరారు. దీర్ఘ కాలం వరకు నడుస్తూనే ఉన్నారు. చివరికి సాయంత్రం అయ్యింది. ఇంతలో ఒక వ్యక్తి గుర్రంపై వచ్చి, "ఓ ప్రవక్తా! ఫలానా కొండల్లో 'హవా'జున్ ప్రజలందరూ పురుషులు స్త్రీలు పశువులు 'హునైన్ ప్రాంతంలో ఉన్నారు," అని అన్నాడు. ప్రవక్త (స) చిరునవ్వు నవ్వుతూ, 'ఇన్షా అల్లాహ్ రేపు ఈ సంపదలన్నీ ముస్లిముల యుద్ధధనం అవుతాయి,' అని అన్నారు. ఆ తర్వాత, 'ఈ రోజు రాత్రి ఎవరు మాకు కాపలా కాస్తారు,' అని అన్నారు. అనస్ బిన్ అబీ మర్ స'ద్ 'గనవీ, "ఓ ప్రవక్తా! నేనున్నాను," అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) 'మరి వాహనంపైకి ఎక్కు' అని అన్నారు. అనస్ వాహనంపైకి ఎక్కిన తర్వాత, ప్రవక్త (స), 'నువ్వు ఈ కొండ ప్రాంతం గుండా వెళ్ళి ఆ కొండ శిఖరం పైకి చేరుకో,' అని అన్నారు. తెల్లవారగానే ప్రవక్త (స) నమా'జ్ చదవడానికి వచ్చారు. ప్రవక్త (స) రెండు రకాతులు చదివారు, ఇంకా, 'మీ కాపలా ఉన్నవాడి గురించి ఏమైనా తెలుసా?' అని అడిగారు. ఒక వ్యక్తి, 'లేదు దైవప్రవక్తా! మాలో ఎవరూ చూడలేదు,' అన్నాడు. ఇంతలో ఫజ్ర్ నమా'జు కోసం తక్బీర్ పలక బడింది. ప్రవక్త (స) నమా'జు చదువుతూ కొండవైపు చూసారు. చివరికి నమా'జ్ పూర్తయిన వెంటనే సంతో షించండి, మీ కాపలా వాడు వస్తున్నాడు. అనంతరం మేము చెట్ల పొదల్లో చూడసాగాము. అతడు వస్తూ ఉండటం కనిపించింది. అతను వచ్చి ప్రవక్త (స) ముందు నిలబడ్డాడు. ఇంకా, 'నేను బయలుదేరి ప్రవక్త (స) ఆదేశించిన ఆ కొండ శిఖరాన్ని చేరుకున్నాను. తెల్లవారగానే నేను చుట్టుప్రక్కల అంతా చూచాను. ఎవరూ కనిపించలేదు,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), 'నువ్వు రాత్రి వాహనంపై నుండి దిగావా?' అని అడిగారు. దానికి అతను, 'లేదు, కేవలం నమా'జులు, కాలకృత్యాలకు కొంతసేపు దిగాను,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) 'ఇప్పుడు నీపై ఏమీ లేదు. దీని తర్వాత ఏమీ చేయకపోయినా ఫరవాలేదు.' అంటే 'నీ కోసం నేటి ఆచరణే చాలు' అని అన్నారు. (అబూ దావూద్)

٥٩٣٣ - [٦٦] (لم تتم دراسته) (١٦٦٨/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: أَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم بِتَمَرَاتٍ. فَقُلْتُ يَا رَسُوْلَ اللهِ أُدْعُ اللهَ فِيْهِنَّ بِالْبَرَكَةِ فَضَمَّهُنَّ ثُمَّ دَعَا لِيْ فِيْهِنَّ بِالْبَرَكَةِ. فَقَالَ خُذْهُنَّ وَاجْعَلْهُنَّ فِيْ مَزْوَدِكَ. كُلَّمَا أَرَدْتَ أَنْ تَأْخُذَ مِنْهُ شَيْئًا فَأَدْخِلْ فِيْهِ يَدَكَ فَخُذْهُ وَلَا تَنْثُرْهُ نَثْرًا. فَقَدْ حَمَلْتُ مِنْ ذٰلِكَ التَّمْرِكَذَا وَ كَذَا مِنْ وَسْقٍ فِيْ سَبِيْلِ اللهِ فَكُنَّا نَأْكُلُ مِنْهُ وَنَطْعِمُ وَكَانَ لَا يُفَارِقُ حِقْوِيْ حَتّى كَانَ يَوْمُ قُتِلَ عُثْمَانَ فَإِنَّهُ انْقَطَعَ. رَوَاهُ التِّرْمِذِيُّ.

5933. (66) [3/1668-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఒకసారి నేను కొన్ని ఖర్జూ రాలు తీసుకొని ప్రవక్త (స) వద్దకు వచ్చాను. ఇంకా, 'ఓ ప్రవక్తా! వీటిపై శుభం కోసం ప్రార్థించండి,' అని విన్నవించు కున్నాను. ప్రవక్త (స) వాటిని తన చేతిలోకి తీసుకొని, నా కోసం వాటిపై శుభం కోసం దు'ఆ చేసారు. ఇంకా, 'వీటిని తీసుకొని భద్రపరచుకో, నీకు అవసరం ఉన్నప్పుడు చేయి పెట్టి నీకు కావలసి నన్ని తీసుకో. కాని దీన్ని ఖాళీ చేయ కూడదు,' అని అన్నారు. మేము ఆ ఖర్జూరాల నుండి దాన ధర్మాలు చేసేవాళ్ళం, మేమూ తినేవాళ్ళం, ఇతరులకూ తిని పించేవాళ్ళం. ఆ సంచి ఎప్పుడూ నా నడుముకు కట్టబడి ఉండేది. నేనెప్పుడూ దాన్ని వదలేవాడ్ని కాను. అయితే 'ఉస్మాన్ (ర) వీరమరణం రోజు ఆ సంచి నా నడుము నుండి జారిపోయింది. (తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٥٩٣٤ - [٦٧] (ضعيف) (١٦٦٩/٣)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: تَشَاوَرَتْ قُرَيْشٌ لَيْلَةً بِمَكَّةَ. فَقَالَ بَعْضُهُمْ: إِذَا أَصْبَحَ فَأَثْبِتُوْهُ بِالْوَثَاقِ يُرِيْدُوْنَ النَّبِيَّ صلى الله عليه

وسلم. وَقَالَ بَعْضُهُمْ: بَلِ اقْتُلُوْهُ. وَقَالَ بَعْضُهُمْ: بَلْ أَخْرِجُوْهُ. فَأَطْلَعَ اللهُ عَز وجل نَبِيَّهُ صلى الله عليه وسلم عَلى ذٰلِكَ. فَبَاتَ عَلِيٌّ عَلَى فِرَاشِ النَّبِيِّ صلى الله عليه وسلم تِلْكَ اللَّيْلَةَ وَخَرَجَ النَّبِيُّ صلى الله عليه وسلم حَتَّى لَحِقَ بِالْغَارِ. وَبَاتَ الْمُشْرِكُوْنَ يَحْرُسُوْنَ عَلِيًّا يَحْسَبُوْنَهُ النَّبِيَّ صلى الله عليه وسلم فَلَمَّا أَصْبَحُوْا ثَارُوْا إِلَيْهِ. فَلَمَّا رَأَوْا عَلِيًّا رَدَّ اللهُ مَكْرَهُمْ. فَقَالُوْا: أَيْنَ صَاحِبُكَ هٰذَا. قَالَ: لَا أَدْرِيْ. فَاقْتَصُّوْا أَثَرَهُ فَلَمَّا بَلَغُوْا الْجَبَلَ اِخْتَلَطَ عَلَيْهِمْ فَصَعِدُوْا فِي الْجَبَلِ فَمَرُّوْا بِالْغَارِ فَرَأَوْا عَلَى بَابِهِ نَسجَ الْعَنْكَبُوْتِ. فَقَالُوْا لَوْ: دَخَلَ هَاهُنَا لَمْ يَكُنْ نَسجُ الْعَنْكَبُوْتِ عَلَى بَابِهِ فَمَكَثَ فِيْهِ ثَلَاثَ لِيَالٍ. رَوَاهُ أَحْمَدُ.

5934. (67) [3/1669-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒకరోజు రాత్రి ఖురైషీలు దారున్నద్వలో రహస్య పన్నాగాలు చేసారు. కొందరు, 'తెల్లవారగానే ఆ వ్యక్తిని త్రాళ్ళతో కట్టిపేద్దాం,' అని అన్నారు. ఆ వ్యక్తి అంటే ప్రవక్త (స). మరి కొందరు, 'అతన్ని చంపి వేద్దాం,' అని సలహా ఇచ్చారు. మరికొందరు, 'అతన్ని ఇక్కడి నుండి బహిష్కరిద్దాం,' అని అన్నారు. అల్లాహ్ (త) తన ప్రవక్తకు అవిశ్వాసుల ఈ పన్నాగాలను గురించి తెలియ పరిచాడు. ఆ రాత్రి 'అలీ (ర) ప్రవక్త (స) పడకపైన పడుకున్నారు. ప్రవక్త (స) మక్కహ్ నుండి బయలుదేరి సౌ'ర్ గుహలో దాక్కున్నారు. ఇటు అవిశ్వాసులు రాత్రంతా 'అలీ (ర)ను కాపలా కాసి అతన్ని కాచుకొని ఉన్నారు. ఆ పడు కున్నది ప్రవక్త (స) అని వారు అనుకున్నారు. చివరికి తెల్ల వారిన తర్వాత దాడి జరిగింది. వారు చూసేసరికి 'అలీ (ర) కనబడ్డారు. అల్లాహ్ వారి కుట్రను భంగం చేసాడు. వారు ఆందోళనకు గురై, 'మీ స్నేహితుడు ఎక్కడ,' అని అడిగారు. దానికి 'అలీ (ర), 'నాకు తెలియదు,' అని అన్నారు. అది విన్న అవిశ్వాసులు ప్రవక్త (స) అడుగు జాడలను అనుసరిస్తూ వెతకసాగారు. సౌ'ర్ గుహ చేరిన తర్వాత అడుగు జాడలను నిర్ధారించ లేక పోయారు. కొండ పైకి ఎక్కారు. సౌ'ర్ గుహ ద్వారం వద్దకు వెళ్ళారు. ద్వారంపై సాలెగూడు ఉండటం వల్ల ఇందులో ఎవరైనా ప్రవేశించి ఉంటే ద్వారంపై ఈ సాలెగూడు ఉండదు అని నిర్ధారించుకొని వెనుతిరిగారు. ప్రవక్త (స) మూడు రోజులు ఆ గుహలో ఉన్నారు. (అ'హ్మద్)

٥٩٣٥ - [٦٨] (صحيح) (١٦٦٩/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّهُ قَالَ: لَمَّا فُتِحَتْ خَيْبَرُ أُهْدِيَتْ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم شَاةٌ فِيْهَا سُمٌّ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: اِجْمَعُوْا لِيْ مَنْ كَانَ هَا هنا مِنَ الْيَهُوْدِ فَجَمَعُوْا لَهُ. فَقَالَ لَهُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: إِنِّيْ سَائِلُكُمْ عَنْ شَيْءٍ فَهَلْ أَنْتُمْ صَادِقِيَّ عَنْهُ؟ فَقَالُوْا: نَعَمْ يَا أَبَا الْقَاسِمِ. فَقَالَ لَهُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: مَنْ أَبُوْكُمْ. قَالُوْا: فُلَانٌ. فَقَالَ رَسُوْلُ الله صلى الله عليه وسلم: كَذَبْتُمْ بَلْ أَبُوْكُمْ فُلَانٌ. فَقَالُوْا صَدَقْتَ وَبَرَرْتَ. قَالَ: "هَلْ أَنْتُمْ مُصَدِّقِيَّ عَنْ شَيْءٍ إِنْ سَأَلْتُكُمْ عَنْهُ". قَالُوْا: نَعَمْ يَا أَبَا الْقَاسِمِ وَإِن كَذَبْنَاكَ. عَرَفْتَ كَمَا عَرَفْتَهُ فِي أَبِيْنَا. قَالَ لَهُمْ رَسُوْلُ الله صلى الله عليه وسلم: مَنْ أَهْلُ النَّارِ. قَالُوْا: نَكُوْنُ فِيْهَا يَسِيْرًا ثُمَّ تَخْلُفُوْنَنَا فِيْهَا. فَقَالَ لَهُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: اخْسَئُوْا فِيْهَا وَاللهِ لَا نَخْلُفُكُمْ فِيْهَا أَبَدًا. ثُمَّ قَالَ لَهُمْ: فَهَلْ أَنْتُمْ مُصَدِّقِيَّ عَنْ شَيْءٍ إِنْ سَأَلْتُكُمْ عَنْهُ. قَالُوْا: نَعَمْ يَا أَبَا الْقَاسِمِ. قَالَ: "هَلْ جَعَلْتُمْ فِيْ هَذِهِ الشَّاةِ سَمًّا". قَالُوْا: نَعَمْ. فَقَالَ: مَا حَمَلَكُمْ عَلَى ذٰلِكَ. فَقَالُوْا: أَرَدْنَا إِنْ كُنْتَ كَاذِبًا نَسْتَرِيحُ مِنْكَ وَإِنْ كُنْتَ صَادِقًا لَمْ يَضُرَّكَ. رَوَاهُ الْبُخَارِيُّ.

5935. (68) [3/1669-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఖైబర్ విజయం నాడు ప్రవక్త (స) వద్దకు కాల్చిన మేక తీసుకు రావటం జరిగింది. అందులో విషం కలిపి ఉంది. ప్రవక్త (స) ఇక్కడ ఉన్న యూదులందరినీ నా వద్దకు తీసుకు రమ్మని ఆదేశించారు. వారందరినీ తీసుకు రావటం జరిగింది. ప్రవక్త (స) వారితో, 'నేను మీకో విషయం అడుగుతాను. మీరు నన్ను ధృవీ కరిస్తారా?' అని అడిగారు. దానికి వారు, 'అవును అబుల్ ఖాసిమ్,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'మీ తెగ నాయకుడెవరు?' అని అడిగారు. దానికి వారు, 'ఫలానా వ్యక్తి,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'మీరు అసత్యం పలుకుతున్నారు. మీ నాయకుడు ఫలానా వ్యక్తి,' అని అన్నారు. దానికి వారు, 'తమరు నిజం పలికారు,' అని అన్నారు. ఆ తర్వాత ప్రవక్త (స), 'ఒకవేళ నేను మిమ్మల్ని ఏదైనా అడిగితే, నిజం చెబుతారా?' అని అన్నారు. దానికి వారు, 'అవును, ఒకవేళ మేము అసత్యం పలికితే తమరు తెలుసుకుంటారు. ఇంతకు ముందు తెలుసు కున్నట్టు,' అని అన్నారు. ప్రవక్త (స) వారిని, 'నరకవాసు లెవరని,' అడిగారు. దానికి వారు, 'నరకంలో మేము కొన్ని రోజులు ఉంటాం. ఆ తరువాత

మీరు మా తర్వాత నరకంలో ప్రవేశిస్తారు,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'నీచులారా! దూరం కండి, అల్లాహ్ సాక్షి! మేమెన్నడూ మీ తర్వాత నరకంలోనికి వెళ్ళము,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స), 'ఒకవేళ నేను మిమ్మల్ని అడిగితే సత్యం పలుకుతారా?' అని అడిగారు. దానికి వారు, 'అవును అబుల్ ఖాసిమ్,' అని అన్నారు. ప్రవక్త (స), 'మీరు ఈ మేక మాంసంలో విషం కలిపారా?' అని అడిగారు. దానికి వారు, 'అవునని' అన్నారు. ప్రవక్త (స), 'విషం ఎందుకు కలిపారు,' అని అన్నారు. దానికి వారు ఒకవేళ మీరు ప్రవక్త కాకపోతే, పీడ విరగడవుతుంది, విషం మిమ్మల్ని సమాప్తం చేస్తుంది, ఒకవేళ మీరు ప్రవక్తలయితే విషం మిమ్మల్ని ఏమాత్రం హాని చేకూర్చదు,' అని అన్నారు. (బు'ఖారీ)

٥٩٣٦ - [٦٩] (صحيح) (١٦٧٠/٣)

وعَنْ عَمْرِو بْنِ أَخْطَبَ الْأَنْصَارِيِّ قَالَ: صَلّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمًا الْفَجْرِ وَصَعِدَ الْمِنْبَرِ فَخَطَبَنَا حَتّى حَضَرَتِ الظُّهْرُ. فَنَزَلَ فَصَلّى ثُمَّ صَعِدَ الْمِنْبَرَ فَخَطَبَنَا حَتّى حَضَرَتِ الْعَصْرُ. ثُمَّ نَزَلَ فَصَلَّى ثُمَّ صَعِدَ الْمِنْبَرَ حَتّى غَرَبَتِ الشَّمْسُ. فَأَخْبَرَنَا بِمَا هُوَ كَائِنٌ إِلى يَوْمِ الْقِيَامَةِ فَأَعْلَمُنَا أَحْفَظُنَا. رَواهُ مُسْلِمٌ .

5936. (69) [3/1670-దృఢం]

అమ్ర్ బిన్ అ'ఖ్'తబ్ అ'న్సారీ (ర) కథనం: ప్రవక్త (స) ఒకరోజు మాకు ఫజ్ర్ నమా'జు చదివించారు. ఆ తరువాత మెంబరుపై నిలబడి మా ముందు ప్రసంగించారు. చివరికి "జుహ్ర్ సమయం అయ్యింది. ప్రవక్త (స) మెంబరుపై నుండి క్రిందికి దిగి నమా'జు చదివించారు. మళ్ళీ ప్రవక్త (స) మెంబరుపైకి ఎక్కారు. మాకు హితోపదేశాలు చేస్తూనే ఉన్నారు. చివరికి అస్ర్ నమా'జు వేళ అయ్యింది. ప్రవక్త (స) మెంబరుపై నుండి క్రిందికి దిగారు. అస్ర్ నమా'జు చదివించారు. ఆ తరువాత మళ్ళీ మెంబరుపైకి ఎక్కారు. చివరికి సూర్యాస్తమయం అయ్యింది. ఆ ప్రసంగంలో తీర్పు దినం వరకు జరగబోయే విషయాలను పేర్కొన్నారు. ఈ నాడు మాలో వాటిని అందరికంటే అధికంగా గుర్తుంచుకున్న వాడే గొప్పవాడు. (ముస్లిమ్)

٥٩٣٧ - [٧٠] (مُتَّفَقٌ عَلَيْهِ) (١٦٧٠/٣)

وَعَنْ مَعْنِ بْنِ عَبْدِ الرَّحْمنِ قَالَ: سَمِعْتُ أَبِيْ قَالَ: سَأَلْتُ مَسْرُوْقًا: مَنْ آذَنَ النَّبِيِّ صلى الله عليه وسلم بِالْجِنِّ لَيْلَةَ اسْتَمَعُوا الْقُرْآنَ؟ قَالَ: حَدَّثَنِيْ أَبُوْكَ يَعْنِيْ عَبْدَ اللهِ ابْنَ مَسْعُوْدٍ أَنَّهُ قَالَ: آذَنَتْ بِهِمْ شَجَرَةً. مُتَّفَقٌ عَلَيْهِ.

5937. (70) [3/1670-ఏకీభవితం]

మ'అన్ బిన్ 'అబ్దుర్ర'హ్మాన్ (ర) కథనం: నేను మా నాన్నగారి ద్వారా ఇలా విన్నాను, "నేను మస్‌రూఖ్ (ర)ను, జిన్నులు ఖుర్ఆన్ విన్నారని ప్రవక్త (స)కు ఎవరు తెలియ పరిచారు," అని అడిగాను. దానికి మస్ రూఖ్, నాకు మీ తండ్రిగారు 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ , ప్రవక్త (స)కు ఒక చెట్టు తెలియపరచిందని తెలిపారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩٣٨ - [٧١] (صحيح) (١٦٧٠/٣)

وعَنْ أَنَسٍ قَالَ: كُنَّا مَعَ عُمَرَ بَيْنَ مَكَّةَ وَالْمَدِيْنَةَ فَتَرَاءَيْنَا الْهِلَالَ وَكُنْتُ رَجُلًا حَدِيْدَ الْبَصَرِ فَرَأَيْتُهُ وَلَيْسَ أَحَدٌ يَزْعَمُ أَنَّهُ رَآهُ غَيْرِيْ. قَالَ: فَجَعَلْتُ أَقُوْلُ لِعُمَرَ أَمَا تَرَاهُ فَجَعَلَ لَا يَرَاهُ. قَالَ: يَقُوْلُ عُمَرُ سَأَرَاهُ وَأَنَا مُسْتَلْقٍ عَلَى فِرَاشِيْ ثُمَّ أَنْشَأَ يُحَدِّثُنَا عَنْ أَهْلِ بَدْرٍ. فَقَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يُرِيْنَا مَصَارِعَ أَهْلِ بَدْرٍ بِالْأَمْسِ. يَقُوْلُ هَذَا مَصْرَعُ فُلَانٍ غَدًا إِنْ شَاءَ اللهُ. قَالَ: فَقَالَ عُمَرُ فَوَالَّذِيْ بَعَثَهُ بِالْحَقِّ مَا أَخْطَئُوْا الْحُدُوْدَ الَّتِيْ حَدَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. قَالَ: فَجُعِلُوْا فِيْ بِئْرٍ بَعْضُهُمْ عَلَى بَعْضٍ فَانْطَلَقَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم حَتّى اِنْتَهى إِلَيْهِمْ. فَقَالَ يَا فُلَانُ بْنَ فُلَانٍ وَيَا فُلَانُ بْنَ فُلَانٍ هَلْ وَجَدْتُمْ مَا وَعَدَكُمْ اللهُ وَرَسُوْلُهُ حَقًّا فَإِنِّي قَدْ وَجَدْتُ مَا وَعَدَنِيَ اللهُ حَقًّا. قَالَ عُمَرُ: يَا رَسُوْلَ اللهِ كَيْفَ تُكَلِّمُ أَجْسَادًا لَا أَرْوَاحَ فِيْهَا. قَالَ: مَا أَنْتُمْ بِأَسْمَعَ لِمَا أَقُوْلُ مِنْهُمْ غَيْرَ أَنَّهُمْ لَا يَسْتَطِيْعُوْنَ أَنْ يَرُدُّوْا عَلَيَّ شَيْئًا". رَواهُ مُسْلِمٌ.

5938. (71) [3/1670-దృఢం]

అనస్ (ర) కథనం: మేము 'ఉమర్ (ర) వెంట మక్కహ్ మదీనహ్‌ల మధ్య ఉన్నప్పుడు నెలవంకను చూడటానికి ప్రయత్నించాము. నా దృష్టి చాలా బాగుండేది. కనుక నేను నెలవంకను చూసు కున్నాను. నేను తప్ప మరెవ్వరూ చూడ లేదు. అనంతరం నేను 'ఉమర్ (ర)ను, 'మీకు చంద్రుడు కనబడ లేదా,' అని అడిగాను. అతను(ర) ప్రయత్నిం చారు. కాని నెలవంక కనబడలేదు. అయితే 'ఉమర్ (ర), 'త్వరలో నేను పడకపై పరుండి చూస్తాను,' అని అన్నారు. ఆ తరువాత 'ఉమర్ (ర) మా ముందు బద్ర్

యుద్ధంలో మరణించిన వారి గురించి ప్రస్తావించటం ప్రారంభించారు. ప్రవక్త (స) మాకు రేపు బద్ర్ యుద్ధంలో మరణించబోయే వారి స్థానాలను గురించి ప్రస్తావిస్తూ ఇన్షా అల్లాహ్ రేపు ఇక్కడ ఫలానా వ్యక్తి చంప బడతాడు, ఫలానా వ్యక్తి ఇక్కడ చంపబడతాడు అని అన్నారు. ప్రవక్త (స)ను సత్యం ఇచ్చి పంపిన అల్లాహ్ సాక్షి! చూపించబడిన స్థానాలలోనే వారు చంపబడ్డారు. ఆ తరువాత అవిశ్వాసుల శవాలను బావిలో విసిరి వేయ బడడంజరిగింది. అనంతరం ప్రవక్త (స) వారి వద్దకు వెళ్ళి, వారి నుద్దేశించి, 'ఓ ఫలానా వ్యక్తీ! అల్లాహ్ (త) మరియు ఆయన ప్రవక్త(స) చేసిన వాగ్దానాలను సత్య మైనవిగా పొందారా? నేను మాత్రం అల్లాహ్(త) చేసినవాగ్దానాన్ని సత్యమైనదిగాపొందాను,' అని అన్నారు. అప్పుడు 'ఉమర్ (ర), 'ఓ ప్రవక్తా! శవాలతో తమరు ఎలా మాట్లాడు తున్నారు? వారిలో ప్రాణం లేదు కదా?' అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'వారు బాగా వింటున్నారు, కాని సమా ధానం ఇచ్చే శక్తి వారికి లేదు,' అని అన్నారు. (ముస్లిమ్)

٥٩٣٩ - [٧٢] (لم تتم دراسته) (١٦٧١/٣)

وَعَنْ أُنَيْسَةَ بِنْتِ زَيْدِ بْنِ أَرْقَمَ عَنْ أَبِيهَا أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم دَخَلَ عَلَى زَيْدٍ يَعُوْدُهُ مِنْ مَرَضٍ كَانَ بِهِ قَالَ: "لَيْسَ عَلَيْكَ مِنْ مَرَضِكَ بَأْسٌ وَلَكِنْ كَيْفَ لَكَ إِذَاعُمِّرْتَ بَعْدِيْ فَعَمِيْتَ؟" قَالَ: أَحْتَسِبُ وَأَصْبِرُ. قَالَ: "إِذًا تَدْخُلُ الْجَنَّةَ بِغَيْرِ حِسَابٍ". قَالَ: فَعَمِيَ بَعْدَ مَا مَاتَ النَّبِيُّ صلى الله عليه وسلم. ثُمَّ رَدَّ اللهُ بَصَرَهُ ثُمَّ مَاتَ.

5939. (72) [3/1671-అపరిశోధితం]

అనీసహ్ బిన్తె 'జైద్ బిన్ అర్ఖమ్ తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స), అనారోగ్యంగా ఉన్న 'జైద్ బిన్ అర్ఖమ్ను పరామర్శించటానికి ఆయన వద్దకు వెళ్ళారు. ప్రవక్త (స) అతనితో, 'నీ వ్యాధి అంత ప్రమాద కరమైనదిగా లేదు, కాని నా మరణానంతరం నీ చూపు బలహీనపడి నపుడు నీ పరిస్థితి ఎలా ఉంటుంది,' అని అన్నారు. దానికి 'జైద్ బిన్ అర్ఖమ్, 'పుణ్యఫలా పేక్షతో సహనం వహిస్తాను,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'మరి అప్పుడైతే నీవు ఎటువంటి విచారణ లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తావు,' అని అన్నారు. ప్రవక్త (స) మరణానంతరం 'జైద్ బిన్ అర్ఖమ్ అంధులై పోయారు. అనంతరం అల్లాహ్(త) అతనికి మళ్ళీ చూపు ప్రసాదించాడు. ఆ తరువాత అతను మరణించారు. (బైహఖీ - దలాయిలు న్నుబువ్వహ్)

٥٩٤٠ - [٧٣] (لم تتم دراسته) (١٦٧١/٣)

وَعَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَقُوْلُ عَلَيَّ مَالَمْ أَقُلْ فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ". وَذَلِكَ أَنَّهُ بَعَثَ رَجُلًا فَكَذَبَ عَلَيْهِ فَدَعَا عَلَيْهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَوَجَدَ مَيِّتًا وَقَدِ انْشَقَّ بَطْنُهُ وَلَمْ تَقْبَلْهُ الْأَرْضُ. رَوَاهُمَا الْبَيْهَقِيُّ فِيْ دَلَائِلِ النُّبُوَّةِ.

5940. (73) [3/1671-అపరిశోధితం]

'ఉసామా బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నేను పలకని మాటను పలికిన వ్యక్తి తన నివాసం నరకంలో ఏర్పరచుకోవాలి. దీనికి కారణం ఏమిటంటే, ప్రవక్త (స) ఒక వ్యక్తిని పంపారు. ఆ వ్యక్తి ప్రవక్త (స) చెప్పని విషయాన్ని అంటగట్టాడు. ప్రవక్త (స) అతన్ని శపించారు. అనంతరం ఆ వ్యక్తి మరణించాడు. అతని కడుపు చీల్చబడింది. భూమి కూడా అతన్ని స్వీకరించలేదు. (బైహఖీ / దలాయిలు న్నుబువ్వహ్)

٥٩٤١ - [٧٤] (صحيح) (١٦٧١/٣)

وعَنْ جَابِرٍ أَنَّ رَسُوْلَ اللهِ جَاءَهُ رَجُلٌ يَسْتَطْعِمُهُ فَأَطْعَمَهُ شَطْرَ وَسْقِ شَعِيْرٍ. فَمَا زَالَ الرَّجُلُ يَأْكُلُ مِنْهُ وَامْرَأَتُهُ وَضَيْفُهُمَا حَتَّى كَالَهُ فَفَنِيَ فَأَتَى النَّبِيّ صلى الله عليه وسلم فَقَالَ: "لَوْ لَمْ تَكِلْهُ لَأَكَلْتُمْ مِنْهُ وَلَقَامَ لَكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

5941. (74) [3/1671-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చాడు. అతడు ప్రవక్త (స)ను అన్నం అడిగాడు. ప్రవక్త (స) అతనికి సగం వసఖ్ యవ్వలు ఇచ్చారు. అనంతరం ఆ వ్యక్తి, అతడి భార్య, అతిథులు తినేవారు. అనంతరం ఆ వ్యక్తి మిగిలిన యవ్వలను తూచాడు. అవి చాలా తొందరగా అయి పోయాయి. ఆ తరువాత ఆ వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. అప్పుడు ప్రవక్త (స) "నువ్వు వాటిని తూయ కుండా ఉంటే, వాటి నుండి మీరు తింటూ ఉండేవారు. ఇంకా అవి ఎల్లప్పుడూ మిగిలి ఉండేవి" అని అన్నారు.

٥٩٤٢ - [٧٥] (صحيح) (١٦٧١/٣)

وَعَنْ عَاصِمِ بْنِ كُلَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ رَجُلٍ مِنَ الْأَنْصَارِ قَالَ: خَرَجْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ جَنَازَةٍ. فَرَأَيْتُ

رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم وَهُوَ عَلَى الْقَبْرِ يُوْصِي الْحَافِرَ يَقُوْلُ: "أَوْسِعْ مِنْ قِبَلِ رِجْلَيْهِ أَوْسِعْ مِنْ قِبَلِ رَأْسِهِ". فَلَمَّا رَجَعَ اِسْتَقْبَلَهُ دَاعِي امْرَأَتِهِ. فَأَجَابَ وَنَحْنُ مَعَهُ وَجِيْءَ بِالطَّعَامِ فَوَضَعَ يَدَهُ ثُمَّ وَضَعَ الْقَوْمُ فَأَكَلُوْا فَنَظَرْنَا إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَلُوْكُ لُقْمَةً فِي فِيْهِ. ثُمَّ قَالَ: أَجِدُ لَحْمَ شَاةٍ أُخِذَتْ بِغَيْرِ إِذْنِ أَهْلِهَا فَأَرْسَلَتِ الْمَرْأَةُ تَقُوْلُ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أَرْسَلْتُ إِلَى النَّقِيْعِ وَهُوَ مَوْضِعٌ يُبَاعُ فِيْهِ الْغَنَمُ لِيَشْتَرِىَ لِيْ شَاةً فَلَمْ تُوْجَدْ فَأَرْسَلْتُ إِلى جَارٍ لِيْ قَدِ اشْتَرَى شَاةً أَنْ يُرْسِلَ إِلَيَّ بِهَا بِثَمَنِهَا فَلَمْ يُوْجَدْ فَأَرْسَلْتُ إِلى امْرَأَتِهِ فَأَرْسَلَتْ إِلَيَّ بِهَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَطْعِمِيْ هَذَا الطَّعَامَ الْأُسْرَى". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالْبَيْهَقِيُّ فِيْ دَلَائِلِ النُّبُوَّةِ

5942. (75) [3/1671-దృఢం]

'ఆ'సిమ్ బిన్ కలీబ్ తన తండ్రి ద్వారా, అతడు ఒక అ'న్సారీ వ్యక్తి ద్వారా కథనం: మేము ప్రవక్త (స) వెంట ఒక జనా'జహ్‌లో వెళ్ళాము. ప్రవక్త (స) సమాధి వద్ద నిలబడి, సమాధి త్రవ్వే వ్యక్తితో కాళ్ళ వైపు కొంత విశాలంగా త్రవ్వు, తలదగ్గర కొంత విశాలంగా త్రవ్వు అని అంటున్నారు. ప్రవక్త (స) స్మశానం నుండి తిరిగి వచ్చిన తర్వాత మృతుని భార్య తరఫున ప్రవక్త (స)ను ఒక వ్యక్తి వచ్చి భోజనానికి పిలిచాడు. ప్రవక్త (స) ఆహ్వానాన్ని స్వీకరించారు. మేము కూడా ప్రవక్త (స) వెంట ఉన్నాం. అనంతరం భోజనం తీసుకురావటం జరిగింది. ప్రవక్త (స) తినటం ప్రారంభించారు. అనుచరులు కూడా తినటం ప్రారంభించారు. తింటూ ప్రజలు ప్రవక్‌త (స) వైపు చూసారు. ప్రవక్త (స) తన నోటిలో అన్నం ముద్ద తిప్పుతున్నారు. మ్రింగటం లేదు. ఆ తరువాత ప్రవక్త (స), 'యజమాని అనుమతి లేకుండా పొందిన మేక మాంసంలా ఉంది,' అన్నారు. అనంతరం ఆ ఇంటి ఇల్లాలు ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తిని పంపి, 'ప్రవక్తా! నఖీ సంతకు మేక తీసుకు రమ్మని మనిషిని పంపాను. కాని అక్కడ మేక దొరకలేదు. పొరుగు వ్యక్తి కూడా లేడు. ఆ తర్వాత నేను పొరుగావిడ వద్దకు పంపితే ఆ మేకను ఆమె పంపింది,' అని చెప్పింది. అది విన్న ప్రవక్త (స) ఈ అన్నం ఖైదీలకు తినిపించండి అన్నారు.[31] (అబూ దావూద్, బైహఖీ - దలాయిలు న్నుబువ్వహ్)

31) వివరణ-5942: ప్రవక్త (స) మేక మాంసం తినలేదు. ఎందుకంటే ఆ మేక సరైన విధంగా విక్రయం జరగలేదు. యజమాని అనుమతి లభించలేదు. అందువల్ల ఆ మేక మాంసం అనుమానాస్పదమైనది. అందువల్లే అల్లాహ్ (త) ఆ మాంసాన్ని ప్రవక్త (స) కడుపులోనికి వెళ్ళకుండా చేసాడు.

٥٩٤٣ - [٧٦] ضعيف (١٦٧٢/٣)

وَعَن حَازِم بْنِ هِشَامٍ عَنْ أَبِيه عَنْ جَدِّهِ حُبَيْش بن خَالِد - وَهُوَ أَخُو أمِّ مَعْبَد - أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ حِينَ أُخْرِجَ مِنْ مَكَّةَ خَرَجَ مُهَاجِرًا إِلَى الْمَدِينَةِ هُوَ وَأَبُو بَكْرٍ وَمَوْلَى أَبِي بَكْرٍ عَامِرُ بْنُ فُهَيْرَةَ وَدَلِيلُهُمَا عَبْدُ اللَّهِ اللَّيْثِي مَرُّوا عَلَى خَيْمَتَيْ أُمِّ مَعْبَدٍ فَسَأَلُوهَا لَحْمًا وَتَمْرًا لِيَشْتَرُوا مِنْهَا فَلَمْ يُصِيبُوا عِنْدَهَا شَيْئًا من ذَلِك وَكَانَ الْقَوْمُ مُرْمِلِينَ مُسْنِتِينَ فَنَظَرَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِلَى شَاةٍ فِي كِسْرِ الْخَيْمَةِ فَقَالَ: «مَا هَذِهِ الشَّاةُ يَا أُمَّ معبد؟» قَالَتْ: شَاةٌ خَلَّفَهَا الْجَهْدُ عَنِ الْغَنَمِ. قَالَ: «هَلْ بِهَا مِنْ لَبَنٍ؟» قَالَتْ: هِيَ أَجْهَدُ مِنْ ذَلِكَ. قَالَ: «أَتَأْذَنِينَ لِي أَنْ أَحْلِبَهَا؟» قَالَتْ: بِأَبِي أَنْتَ وَأُمِّي إِنْ رَأَيْتَ بِهَا حَلباً فاحلبها. فَدَعَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَسَحَ بِيَدِهِ ضَرْعَهَا وَسَمَّى اللَّهَ تَعَالَى وَدَعَا لَهَا فِي شَاتِهَا فتفاجت عَلَيْهِ وردت وَاجْتَرَّتْ فَدَعَا بِإِنَاءٍ يُرْبِضُ [ص:١٦٧٣] الرَّهْطَ فَحَلَبَ فِيهِ ثَجًّا حَتَّى علاهُ الْبَهَاءُ ثُمَّ سَقَاهَا حَتَّى رَوِيَتْ وَسَقَى أَصْحَابَهُ حَتَّى رَوُوا ثُمَّ شَرِبَ آخِرَهُمْ ثُمَّ حَلَبَ فِيهِ ثَانِيًا بَعْدَ بَدْءٍ حَتَّى مَلَأَ الْإِنَاءَ ثُمَّ غَادَرَهُ عِنْدَهَا وَبَايَعَهَا وَارْتَحَلُوا عَنْهَا. رَوَاهُ فِي «شَرْحِ السُّنَّةِ» وَابْنُ عَبْدِ الْبَرِّ فِي «الِاسْتِيعَابِ» وَابْنُ الْجَوْزِيِّ فِي كِتَابِ «الْوَفَاءِ» وَفِي الحَدِيث قصَّةٌ.

5943. (76) [3/1672-బలహీనం]

'హా'జిమ్ బిన్ హిషామ్ (ర) తన తండ్రి ద్వారా అతడు తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స) వలసిపోయి నప్పుడు మదీనహ్‌కు బయలుదేరారు. ప్రవక్త (స) వెంట అబూ బకర్, విడుదలైన అబూ బకర్ స్వతంత్ర బానిస 'ఆమిర్ బిన్ ఫుహైరహ్, 'అబ్దుల్లాహ్ లీసీ' ఉన్నారు. దారి చూపెట్టేవారు ముగ్గురున్నారు. మార్గంలో వారు ఉమ్మె మ'అబద్ టెంట్లను చూసారు. ఆమెను మాంసం, ఖర్జూరాలను కొందామని అడిగారు. కాని అక్కడ ఏమీ లభించలేదు. ఎందుకంటే ఆ కాలంలో కరువు కాటకాలు ఏర్పడి ఉన్నాయి. ప్రవక్త (స) దృష్టి టెంట్‌కి ఒక వైపు కట్టి వేయబడి ఉన్న మేకపై పడింది. ప్రవక్త (స) 'ఓ ఉమ్మె మ'అబద్ ఈ మేకకు ఏమయింది?' అని అడిగారు. దానికి ఆమె బలహీనంగా ఉండటం వల్ల మందలో పంపలేదు. ప్రవక్త

(స), 'ఇది పాలు ఇస్తుందా?' అని అడిగారు. 'ఏమీ ఇవ్వటం లేదని' అన్నారు. పాలు పితక డానికి అనుమతిస్తావా అని అడిగారు ప్రవక్త (స). దానికి ఆమె, 'నా తల్లిదండ్రులు తమకోసం త్యాగంకాను. పాలుంటే పితకండి,' అని విన్నవించుకుంది. ప్రవక్త (స) మేకను తెప్పించారు. దాని సిరాలను చేత్తో నిమిరారు. బిస్మిల్లాహ్ పఠించి, ఆమె కోసం వాటిలో శుభం కలగాలని ప్రార్థించారు. అనంతరం మేక పాలు పితకటానికి తన కాళ్ళను ఎడం చేసింది. పాలు విడిచిపెట్టి నెమరువేయసాగింది. ప్రవక్త (స) చాలా మందికి సరిపడేటంతటి గిన్నె తెప్పించారు. దాని నిండా పాలు పితికారు. నురుగు గిన్నె అంచుల వరకు వచ్చే సింది. ఆ తరువాత ప్రవక్త (స) పాలను ఉమ్మె మ'అబద్‌కు త్రాపించారు. ఆమె కడుపునిండా త్రాగింది. ఆ తర్వాత అనుచరులకు త్రాపించారు. చివరగా ప్రవక్త (స) త్రాగారు. కొంతసేపు తర్వాత మళ్ళీ పాలు పితికారు. ఆ గిన్నె పాలతో నిండిపోయింది. ఆ పాలను ప్రవక్త (స) ఉమ్మె మ'అబద్‌కు ఇచ్చివేసారు. ఆ తర్వాత ఉమ్మె మ'అబద్ ఇస్లాం స్వీక రించారు. ఆ తరువాత ప్రవక్త (స) అక్కడి నుండి బయలు దేరారు.[32] (షర్'హుస్సున్నహ్)

=====

٨ - بَابُ الْكَرَامَاتِ

8. మహత్యాలు

విశ్వాసులారా! ప్రకృతికి విరుద్ధంగా జరిగే విషయాలను మహత్యం అంటారు. అయితే అందులో నేను ప్రవక్తననే వాదన ఉండకూడదు. ఇంకా అవిశ్వాసులతో పోటీ పడకూడదు. దైవదౌత్యంతో పాటు, ప్రకృతికి విరుద్ధంగా జరిగే విషయాన్ని మహిమలు (ము'అజి'జాత్) అంటారు. దైవప్రియ భక్తుల వల్ల ఇటువంటి మహత్యాలు జరగడం సహజం. అల్లాహ్(త) ఎవరి ద్వారానైనా మహిమలను బహిర్గతం చేయవచ్చు. 'హదీసు'ల్లో ప్రవక్త (స) మహత్యాల గురించి పేర్కొనడం జరిగింది. క్రింది 'హదీసు'లను అధ్యయనం చేయండి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٥٩٤٤ - [١] (صحيح) (١٦٧٤/٣)

عَنْ أَنَسٍ أَنَّ أُسَيْدَ بْنَ حُضَيْرٍ وَعَبَّادَ بْنَ بِشْرٍ تَحَدَّثَا عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ حَاجَةٍ لَهُمَا حَتّى ذَهَبَ مِنَ اللَّيْلِ سَاعَةٌ فِيْ لَيْلَةٍ شَدِيْدَةِ الظُّلْمَةِ ثُمَّ خَرَجَا مِنْ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَنْقَلِبَانِ وَبِيَدِ كُلِّ مِنْهُمَا عُصَيَّةٌ فَأَضَاءَتْ عَصَى أَحَدِهِمَا لَهُمَا حَتّى مَشَيَا فِيْ ضَوْئِهَا حَتّى إِذَا افْتَرَقَتْ بِهِمَا الطَّرِيْقُ أَضَاءَتْ لِلْآخَرِ عَصَاهُ فَمَشَى كُلُّ وَاحِدٍ مِنْهُمَا فِيْ ضَوْءِ عَصَاهُ حَتّى بَلَغَ أَهْلَهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

5944. (1) [3/1674-దృఢం]

అనస్ (ర) కథనం: ఒకరోజు ఉసైద్ బిన్ 'హు'దైర్ మరియు 'అబ్బాద్ బిన్ బష్ర్ ప్రవక్త (స) వద్ద కూర్చొని ఉన్నారు. ఏదో వ్యవహారం గురించి మాట్లాడు తున్నారు. చివరికి రాత్రి ఒక భాగం గడిచిపోయింది. ఆ రాత్రి దట్టమైన చీకటి ఉంది. వారిద్దరూ తమ ఇళ్ళకు వెళ్ళటానికి ప్రవక్త (స) వద్ద నుండి లేచి బయటకు వచ్చినపుడు వారిద్దరి చేతుల్లో లాఠీ కర్రలు ఉన్నాయి. ఆ రెంటిలో ఒకటి వెలుగు చిమ్మ సాగింది. వారు ఆ వెలుగులో నడవసాగారు. ఇద్దరి దారులు వేరైన వెంటనే రెండవది కూడా వెలుగు ప్రసరింపజేయ సాగింది. ఇద్దరూ తమ లాఠీల వెలుగులో తమ ఇళ్ళకు చేరుకున్నారు. (బు'ఖారీ)

٥٩٤٥ - [٢] (صحيح) (١٦٧٤/٣)

وَعَنْ جَابِرٍ قَالَ: لَمَّا حَضَرَ أحدٌ دَعَانِيْ أَبِيْ مِنَ اللَّيْلِ. فَقَالَ: مَا أَرَانِيْ إِلَّا مَقْتُوْلًا فِيْ أَوَّلِ مَنْ يُقْتَلُ مِنْ أَصْحَابِ النَّبِيِّ صلى الله عليه وسلم. وَإِنِّيْ لَا أَتْرُكُ بَعْدِيْ أَعَزَّ عَلَيَّ مِنْكَ غَيْرَ نَفْسِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَإِنَّ عَلَيَّ دَيْنًا فَاقْضِ وَاسْتَوْصِ بِأَخَوَاتِكَ خَيْرًا فَأَصْبَحْنَا فَكَانَ أَوَّلَ قَتِيْلٍ وَدَفَنْتُهُ مَعَ آخَرَ فِيْ قَبْرٍ. رَوَاهُ الْبُخَارِيُّ.

32) వివరణ-5943: ఉమ్మె మ'అబద్ పేరు 'ఆతిక బింతే 'ఖాలిద్ ఖుజా'యియహ్. 'హదీసు' చివరిలో సంఘటన గురించి ఉంది. అదేమిటంటే, ప్రవక్త (స) అక్కడి నుండి ముందుకు బయలు దేరిన తరువాత ఆమె భర్త వచ్చి, 'పాలు ఎక్కడి నుండి వచ్చాయని,' అడిగారు. ఆమె వివరిస్తూ ఒక మహా వ్యక్తి మన ఖైమలో వచ్చారు. ఆయన రాకవల్లే ఈ పాలు వచ్చాయి. ఇది విని, 'నిస్సందేహంగా ఆ వ్యక్తిత్వం ఖురైష్ వంశంలోనిది. ఆయనకు సంబంధించిన అనేక గుణాలు నేను మక్కహ్‌లో విన్నాను. ఒకవేళ నేను వెళ్ళగలిగితే తప్పకుండా అతన్ని కలుసుకుంటాను.'అని అన్నాడు.